www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 213 మంగళవారం, ఏప్రిల్ 28, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# కేసీఆర్ పార్టీకే మనుగడ లేదు

## కొత్త పార్టీ సంగతి తర్వాత

హైదరాబాద్:కవిత కొత్త పార్టీ (తెలంగాణ రాష్ట్ర సేన) ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కొత్త పార్టీ సంగతి తరువాత, ముందు ఉన్న పార్టీ (బీఆర్ఎస్) ఉంటుందా ఊడుతుందా కేసీఆర్ పార్టీకే మనుగడ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది తప్ప, భవిష్యత్ లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు వారు ఎలా మాట్లాడినా సహించారన్న ఆయన, అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారని అన్నారు.కేసీఆర్ చావు నేనెందుకు కోరుకుంటా : కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేవని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటేనని, రంగు, రుచి లేదని వ్యాఖ్యానించారు. వారు నటిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి అని, ఆయన చావును తానెందుకు కోరుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే తమకు మంచిదన్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ మర మనిషో కాదో కుటుంబ సభ్యులకే తెలియాలన్నారు. వివక్ష లేని పాలన కాంగ్రెస్‌దని, తమకు ప్రతిపక్షమే లేదన్నారు.కేంద్రంపై ఒత్తిడి తెస్తాం : పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదని, కొన్ని సాంకేతిక లోపాలున్నాయని మాత్రమే చెప్పిందని అన్నారు. నివేదిక ఆధారంగా చర్యలు వద్దని కోర్టు చెప్పినట్లు తెలిపారు.




కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ తర్వాతే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. సీబీఐ వివరాలు కోరితే అన్నీ ఇస్తామని, విచారణ మొదలైతే అన్నీ బయటకు వస్తాయని చెప్పారు. సీబీఐ విచారణ కోరితే కేంద్రం 48 గంటల్లో లోపల వేస్తామన్నారని సీఎం గుర్తు చేశారు. సీబీఐ విచారణ కోరినా కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు? అని, విచారణ కోసం కేంద్రం వద్దకు వెళ్తామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు కోర్టు పరిధిలో ఉందని తోసిపుచ్చారు.అసెంబ్లీ భవనాలకు నష్టం కలగకూడదు : పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం భద్రతను పటిష్టం చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ ప్రాంగణంలో చేపట్టాల్సిన పనులపై అంతకుముందు శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్?లో సీఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేశారు. సభ గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, మెంబర్స్‌కు మరింత ప్రైవసీ ఉండాలన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో మెంబర్స్ కోసం క్లబ్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో సభ్యుల కోసం వాకింగ్ ట్రాక్, క్రీడల కోసం ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. వచ్చే సమావేశాల నాటికి సెంట్రల్ హాల్ సిద్ధం కావాలన్నారు. హెరిటేజ్ భవనాలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదు

### - మా ఎంపీలు ఉండుంటే రణరంగం సృష్టించే వాళ్లు



హైదరాబాద్ :తెలంగాణ ఏర్పాటు గురించి కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని మాజీ సీఎం కేసీఆర్ మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదని, బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లని హెచ్చరించారు. కాళేశ్వరంపై రాజ్యసభలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడితే బీఆర్ఎస్ పక్షనేత సురేశ్ రెడ్డి గట్టిగా ఖండించారని గుర్తుచేశారు.రైతుల పరిస్థితి దిగజారిపోయింది : తెలంగాణ గురించి బీజేపీ ఎంపీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తనను ఎన్నోసార్లు, ఎంతో మంది మానసిక క్షోభకు గురిచేశారన్న కేసీఆర్, హైదరాబాద్ విషయంలో రాజీపడాలని సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పారని గుర్తుచేశారు. సోనియా గాంధీ ఎన్నోసార్లు చెప్పినా తాను రాజీపడలేదని, అది తన చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు. ప్రజలకు ఇన్ని కార్యక్రమాలు చేసినా ఎందుకు ఓడామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. 60 లక్షల సభ్యత్వాలు ఉన్నా ఎందుకు ఓడిపోయామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్న ఆయన రాశి కాదు వాసి ముఖ్యమన్నారు. రాజీనామా చేయమంటే పారిపోయారు : సింగరేణి కార్మికులకు అన్నీ చేసినా ఆ ప్రాంతంలో ఓడిపోయామన్న కేసీఆర్ కాంగ్రెస్ నేతలు అక్రమాలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు విసుగు చెందారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయాలంటే కిషన్‌రెడ్డి పారిపోయారని గుర్తుచేశారు.

## ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం

# ప్రమాణ స్వీకారం


### - హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 27 : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామంగా ఇద్దరు ప్రముఖులు ఎమ్మెల్సీలుగా (సోమవారం) ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొఫెసర్ కోదండరాం, మహ్మద్ అజారుద్దీన్ శాసనమండలి సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై అభినందనలు తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు.మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తా: మంత్రి అజారుద్దీన్ తాను కెప్టెన్ కాదని.. తమ కెప్టెన్ రేవంత్‌రెడ్డి అని మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో క్లీన్‌బౌల్డ్ ఉండదని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో చూస్తూ, ఆడుకుంటూ వెళ్లాలని అన్నారు. తనకు పొలిటికల్ ఫ్యాన్స్ కంటే.. క్రికెట్ ఫ్యాన్స్ ఎక్కువ అని తెలిపారు. పొలిటికల్ ఫ్యాన్స్‌ను కూడా తాను పెంచుకుంటానని తెలిపారు. తనకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పెద్దలు తన కోసం చాలా చేశారని ప్రస్తావించారు. ప్రజల కోసం ఇంకా కష్టపడి పని చేస్తానని స్పష్టం చేశారు. మైనార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మైనార్టీల కోసం చాలా సహాయం చేశారని తెలిపారు. ప్రత్యర్థి పార్టీలు ఏమైనా మాట్లాడటం సహజమని పేర్కొన్నారు.నాకు మంత్రి పదవిపై ఆశ లేదు: కోదండరాంతనకు మంత్రి పదవిపై ఆశ లేదని ఎమ్మెల్సీ కోదండరాం వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని



స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడిని జయించాలి




విశాఖ: పనిపై దృష్టిపెడితే ఒత్తిడి అధిగమించే అవకాశం ఉంటుందని క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అన్నారు. నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడం వల్లే తాను ఒత్తిడిని అధిగమించి క్రికెట్‌లో రాణించగలిగినట్లు చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలకు సచిన్ టెండూల్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. తనకెంతో ప్రత్యేకమైనదని సచిన్ అన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టిపెడితేనే ఒత్తిడి తగ్గుతుందని సూచించారు. తాను నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడం వల్లే క్రికెట్‌లో అద్భుతాలు చేసినట్లు పేర్కొన్నారు. ఒత్తిడిని జయించడం మాములు విషయం కాదని.. చేసే పనిపై దృష్టిపెడితే అది సాధ్యమవుతుందని తెలిపారు. తన తండ్రి సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చారని, ఆయనకు చదువంటే ఎంతో ఇష్టమని సచిన్ చెప్పుకొచ్చారు.

## విద్యుత్ కొనుగోలు ఛార్జీలు

# తగ్గించేందుకు చర్యలు

అమరావతి, ఏప్రిల్ 27:



విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళి కలు సిద్ధం చేస్తోంది. యూనిట్ ధరను రూ.4. 60కు తగ్గించేలా కసరత్తు చేస్తోంది. సోమవా రం రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన విద్యుత్ శాఖపై సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్రంలో రెన్యూవ బుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈవీ వాహనాల వినియోగంపై ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. ఇంధన రంగంలో పరిశోధనకు ప్రత్యేక ఎనర్జీ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.పీఎం సూర్య ఘర్, కుసుమ్ పథకాల అమలులో లక్ష్యాలు చేరుకునేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ వినియోగదారులకు, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంఓయూలు కుదుర్చుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.పీఎం కుసుమ్ సహా సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇప్పటికే కుదుర్చుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లోపు కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని వారికి ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలతోపాటు ప్రజల్లో విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని.. అందుకోసం విద్యుత్ పొదుపు ఉపకరణాల వినియోగాన్ని ప్రోత్సహించేలా కార్యాచరణ రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## భారత్, న్యూజిలాండ్ సంబంధాల్లో

# ఇదో గొప్ప రోజు

న్యూ ఢిల్లీ :భారత్, న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్-న్యూ జిలాండ్ సంబంధాల్లో ఇదో గొప్ప రోజు అని, ఇది ఇరుదేశాల అభివృద్ధిని మరింత వేగ వం తం చేస్తుందని అన్నారు.“భారత్-న్యూజి లాండ్ భాగస్వామ్యంలో ఈ రోజు ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మన రెండు దేశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది. ఇది మన మధ్య ఉన్న నమ్మకాన్ని, ఉమ్మడి విలువలను, ఆశ యాలను ప్రతిబింబిస్తోంది. ఈ ఒప్పందం వల్ల మన రైతులు, యువత, మహిళలు, ఎంఎస్ఎంఈలు, చేతివృత్తుల వారు, స్టార్టప్‌లు, విద్యార్థులు, ఆవిష్కర్తలకు ఎంతో మేలు చేకూరుతుంది. ఇది అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుంది. సరికొత్త అవకాశాలను సృష్టిస్తుంది. వివిధ రంగాల్లో మన సమన్వయాన్ని మరింత



బలోపేతం చేస్తుంది. న్యూజిలాండ్ పెట్టనున్న 20 బిలియన్ డాలర్లు (రూ.1.6 లక్షల కోట్లు) పెట్టుబడితో మన వ్యవసాయం, తయారీ, టెక్నాలజీ రంగాలకు మేలు జరుగుతుంది. ఇది ఇరుదేశాలకు మరింత సుసంపన్నమైన, చైతన్యవంతమైన భవిష్యత్‌కు మార్గాన్ని సుగమం చేస్తుంది” అని పేర్కొన్నారు.

# అంబర్‌పేట్ అగ్నిప్రమాదంలో అదుపులోకి వచ్చిన మంటలు

హైదరాబాద్, ఏప్రిల్ 27: నగరంలోని అంబర్‌పేట్ చౌరస్తాలో మహీంద్రా సర్వీసింగ్ సెంటర్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో మంటలు అదుపులోకి వచ్చాయని సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య వెల్లడించారు. ఇంకా పొగ క్లియర్ కావాల్సి ఉందన్నారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారని వివరించారు. మొత్తం నాలుగు అగ్నిమాపక శకటాలతో ఈ మంటల ను అదుపులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ అగ్ని ప్రమాదంలో రెనాల్ట్ సర్వీసింగ్ సెంటర్లోని పరికరాలన్నీ కాలి బూడిదయ్యాయని తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదన్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. ఈ అగ్ని ప్రమాదంలో సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా ఉందా?




అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నామని అడిషనల్ డీసీపీ నరసయ్య తెలిపారు. అగ్నిప్రమాదం కారణంగా.. ఈ సర్వీసింగ్ సెంటర్ వెనుక వైపు నివసిస్తున్న ప్రజలను మరో ప్రాంతానికి తరలించామన్నారు. వేసవికాలం అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉందన్నారు. దీంతో ఇల్లు, కార్యాలయంలోని కరెంట్ వైరింగ్ తరచూ తనిఖీ చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు అడిషనల్ డీసీపీ నరసయ్య సూచించారు

## తెలంగాణను కాపాడుకునేందుకు మరోసారి

# తెగించి కొట్లాడుదాం

హైదరాబాద్ :మొన్న ఉద్యమ పార్టీగా.. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కీర్తి మనది.! నిన్న అధికార పార్టీగా.. పదేళ్లపాటు రాష్ట్రాన్ని ప్రగతి పథాన నడిపించిన ఘనత మనది..!! నేడు ప్రధాన ప్రతిపక్ష పార్టీగా.. కోట్లాది ప్రజల పక్షాన దగాకోరు సర్కారు పైసమర శంఖం పూరించి తెలంగాణ గొంతుకగా నిలిచిన చరిత మనది..!! అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ప్రజలతో విడదీయలేని పేగు బంధానికి ప్రతీక.. తెలంగాణ స్వీయ రాజకీయ అస్థిత్వ పతాక..” మన గులాబీ జెండా ” అని కేటీఆర్ అన్నారు. 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తమ శక్తినంతా ధారపోసి నిస్వార్థంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ సారథ్యంలో ఈ రెండున్నర దశాబ్దాల ప్రయాణంలోని ప్రతి పేజీ




చారిత్రాత్మకం.. ప్రతి పోరాటం ప్రతిష్టాత్మకం..ప్రతి మలుపు ఓ చెరగని సంతకం అని అన్నారు. ఎన్నెన్నో త్యాగాలు, బలిదానాల పునాదుల మీద సాధించిన తెలంగాణ, కాంగ్రెస్ కబంధహస్తాల్లో విధ్వంసం అవుతున్న వేళ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన.. మరో ప్రతినబూనుదామని పిలుపునిచ్చారు. తెలంగాణను కాపాడుకునేం దుకు మరోసారి తెగించి కొట్లాడుదామని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం.. మనమం తా పునరంకితం అవుదామని అన్నారు.

# తెలంగాణలో పది ఫలితాల విడుదల ముహూర్తం ఈ సారి ప్రత్యేకంగా..

హైదరాబాద్ :పది పరీక్షలు రాసిన విద్యార్థులకు బిగ్ అలర్ట్. పరీక్షా ఫలితాల వెల్లడి పైన పదో తరగతి బోర్డు కసరత్తు వేగవంతం చేసింది. ఇప్పటికే సమాధాన పత్రాల మూల్యాంకనం కూడా ముగిసింది. వీలైనంత త్వరగా ఫలితాలు వెల్లడి దిశగా బోర్డు కార్యాచరణ అమలు చేస్తోంది. ఫలితాల ప్రక్రియ పైన ఎప్పటికప్పుడు ప్రభు త్వానికి సమాచారం ఇస్తోంది. ఇక.. ఫలితాల వెల్లడి ముహూర్తం దాదాపు ఖరారు చేసింది. ఈ సారి మార్కులు వెంటనే తెలుస ుకునే అవకాశం కల్పిస్తున్నారు. తెలంగాణలో పది ఫలితాల వెల్లడికి ముహూర్తం దాదాపు ఫిక్స్ అయింది. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 16తో ముగిసాయి. సమాధాన పత్రాల మూల్యాంకనం



కూడా ముగిసింది. పేపర్ల స్కానింగ్ కూడా ముగిసిన వెంటనే మార్కుల క్రోడీకరణ (ట్యాబ్యులేషన్) కొనసాగుతోంది. ఎటువంటి అడ్డంకులు లేకుంటే మే 4 లేదా 5వ తేదీల్లో అధికారికంగా ఫలితాలు విడుదల చేయాలని విద్యాశాఖ నిర్ణయానికి వచ్చింది. రాష్ట్రంలో పది పరీక్షలకు 5,28,239 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచే జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ 25వ తేదీతో మూల్యాంకనం ప్రక్రియ ముగిసింది. మార్కుల క్రోడీకరణకు పది రోజుల సమయం పడుతుంది. ఈ ప్రక్రియను పూర్తి చేసి అనుకున్న దానికంటే ముందుగానే ప్రకటించాలని విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. ఫలితాల వెల్లడి సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో కసరత్తు కొనసాగుతోంది.వాట్సప్ ద్వారా అందుబాటులోకి మార్కులుఇక, ఫలితాల వెల్లడి పైన ఈ ఏడాది తెలంగాణ రాజ బోర్డు విద్యాం స్థల కోసం కీలక నిర్ణయాలను అమలు చేస్తోంది. కొత్త విధానం అమల్లోకి తెస్తోంది. అధికారిక వెబ్‌సైట్‌తోపాటు వాట్సాప్‌లోనూ తెలుసుకునే వెసులుబాటు కల్పిస్తుంది. ఇప్పటికే హాల్‌టికెట్లను సైతం వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే వెసులుబాటు కల్పించటంతో.. ఫలితాలను సైతం అదే విధంగా అందుబాటులోకి తీసుకు రావాలని డిసైడ్ అయింది. వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలంటే 80969 58096 నంబర్‌కు 'ఎఱ' అని మెసేజ్ పంపించాలి. ఆ తర్వాత ఎస్సెస్సీ రిజల్ట్స్ అని టైప్‌చేసి హాల్‌టికెట్ నంబర్, ఇతర వివరాలు నమోదు చేయాలి. ఆ వెంటనే ఫలితాలు స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతాయి. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే మే 5న తెలంగాణ పదో తరగతి ఫలితాల వెల్లడికి అధికారులు

తుది కసరత్తు చేస్తున్నారు.

## కవిత కొత్త పొలిటికల్ పార్టీని ఎందుకు పెట్టారో చెప్పండి కేటీఆర్: ఎమ్మెల్యే సామేల్

హైదరాబాద్, ఏప్రిల్27: మీ సోదరి కవిత ఎందుకు పొలిటికల్ పార్టీ పెట్టారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను తుం గతు ర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌కు రేగు కంపలాగ కవిత తగి లారని వ్యాఖ్యానించారు. సోమవారం హైద రాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియాతో మా ట్లాడిన ఎమ్మెల్యే సామేల్.. సీఎం రేవంత్‌పై కేటీఆర్, కవిత చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. మీ ఇంట్లో ఫ్రస్టేషన్‌ను బయట ఎం దుకు చూపిస్తున్నారంటూ విమర్శలు గుప్పిం చారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం చేశా రని కవిత అడుగుతున్నారని.. ముందు ఆమెకు సమాధానం చెప్పాలని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. లిక్కర్ కేసులో తన ప్రమేయం లేదని కవిత అంటున్నారని.. నిజంగానే ప్రమే యం లేకుంటే తీహార్ జైలుకు ఎందుకు వెళ్లారో చెప్పాలని కవితను ప్రశ్నించారు ఎమ్మెల్యే సామేల్.అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లిని కాదని కవితకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తు



చేసిన సామేల్.. దీని వెనక ఉన్న రహస్య మేంటో చెప్పాలని కవితను ప్రశ్నించారు. ఇంటి పోరుతో ఇబ్బంది పడుతున్న మీరు.. మంది జోలికి ఎందుకు పోతున్నారంటూ సెటైర్లు వేశారు.సీఎం రేవంత్ రెడ్డిని ఎవరూ గుర్తుప ట్టట్లేదని కేటీఆర్ అంటు న్నారని.. కేటీఆర్‌ను గుర్తుపట్టే స్థలాలు తనకు బాగా తెలుసునని సామేల్ వ్యాఖ్యానించారు. గుంట నక్కలు, తోడే ళ్ళు అందరూ మీ వద్దనే ఉన్నారంటూ కేటీఆ ర్‌పై ఎమ్మెల్యే ఫైర్ అయ్యా రు.మరో పదేళ్లు కాంగ్రెస్ పార్టీని కదిలించే దమ్ము ఎవరికి లేదని ఎమ్మెల్యే సామేల్ స్పష్టం చేశారు.

# మైమరిపించే కేరళ అందాలు.. చూడాలంటే రెండు కళ్లు సరిపోవు.. బడ్జెట్ ధరలోనే బెస్ట్ ట్రిప్..

హైదరాబాద్ :భారత్ అంటేనే భిన్నత్వంలో ఏకత్వం.. మనదేశంలోని రాష్ట్రాల్లో ఎన్నో పర్యాటక ప్రదే శాలు ఉన్నాయి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో ప్రాం తం ఎంతో ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. హిమా లయ పర్వతాల నుంచి కన్యా కుమారి వరకు ఎన్నో చారిత్రక ప్రదేశాలు, ప్రకృతి రమణీ యమైన ప్రదేశాలకు నెలవుగా భారత్ ఉంది. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో గాడ్స్ ఓన్ కంట్రీగా పేరుగాంచిన కేరళ గురించి చెప్పాలంటే మాటలు రావు. చూడాలంటే రెండు కళ్లు చాలవు. అంత అద్భుతంగా ఈ ప్రాంతం ఉం టుంది. అందుకే కేరళను గాడ్స్ ఓన్ కంట్రీ అని పిలుస్తుంటారు. ఈ వేసవిలో ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కేరళ టూర్ వేయాలని ఉందా..? అయితే మీకోసం రైల్వే శాఖ అద్భుతమైన ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో బడ్జెట్ ధరలోనే ఎంచక్కా కేరళ అందా లను తనివితీరా వీక్షించే అవకాశం కలు గుతోంది.కేరళ అందాలను చూడాలని ఉందా..? తక్కువ ధరకే గాడ్స్ ఓన్ కంట్రీని చుట్టేయాలని అనుకుంటున్నారా..? అయితే మీకో గుడ్ న్యూస్.. కేరళ టూర్ ను ఇప్పుడు తక్కువ ధరకే రైల్వే శాఖ అందుబాటులోకి తీసు కొచ్చింది. ప్రస్తుతం పిల్లలకు వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో కుటుంబంతో కలిసి కేరళ టూర్ ప్లాన్ చేయండి. ఈ మేరకు ఐఆర్? సీటీసీ టూరిజం అద్దిరిపోయే ప్యాకేజీని అందు బాటులోకి తీసుకొచ్చింది. ఈ టూర్ మొత్తం ఐదు రాత్రులు, ఆరు పగళ్లు సాగుతుంది. ఈ



టూర్ లో భాగంగా సికింద్రాబాద్ స్టేషన్ నుంచి ట్రైన్ స్టార్ట్ అవుతుంది. ఆ తర్వాత నల్గొండ, గుంటూరు, తెనాలి రైల్వే స్టేషన్లలో బోర్డింగ్ పాయింట్స్ ఉన్నాయి. రిటర్న్ జర్నీలో మీరు ఈ ప్రాంతాల్లో దిగే అవకాశం కూడా ఉంది.సిక ింద్రాబాద్ స్టేషన్ నుంచి రైలు మధ్యాహ్నం 2 గంటల 25 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. రాత్రంతా జర్నీ సాగుతుంది. తెల్లారి అలువా స్టేషన్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి మున్నార్ ప్రాంతాన్ని సందర్శిస్తా రు. రాత్రికి మున్నార్ లో బస చేశాక.. మరు సటిరోజు ఎవరికులం నేషనల్ పార్క్ లో పర్యటి స్తారు. అనంతరం టీ మ్యూజియం, మెట్టుపెట్టి డ్యామ్ పర్యటన ఉంటుంది. మరుసటిరోజు అలెప్పిలోని బ్యాక్ వాటర్ అందాలను వీక్షి స్తారు. ఆ తర్వాత మరుసటిరోజు ఎర్నాకుళం స్టేషన్ కు చేరుకుని ఉదయం 11 గంటల 15 నిమిషాలకు ట్రైన్ స్టార్ట్ అవు తుంది. రాత్రంతా జర్నీ ఉంటుంది. తిరిగి మరుసటిరోజు ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకోవడంతో జర్నీ ముగుస్తుంది.

## మెదక్ జిల్లాలో అగ్ని ప్రమాదం.. ట్రావెల్స్ బస్సు దగ్ధం

మెదక్ జిల్లా, ఏప్రిల్ 27 : మెదక్ జిల్లాలోని మాసాయిపేట వద్ద చీఎ-44పై ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. ఈ బస్సులో ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో ఈ ఘటన జరి గింది. అదృష్టవశాత్తూ డ్రైవర్, క్లీనర్ అప్ర మత్త ంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం తప్పింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రిపేర్ ముగించుకుని వసు ్తుండగా..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో సాంకేతిక సమస్య తలెత్తడంతో, దానిని రిపేర్ చేయించడం కోసం హైదరాబాద్ నుంచి మెదక్ తీసుకువచ్చారు. రిపేర్ పనులు పూర్తయిన తర్వాత ఈరోజు (సోమవారం) తెల్లవారుజామున డ్రైవర్, క్లీనర్ బస్సును తీసుకుని తిరిగి హైదరాబాద్‌కు బయ లుదేరారు. మాసాయిపేట పరిసర ప్రాంతాల్లో చీఎ-44పై ప్రయాణిస్తుండగా, బస్సు ఇంజిన్



భాగం నుంచి ఒక్కసారిగా మంటలు చెలరే గాయి. గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డు పక్కన నిలిపివేశారు. మంటలు నిమిషాల వ్యవధిలోనే బస్సు మొత్తానికి వ్యాపించాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో డ్రైవర్, క్లీనర్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా బస్సులో నుంచి కిందకు దూకేశారు. దీంతో వారు క్షేమ ంగా బయటపడ్డారు.

# మే1 నుంచి సినిమా థియేటర్ల బంద్..

హైదరాబాద్ :తెలంగాణ సినిమా థియేటర్ల వ్యవస్థలో పెను మార్పులు చోటుచేసుకోబోతు న్నాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడ ప్రశ్నా ర్థకంగా మారు తున్న తరుణంలో, ఎగ్జిబిటర్లు సంచలన నిర్ణ యా నికి సిద్ధమ య్యారు. మే 1 నుంచి థియే టర్లలో సినిమా ప్రదర్శనలను నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ కీలక ప్రకటన చేసింది. మల్టీప్లెక్స్ ల తరహాలోనే సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా పర్సంటేజీ విధానంలో సినిమాలను ప్రదర్శించాల ని తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఇటీవల నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మే 1 నుంచి థియేటర్లలో సినిమా ప్రదర్శనలను నిలిపివేస్తామని తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ కీలక ప్రకటన చేసింది. మల్టీప్లెక్స్ ల తరహాలోనే సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా పర్సంటేజీ విధానంలో సినిమాలను ప్రదర్శించాలని తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఇటీవల నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 450 సింగిల్ స్క్రీన్లు ఉండగా.. హైదరా బాద్ లో 150 కొనసాగుతున్నాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో పర్సంటేజ్ విధానం తీసుకురావాలనేది వారి ప్రధాన డిమాండ్. అయితే ఈ విషయాన్ని నిర్మాతల గిల్డ్ వ్యతిరేక ించింది. థియేటర్లకు పర్సంటేజీ ఇవ్వడం కుదరని స్పష్టం చేసింది.

థియేటర్ల మూసివేత తప్పదా..పర్సెంటేజ్ విధా



నానికి అంగీకరించే డిస్ట్రిబ్యూటర్లతో మాత్రమే ఎగ్జిబిటర్లు పనిచేస్తారని తెలంగాణ కంట్రోలర్స్ అండ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ చెడుతోంది. ప్రస్తుత అద్దె విధానం వల్ల సింగిల్-స్క్రీన్ థియే టర్లు ఇబ్బందులు పడుతున్నాయని, వాటికి వసూళ్లలో సరైన వాటా అవసరమని స్పష్టం చేస్తోంది. ప్రతిపాదిత నమూనా ప్రకారం, పంపిణ దారులు, నిర్మాతలు మొదటి వారంలో 60 శాతం, రెండవ వారంలో 50 శాతం, మూడవ వారంలో 40 శాతం ఆదాయాన్ని పొందుతుండగా, మిగిలిన మొత్తాన్ని ఎగ్జిబిటర్లు ఉంచుకు ంటారు భాగస్వాముల మధ్య చర్చల అనంతరం ఈ నమూనాను ఖరారు చేసినట్లు తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్లడించింది. దీంతో.. ఇప్పుడు సమ్మెకు విధించిన డెడ్ లైన్ దగ్గర పడుతుండటంతో ఈ అంశం లో ఎలాంటి నిర్ణయాలు మారుతోంది.

## ఇందిరమ్మ ఇళ్లపై సర్కార్ స్పెషల్ ఫోకస్.. జూన్ నాటికి లక్ష గృహప్రవేశాలే లక్ష్యం, అర్హుల గుర్తింపు వేగవంతం

హైదరాబాద్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇం దిరమ్మ ఇళ్ల పథకం, భూ భారతి కార్యక్రమాల అమలుపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక సమీక్షలు ప్రారంభించారు. జిల్లాల మంత్రులు, కలెక్టర్లతో నిర్వహించే ఈ సమీక్షల్లో క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెం డాగా ఉంది. నియోజకవర్గానికి 3500 ఇళ్ల లక్ష్యంగా.. పెండింగ్ బిల్లుల చెల్లింపులు వంటి కీలక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకో నున్నారు. జూన్ మొదటి వారానికల్లా లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.తెలంగాణలోని నిరు పేదలకు సొంత గూడు కల్పించటమే ధ్యేయ ంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూ సమస్యల పరిష్కారానికి ఉద్దేశి ంచిన భూ



భారతి అమలుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి యుద్ధప్రాతిపదికన సమీక్షలు నిర్వహి స్తున్నారు. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు లేవ నెత్తిన రెవెన్యూ, గృహనిర్మాణ సమస్యలకు పరి ష్కారం కనుగొంటామని ఇచ్చిన హామీ మేరకు మంత్రి ఈ ప్రత్యేక భేటీలకు శ్రీకారం చుట్టారు. ఇవాళ ఉదయం నిజామాబాద్, మధ్యాహ్నం ఆదిలా బాద్ ఉమ్మడి చేశారు.

## ఇది మన హైదరాబాదేనా'.. సైకిల్ ట్రాక్‌పై యువతికి చేదు అనుభవం..




హైదరాబాద్ :దేశంలోనే అత్యంత సురక్షితమైన నగరంగా పేరొందిన హైదరాబాద్ నగరంలో ఓ యువతికి భయంకరమైన అనుభవం ఎదు ర ైంది. ఉదయం పూట రన్నింగ్ చేస్తున్న సమ యంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆమె ముందు అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఉదయం పూట, రద్దీగా ఉండే ప్రాంతంలోనే మహిళలకు రక్షణ కరువవ్వటంపై నెటిజన్లు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్మాయి పట్ల అస భ్యంగా ప్రవర్తించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.మహిళల భద్రత విషయంలో హైదరాబాద్ నగరం మరో సారి చర్చనీయాంశమైంది. ఐటీ కారిడార్‌లోని గండిపేట పరిసరాల్లో ఉన్న ప్రతి ష్ఠాత్మక సోల ార్ సైకిల్ ట్రాక్‌పై ఉదయం రన్ని ంగ్‌కు వెళ్లిన ఓ యువతికి ఓ వ్యక్తి నుండి వికృత వేధి ంపులు ఎదురయ్యాయి. ఉదయం 6: 15 గం టల సమయంలో.. ట్రాక్ పక్కనే ఉన ్న ఒక వ్యక్తి ఆమెను చూస్తూ వ్యక్తం చేసింది.

# పెట్రోల్, డీజిల్ దొరకటం సమస్యగా ఉంటే.. ఇలా చేయండి..

హైదరాబాద్ :పెట్రోల్, డీజిల్ కొరత పైన ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. తెలుగు రాష్ట్రాల్లో పలు బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ కోసం వాహ నదారులు పెద్ద ఎత్తున క్యూ లైన్లలో కనిపి స్తున్నారు. దీంతో, ప్రభుత్వం అప్రమత్తం అయింది. ఏపీలో ఇంధన కొరత పైన అక్కడి ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అదే సమ యంలో తెలంగాణలోనూ కొరత ఉందంటూ వాహనదారులు పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుంటున్నారు. ఈ సమయంలో వీరికి ప్రభుత్వం కీలక సూచన చేసింది.

తెలంగాణలో పెట్రోల్ కొరత ఉందంటూ హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుంటున్నారు. ఇక పెట్రోల్ సమస్య పెరుగుతుందనే ఆందోళనతో పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. షేక్‌పేట్, గచ్చిబౌలి, మాదా పూర్, కూకట్‌పల్లితోపాటు పలు బం కులు వద్దకు పెద్ద సంఖ్యలో క్యూకట్టారు. కాగా, జేఎన్‌టీయూ ఎదురుగా ఉన్న ఓ బంకు సాయంత్రం 5గంటలకే మూతపడింది. అలాగే, బాలానగర్ మెట్రో స్టేషన్, చిత్తారమ్మ దేవాల యం సమీపాన బంకుల వద్ద కూడా ఇదే పరిస్థితి ఉంది. రైతులు పెద్ద ఎత్తున డీజిల్ కొనుగోళ్ల కోసం సమీప పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుంటున్నారు. దీని పైన తెలంగాణ పౌర సరఫరాల శాఖ కమిషన్ స్టీఫెన్ రవీంద్ర కీలక ప్రకటన చేసారు. తెలంగాణలో డీజిల్, పెట్రోల్ కొరత లేదని.. పూర్తి నిల్వలు ఉన్నాయని స్పష్టం చేసారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం



లేదని.. పక్క రాష్ట్రంలో సమస్య కారణంగా సరిహద్దు జిల్లాల్లో కొనుగోళ్లు పెరిగాయని వివరించారు.వినియోగదారులకు కీలక సూచనలుఅదే విధంగా పలు సమస్యల కార ణంగా కొన్ని బంకులు మూసేసామని... స మస్య పరిష్కారం స్పష్టం చేసారు.

## అంబర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం..



హైదరాబాద్, ఏప్రిల్ 27: అంబర్‌పేట్ చౌరస్తాలోని రెనో, మహీంద్ర షోరూమ్స్‌లో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభ వించి ంది. మంటలు భారీగా ఎగిసిపడుతున్నాయి. ప్రమాదాన్ని పసిగట్టిన వెంటనే షోరూమ్ యజ మానులు.. అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీ సులకు సమాచారం అందించారు. హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది.. మంటలార్పుతున్నారు. ప్రమాదానికి గురైన షోరూమ్స్ వెనుక వైపు గృహసము దాయా లు ఉన్నాయి. అగ్నికీలలు ఎగసిప డుతుం డటం, ప్రమాద తీవ్రత అధికంగా ఉం డటంతో.. షోరూమ్స్‌కి ఆనుకుని ఉన్న ఇళ్లలోని ప్రజలను ఖాళీ చేయించారు పోలీ సులు.అగ్ని ప్రమాదం కారణంగా ఆ ప్రాంత మంతా దట్ట మైన పొగ కమ్మేసింది. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ అగ్ని ప్రమా దానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు భావి స్తున్నారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా.. షోరూమ్‌లోని వాహనాలన్నీ దగ్ధమయ్యాయని.. భారీగా ఆస్తి నష్టం కలిగిందని షోరూమ్ తెలిపారు.

# టమాటా: అప్పుడు రూపాయికే కేజీ. ఇప్పుడు..

హైదరాబాద్ :తెలుగు రాష్ట్రాల్లో టమాటా ధరలు మళ్లీ మం డుతున్నాయి. గత నెలలో రూపాయికే కిలో అమ్ముడుపోయిన టమాటా, ఇప్పుడు ఏకంగా అర్ధ సెంచరీ దాటేసింది. ఈ ధరల పెరు గు దలపై సామాన్యుడు షాక్ తింటుంటే, రైతు కన్నీటి కథ మాత్రం వేరేలా ఉంది.వంటింట్లో రారాజుగా వెలిగే టమాటా ఇప్పుడు సామా న్యుడి జేబుకు చిల్లు పెడుతోంది. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన ధరలు మళ్లీ ఆకాశాన్నంటుతున్నాయి. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలో కిలో టమాటా ధర రూ. 50 నుంచి రూ. 60 వరకు పలుకుతోంది. అయితే, ఈ ధరల పెరుగుదల వెనుక సాగు తగ్గడం, ఎండల తీవ్రత వంటి కారణాలు ఉన్నాయని



వ్యాపారులు చెబుతుండగా.. క్షేత్రస్థాయిలో టమాటా రైతు గోడు మాత్రం వర్ణనాతీతంగా ఉంది.మార్కెట్‌లో 'ఎర్ర'బడ్డ ధరలు.. సామాన్యుడికి బేజారు హైదరా బాద్ లోని హోల్‌సేల్ మార్కెట్లలో కిలో రూ. 30 నుంచి రూ. 40 మధ్య అమ్ముడవుతుండగా, రిటైల్ షాపులు, సూపర్ మార్కెట్లకు వచ్చేసరికి అది రూ. 50 నుంచి రూ. 60 కి చేరుతోంది. ఏపీలోని మదనపల్లి వంటి ప్రధాన మార్కె ట్లలోనూ ఇదే పరిస్థితి. నిన్నమొన్నటి వరకు కిలో రూ. 5 నుంచి రూ. 10 కి దొరికిన ట మాటా, ఇప్పుడు ఒక్కసారిగా రేటు పెం చేయడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. కూరగాయల సంచిలో రెండు కిలోలు వేసుకునే వారు, ఇప్పుడు అరకిలోతోనే సరిపె ట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రైతు కన్నీరు: అప్పుడు ధర లేదు.. ఇప్పుడు పంట లేదు!టమాటా ధరలు పెరగడంపై రైతు లు హర్షం వ్యక్తం చేస్తున్నారని పైకి కనిపి స్తున్నా, వాస్తవం మాత్రం చాలా చేదుగా ఉంది. సరిగ్గా నెల రోజుల క్రితం పరిస్థితిని గమ నిస్తే.. అప్పట్లో రైతుల దగ్గర నుంచి కిలో రూపాయికే వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్‌లో ప్రజలకు రూ. 5 కి అమ్మారు. కూలీల ఖర్చులు, రవాణా చార్జీలు కూడా రా కపోవడంతో విసుగు చెందిన రైతులు పంటను కోయకుండా పొలాల్లోనే వదిలేశారు. కొందరు రోడ్లపై టమాటాలను పారబోసి తమ నిర సనను వ్యక్తం చేశారు. భానుడి భగభగలకు పొలాల్లో ఉన్న నాటు టమాటా పంట అంతా నాశనమైపోయింది. పందిరి సాగు చేసిన రైతు లకు మాత్రమే ఇప్పుడు కొంత పంట అం దుబాటులో ఉంది.ప్రస్తుతం ధర పెరగడం వల్ల ప్రయోజనం పొందుతున్నది కేవలం 10 శాతం మంది రైతులు మాత్రమే. గత రెండు నెలలుగా పంట మునిగిపోయారు.

# భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**-- ఫతేనగర్‌లో జెండా ఆవిష్కరణలు -- జై తెలంగాణ నినాదాలతో మార్మోగిన ప్రాంతం**



**బాలానగర్ ఏప్రిల్ 28 ( పీపుల్స్ న్యూస్):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఫతేనగర్ డివిజన్ లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద మరియు ఫతేనగర్ ఫ్లైఓవర్ ప్రాంతంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.డివిజన్ పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఫతేనగర్ ఫ్లైఓవర్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి మరోసారి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ పార్టీ, నేడు రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. బంగారు తెలంగాణ లక్ష్యాన్ని సాధించడానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, వార్డు కమిటీ సభ్యులు, యువజన మరియు మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "జై తెలంగాణ", "జై కేసీఆర్" నినాదాలతో ప్రాంతం మార్మోగింది. కార్యక్రమం అనంతరం మిఠాయిలు పంచుతూ ఉత్సవ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. ఫతేనగర్ డివిజన్‌లో బిఆర్ఎస్ కార్యకర్తల ఉత్సాహం, ఐక్యత స్పష్టంగా కనిపించింది.

# బాలానగర్ డివిజన్ లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-- మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్ ఏప్రిల్ 28 ( పీపుల్స్ న్యూస్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో భారత రాష్ట్ర సమితి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలలో స్థానిక నాయకులతో కలిసి పార్టీ జెండాలను ఎగురవేస్తూ ఉత్సాహభరితంగా వేడుకలు నిర్వహించారు.ఈ మేరకు కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, 2001లో కేసీఆర్ నాయకత్వంలో స్థాపించబడిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించి, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి అనేక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీ ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అపరమేధావి డా. దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో కూరగాయల పంపిణీ



**ఖమ్మం/ నేలకొండపల్లి/ఏప్రిల్ 27/(పీపుల్స్ న్యూస్) :** అనాసాగరం గ్రామంలో అపరమేధావి డాక్టర్ జి.దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో కూరగాయల పంపిణీ కార్యక్రమం జరిగింది. అభిమానుల సంఘ సభ్యులు మాట్లాడుతూ అభిమానుల సంఘం టౌన్ ప్రెసిడెంట్ గద్దె వెంకటరామయ్య సహకారంతో ఈ కూరగాయల పంపిణీ కార్యక్రమం చేశామని ,ఇప్పటివరకు 7 వేదికల మీద కూరగాయలు పంపిణీ చేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపరమేధావి జి. దివ్యమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యమూర్తి మాట్లాడుతూ సహాయం చేయడం వల్ల మనిషి యొక్క మహత్తు పెరుగుతుందని, అవసర సమయంలో చేసిన సహాయం ఎదుటివారికి జీవితాంతం గుర్తుండిపోతుందని, ప్రతి ఒక్కరు కూడా పేదవారికి సహాయం చేయాలన్న ఆలోచన దృక్పథాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సంఘం రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోల వెంకటేశ్వర్లు, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, బొడ్డు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టి.ఎస్.



**ఖమ్మం/ ఏప్రిల్ 27/(పీపుల్స్ న్యూస్ ):** ఖమ్మం జిల్లా కలెక్టర్ గా దివాకర టి.ఎస్. సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దివాకర టి.ఎస్. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ పద్మశ్రీ, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

# శంకర్ గౌడ్ బలిదానం వృధా కాలేదు

**-శంకర్ గౌడ్ బలిదానంతోనే ప్రభుత్వం దిగి వచ్చింది**
**-ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు నెరవేరాయి**
**ఆర్టీసీ ఉద్యమ చరిత్రలో శంకర్ గౌడ్ త్యాగం వెలకట్టలేనిది**
**-ఆర్టీసీ సమ్మెపై స్పందించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు**
**-శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి**
**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ వెల్లడి**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 (పీపుల్స్ న్యూస్ )** ఆర్టీసీ సమ్మె విజయవంతం కావడం, కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావడం శంకర్ గౌడ్ బలిదానం వల్లనే సాధ్యమైందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ఆర్టీసీ సమ్మె సందర్భంగా నర్సంపేట డిపో వద్ద ఆత్మ బలిదానం చేసిన కోలా శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యమంలో శంకర్ గౌడ్ బలిదానం వృధా కాలేదని, వారి బలిదానంతోనే రాష్ట్ర ప్రభుత్వం బెంబేలెత్తి ఆర్టీసీ జేఏసీ పెట్టిన అన్ని డిమాండ్లను పరిష్కరించడానికి ముందుకు వచ్చి, జేఏసీతో చర్చించి..చర్చలను ఫలప్రదం చేసిందన్నారు. ఆర్టీసీ సమ్మెను విజయవంతం చేయడంలో బీసీలే అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారని, ఇందుకు శంకర్ గౌడ్ త్యాగమే సాక్ష్యమన్నారు. ఆర్టీసీ సమ్మెను నివారించి..జేఏసీతో చర్చించి..కార్మికుల డిమాండ్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఇదే సమయంలో కాగితాల రూపంలో కాకుండా ఆచరణలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలని, వారి కుటుంబ సభ్యులకు తక్షణమే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక తెలంగాణలో ఏ ఉద్యమంలోనైనా శంకర్ గౌడ్ లాగా ఎవరు కూడా బలిదానాలు గావించవద్దని, బలిదానాల ద్వారా పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, బలిదానాలు బహుజనలు చేస్తే, అధికారం అగ్రకులాలు అనుభవిస్తున్నారని,ఇది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులు గమనించాలని ఆయన కోరారు. ఇక తెలంగాణలో శంకర్ గౌడ్ బలిదానమే చివరిది కావాలని, బీసీలు చేయాల్సింది బలిదానాలు కాదని, బరిగీసి కొట్లాడి హక్కులు సాధించుకోవాలని మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వంతో పాటు ఆర్టీసీలోని కార్మిక సమాజం అండగా నిలబడాలని అందుకు అనుగుణంగా తమ వేతనాల నుండి కొంతమేరకు శంకర్ గౌడ్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించాలని ఆర్టీసీఉద్యోగులకు మహేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదాల నివారణకు ప్రధాన రహదారిపై భద్రత కోసం జీబ్రా సిగ్నల్ ఏర్పాటు చేయాలి

**-- సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ డిమాండ్**




**బాలానగర్ ఏప్రిల్ 28 ( పీపుల్స్ న్యూస్):** కూకట్ పల్లి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మయాంక్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు అపూర్వ చౌహాన్ సీఎమ్ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా మూసాపేట్ సర్కిల్ పరిధిలోని ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్, రాజీవ్ గాంధీ నగర్ వంటి ప్రాంతాల్లో ప్రధాన రహదారిని దాటాలంటే స్థానిక ప్రజలకు ప్రమాదకరంగా మారిందని ఆయన పేర్కొన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీ కారణంగా, రోడ్డు దాటాలంటే ప్రజలు ప్రాణాలపణంగా పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఇందిరానగర్ మెయిన్ రోడ్డుపై జీబ్రా సిగ్నల్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రశాంతినగర్ పారిశ్రామిక ప్రాంతం కావడంవల్ల పారిశ్రామిక ఉత్పత్తుల కోసం రవాణా సౌకర్య సౌలభ్యం కోసం వాహనాల కాకపోకల కోసం వందలాది మంది స్త్రీలు, పురుషులు పనిచేస్తున్న కార్మికులు రోడ్డు దాటడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ఇది ప్రమాదాలకు దారితీస్తోందని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులు, వృద్ధులు, రోడ్డు దాటేందుకు చంపుతున్నారని ఈ విషయమై ప్రధాన రహదారిపై సిగ్నల్ సిస్టం ఏర్పాటుతో పాటు జీబ్రా లైన్స్ ఏర్పాటు చేయాలని, సమస్యలను విన్నవించారు. ఈ సమస్యలను శ్రద్ధగా విన్న జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, వాటిని సానుకూలంగా పరిగణించి త్వరలో పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కే. మనోచారి, గంగన్న, దావీద్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల భద్రత కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అర్హులందరికీ పింఛన్లు వెంటనే ఇవ్వాలి -- కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా

**-- సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**




**బాలానగర్ ఏప్రిల్ 28 ( పీపుల్స్ న్యూస్):** కూకట్‌పల్లి నియోజకవర్గం లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ముమ్మరమయ్యాయి. ఈ నేపథ్యంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్, మహిళా సంఘం మండల కార్యదర్శి ఏ. విజయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బస్తీలలో పాదయాత్రలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను గుర్తిస్తున్నామని, వాటి పరిష్కారం కోసం అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని గట్టిగా కోరారు. అదేవిధంగా కూకట్ పల్లి ప్రాంతంలో దోమల బెడద తీవ్రంగా పెరిగిందని, చిన్న పిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ దోమల నివారణ కోసం మందు పిచికారీ చేపట్టాలని, కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని విమర్శించారు. అధికారులు కూడా సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారంపై కూడా వారు దృష్టి సారించారు. నూతన బోర్‌వెల్ ఏర్పాటు చేయడం, హైదర్‌నగర్‌లోని స్మశానవాటికలకు ప్రహరీ గోడలు నిర్మించడం, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించడం వంటి డిమాండ్లు ఉంచారు. ధర్నా అనంతరం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ధర్మారావు, ఎంవీఎస్ సత్య వరప్రసాద్, రాములు, సుగుణ, శ్రీనివాస్, నర్సమ్మ, సునీతతో పాటు బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజా సమస్యలపై సీపీఎం పోరాటం కొనసాగుతుందనే సంకేతాలతో ఈ ధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఆధునిక వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం సాధ్యం...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం /ఏప్రిల్ 27/(పీపుల్స్ న్యూస్ ):** ఆధునిక వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు సోమవారం రఘునాథపాలెం మండలం రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి పాల్గొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మొదటి కార్యక్రమంగా రైతుల కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రయోజనం అందించేందుకు శాస్త్రవేత్తలు గ్రామ స్థాయికి వెళ్లేలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.రైతులు ఏ పంటలు సాగు చేయాలి, ఎంత ఎరువు వాడాలి, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఎలా సాధించాలి వంటి ఆధునిక వ్యవసాయ సాంకేతికత ల ను తెలుసు కోవాలని సూచించారు. వచ్చే మే నెలలో గోద్రేజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కానుందని, గోద్రేజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ నర్సరీ స్థాపించేందుకు ఆసక్తి చూపుతోందన్నారు. గత పది సంవత్సరాల్లో యాంత్రీకరణకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉందని, ఆ నిధులను ఎలా వినియోగించుకోవాలో రైతులే సూచనలు ఇవ్వాలని కోరారు.రఘునాథపాలెం మండలం తెలంగాణకు ఆదర్శంగా నిలవాలని, రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే నాలుగేళ్ల పాటు 51 వేల సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పంట 40 సంవత్సరాల పాటు ఆదాయం ఇస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మధ్యలో పత్తి, మిర్చి, పప్పుధాన్యాలు, మొక్కజొన్న వంటి పంటలను అంతర పంటలుగా సాగు చేయవచ్చున్నారు. ఈ పంటకు మార్కెట్ సమస్యలు, కోతుల సమస్యలు ఉండవని తెలిపారు.రైతులు వక్క, జాజి, కోకో వంటి పంటలపై కూడా దృష్టి పెట్టాలని, మంచి ఆదాయం వచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతుల సందేహాలకు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిపుణులు సమాధానాలు ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు,అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..

**---సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి...**



**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (పీపుల్స్ న్యూస్):** రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి అన్నారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యంలో తేమశాతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17% లోపు ఉండేలా, తాలు,మట్టి లేకుండా ఆరబెట్టి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ ,రైతు వివరాలు బ్యాంక్ అకౌంట్ ఇస్తే డబ్బులు నేరుగా ఖాతాల్లోకి 48 నుండి 72 గంటల్లో జమవుతాయి అన్నారు. దళారులను నమ్మి మోసపోకుండాప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మంచి ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చల్ల రాజు, సీఈవో శంకరయ్య, ఏఈఓ నవీన్, జంగిలి రవి, సాంబయ్య, పిఎసిఎస్ సిబ్బంది శ్రీకాంత్, రమేష్, లింగయ్య, కోటయ్య, హమాలీలు, రైతులు తదితరులున్నారు.

# రామప్ప దేవాలయం ను సందర్శించిన అమెరికన్





**(రామప్ప) ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (పీపుల్స్ న్యూస్):** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయం సోమవారం అమెరికా దేశానికీ ఎడ్ నోల్స్ సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. రామప్ప ఆలయ చరిత్ర శిల్పకళ ప్రత్యేకతల గురించి టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ గారికి ఆసక్తిగా తిలకించారు. అనంతరం రామప్ప సరస్సును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిజం పోలిస్ అరుణ్, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఎయిర్పోర్ట్ అథారిటీ ఆప్ ఇండియా (భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ) అధికారులు





**(రామప్ప) ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (పీపుల్స్ న్యూస్):** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని సోమవారం భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ ఈడీ ఎస్ కె. గుప్తా, జేఈ గౌరవ చౌదరి, జేజీఎం, బాలేందర్ కుమార్, డిజిఎంలు ఉమేష్ కుమార్, పర్వింద్ర తివారి, డీజీఎం వాసీమ్, ఎజిఎం గోపాలకృష్ణ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఈవో ఇమ్మడి భాస్కర్ స్వామి శేషావస్త్రాలను బహుకరించగా, అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం గురించి టూరిజం గైడ్ గోరంట్ల జయకుమార్ గారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట బేగంపేట విమానాశ్రయ అధికారులు, సిబ్బంది, ఆర్ ఐ రమేష్, టూరిస్ట్ పోలీస్ అరుణ్, దేవాదాయ పురావస్తు టూరిజం రెవెన్యూ శాఖల సిబ్బంది ఉన్నారు

# ఇంధన కొరతతో సామాన్యులు ఉక్కిరిబిక్కిరి

**పుకార్లు షికారు చేయడంతో**
**"నో స్టాక్" బోర్డులు వెలిసాయి**







**ములుగు/ లక్ష్మీదేవి పేట వెంకటాపూర్ మంగపేట ఏప్రిల్ 27, (పీపుల్స్ న్యూస్):**ఇంధన కొరతతో సామాన్యులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.పెట్రోల్,డీజిల్ నిల్వలు లేక బంకులు "నో స్టాక్" బోర్డులు పెట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.గత కొన్ని రోజులుగా జిల్లా వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడుతుందనే పుకార్లు షికారు చేయడంతో ఒక్కసారిగా వినియోగదారులు బంకుల వద్దకు క్యూ కట్టారు. దీంతో బంకుల ముందు "నో స్టాక్" బోర్డులు వెలిసాయి. ఇదిలావుండగా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ జంగాలపల్లి లక్ష్మీదేవి పేట చిన్నబోయినపల్లి,ఏటూరునాగారం,కమలాపురం, మంగపేట,రాజుపేట,ఈ బయ్యారం ప్రధాన ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల్లో నిల్వలు నిండుకున్నాయి.బంకు నిర్వాహకులు "నో స్టాక్" బోర్డులు పెట్టడంతో వాహనదారులు ఇంధనం లేక వాహనాలు నిలిచిపోవడంతో కార్యాలయాలకు వెళ్లే వారు, అత్యవసర పనుల మీద వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

# నాంచారమ్మ జాతరను జయప్రదం చేయండి

**-తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు**
**-ప్రముఖులకు ఆహ్వాన పత్రికల పంపిణీ**



**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27( పీపుల్స్ న్యూస్):** మే ఒకటి నుంచి మండలంలోని రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరిగే ఎరుకల నాంచారమ్మ జాతరను జయప్రదం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు పిలుపునిచ్చారు. సోమవారం ములుగు జిల్లా పరిధిలో ఉన్న పలువురు ప్రముఖులకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పల్లకొండ భాస్కర్ జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి తో కలిసి నాంచారమ్మ జాతర ఆహ్వాన పత్రికలను అందించారు. ఆహ్వాన పత్రికలు అందుకున్న వారిలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా వెటర్నరీ ఆఫీసర్ కొమురయ్య, ములుగు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, లక్ష్మీదేవి పేట సర్పంచ్ బోమ్ముకంటి వంశావతి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కట్టెకోళ్ల వెంకటేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మూడు వీరేష్, రామంజపురం సర్పంచ్ అశోక్ లకు అందించారు. ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడారు. నాంచారమ్మ జాతరకు ఎరుకల కులస్తుల తో పాటు వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రతి ఏటా జాతరను విజయవంతం చేస్తున్నామన్నారు. జాతరకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ అధ్యక్షులు మానుపాటి రమేష్, బానోత్ భాస్కర్, రంగి శెట్టి రవి, మధ్యల రమేష్, వీరగాని





సాంబయ్య, చంద్రమౌళి, అంతటి వెంకటేశ్వర్లు , పాలకుర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాంచారమ్మ జాతరకు సౌకర్యాలు కల్పించాలి


**ఆర్డీవో మహేందర్ జి కి వినతి పత్రం అందించిన**
**ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (పీపుల్స్ న్యూస్):-**మే 1న నాంచారమ్మ జాతర ములుగు, ఏప్రిల్ 27: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మే ఒకటి నుంచి జరగబోయే నాంచారమ్మ జాతరకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఆర్డిఓ మహేందర్ జి కి సోమవారం ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో వినతిపత్రం ఆహ్వాన పత్రిక సమర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో లోకిని రాజు మాట్లాడారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం తో పాటు 800 సంవత్సరాల క్రితం కాకతీయ రాజుల కాలంలో నిర్మించ బడిన నాంచారమ్మ ఆలయం పంచకూటాలయం నేటి పాలకుల నిర్లక్ష్యానికి శిథిలావస్థలో ఉందన్నారు. 2017 సంవత్సరం నుంచి తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతరకు ఇప్పటివరకు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ, ములుగు జిల్లా కమిటీ సహకారంతో ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసారి జాతరకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేలా జిల్లా కలెక్టర్, ఐ టి డి ఏ అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు.రోడ్డు మార్గం,విద్యుత్,తాగునీరు,పారిశుధ్యం,పార్కింగ్ వంటి ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి వచ్చే నెల మే 1న జరిగే నాంచారమ్మ జాతరకు కులమతాలకు అతీతంగా వేలాది భక్తులు తరలి వస్తున్నారని అన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఎరుకల కులస్తులు తరలివచ్చి నాంచారమ్మను దర్శించుకుంటున్నారని అన్నారు. ఆదివాసి ఎరుకల జాతి ఆత్మగౌరవాన్ని, ఉనికిని చాటేలా జాతరను నిర్వహించేందుకు ఎరుకల కులస్తులు ఐక్యంగా కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసి ఎరుకల సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, ములుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పాలకుర్తి ప్రమీల, కూరాకుల సారమ్మ, పాలకుర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# థైరాయిడ్ ఉన్నవారు బరువు తగ్గాలనుకుంటే ఈ సూచనలు పాటించడం తప్పనిసరి

థైరాయిడ్ తో బాధపడే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని చెప్పవచ్చు. ఒక్కసారి ఈ సమస్య బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిన పరిస్థితి నెలకొంది. మందులు వాడుతున్నప్పటికీ థైరాయిడ్ తో బాధపడే వారు కొన్ని సమస్యలను ఎదుర్కోవాల్సిందే. వాటిల్లో అధిక బరువును తగ్గించుకోవడం కూడా ఒక్కటి. థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వారికి బరువు తగ్గడం అంత సులభమైన విషయం కాదని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా తక్కువ తినండి, ఎక్కువ కదలండి అనే ఫార్ములా అందరికీ పనిచేస్తుందని భావిస్తారు. కానీ హైపోథైరాయిడిజం ఉన్నవారిలో ఈ విధానం కొన్నిసార్లు ప్రతికూల ఫలితాలు ఇస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. థైరాయిడ్ సమస్య ఉన్నవారు ఆహారం తీవ్రంగా తగ్గిస్తే, శరీరం దానిని ఒత్తిడిగా భావిస్తుంది. అప్పుడు శరీరం ఫ్యాట్‌ను కరిగించడం తగ్గించి సర్వైవల్ మోడ్ లోకి వెళు తుంది.హార్మోన్ల పనితీరుపై ప్రభావం..ఈ పరిస్థితిలో శరీరంలో కొన్ని ముఖ్యమైన మార్పులు జరుగుతాయి. ముఖ్యంగా థైరాయిడ్ హార్మోన్‌ల పనితీరు మందగిస్తుంది. టి4 హార్మోన్ నుంచి టి3



హార్మోన్ గా మారే ప్రక్రియ తగ్గిపోతుంది. అదే సమయంలో రివర్స్ టి3 అనే రూపం పెరిగి, ఫ్యాట్ బర్నింగ్ ప్రక్రియను అడ్డుకుంటుంది. ఫలితంగా మెటబాలిజం తగ్గిపోవడం, అలసట పెరగడం వంటి సమస్యలు కనిపిస్తాయి. దీంతో, తక్కువ తిన్నప్పటికీ బరువు తగ్గకపోవడం, మరింత నిరుత్సాహం కలగడం జరుగుతుంది. ఇది క్రమశిక్షణ లోపం కాదు, శరీర సంకేతాల సమస్య అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అంటే, శరీరం బరువు తగ్గడాన్ని అడ్డుకోవడం కాదు, అది తనను తాను రక్షించుకోవడానికి ప్రయత్నిస్తుందని నిపుణులు చెబుతున్నారు.


సరైన పోషకాహారం తీసుకోవాలి..ఈ సమస్యకు పరిష్కారం ఆహారం తగ్గించడం కాదు, సరైన పోషకాహారం తీసుకోవడమని కూడా వారు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ప్రోటీన్ సరిపడా తీసుకోవడం ద్వారా మెటబాలిజం మెరుగుపడుతుంది. అలాగే మైక్రోన్యూట్రియెంట్స్ (విటమిన్లు, ఖనిజాలు) హార్మోన్‌ల పనితీరుకు సహాయపడతాయి. ఇక ఒత్తిడిని నియంత్రించడం కూడా చాలా కీలకం. నిరంతరం ఒత్తిడిలో ఉంటే శరీరం సర్వైవల్ మోడ్ లోనే కొనసాగుతుంది. అందుకే సరైన ఆహారం, విశ్రాంతి, మానసిక సమతుల్యత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాకుండా థైరాయిడ్ సమస్య ఉన్నవారు త్వరగా ఫలితాలు ఇవ్వగల క్రాష్ డైట్స్‌కి దూరంగా ఉండాలి. శరీరాన్ని పోషించడం ద్వారా మాత్రమే దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు సాధ్యమవుతాయి. థైరాయిడ్‌కు ఆకలి కాదు, పోషణ అవసరమని నిపుణులు చెబుతున్నారు.

# డయాబెటిస్ ఉన్నవాళ్లు భేషుగ్గా ఈ పండ్లు తీసుకోవచ్చు గానీ



డయాబెటిస్‌తో బాధపడేవారు సాధారణంగా పండ్లకు దూరంగా ఉంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయనే ఉద్దేశంతో చాలామంది వాటి జోలికి వెళ్లను కూడా వెళ్లరు. ఈ అభిప్రాయం సరైంది కాదు. వాస్తవానికి.. కొన్ని పండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సరైన పండ్లను ఎంచుకోవడం, వాటి ప్రభావంపై అవగాహన ముఖ్యం. డయాబెటిస్ ఉన్నవాళ్లు మితంగా తీసుకోవాల్సిన అయిదు అద్భుత పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.బెర్రీలు డయాబెటిస్ ను నియంత్రిస్తాయి. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్‌బెర్రీలు, బ్లాక్‌కరెంట్స్ వంటి వాటిలలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. వీటిలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలం. టైప్ 1 డయాబెటిస్ నుండి రక్షణ కల్పిస్తాయి. ఒక కప్పు బెర్రీలలో 15-20 గ్రాముల కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. బెర్రీలు టైప్ 1 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించగలవని, వాటిలోని పాలిఫెనాల్స్ ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించగలవని ఓ పరిశోధనలో వెల్లడైంది.ఆపిల్స్ కూడా అంతే. వీటిని కూడా డయాబెటిస్ ఉన్న వాళ్లు తమ రోజువారీ ఆహారంలో చేర్చుకోవచ్చు. యాపిల్ లో కూడా గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటమే కాకుండా, ఫైబర్‌కు గొప్ప వనరు. ఆపిల్స్ జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పెక్టిన్ అనే పోషకం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి, బరువు నిర్వహణకు తోడ్పడతాయి. వీటిని మితంగా తీసుకోవాలి. ఆశ్చర్యంగా అనిపించినా, డయాబెటిస్ రోగులు మామిడి పండ్ల రుచిని కూడా ఆస్వాదించవచ్చు. జార్జ్ మేసన్ యూనివర్సిటీ చేసిన ఓ అధ్యయనం ప్రకారం, యాపిల్ ప్రీడయాబెటిస్‌తో బాధపడుతున్న వయోజనులకు రక్షణ కల్పించగలదని గుర్తించారు. మామిడిలోని చక్కెరతో పాటు, ఫైబర్, ఇతర విటమిన్లు, పోషకాలు అదనపు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. 32 గ్రాముల చక్కెర కలిగిన మామిడి పండు, 11 గ్రాముల చక్కెర ఉన్న గ్రానోలా బార్ కంటే ఎక్కువ ప్రయోజనకరమైనది.

# కోతినారు చెరువుకు
# చంద్రగ్రహణం.!






- కాలుష్యంతో కళావిహీనం.
- నాలుగు శాఖలు వచ్చినా.. ఒరిగిందేమీ లేదు..!
- అధికారులకు నోట్లు ఇచ్చామని ప్రచారం.!?





**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 27 (పీపుల్స్ న్యూస్)** దుండిగల్ గండి మైసమ్మ ప్రాంతంలో ఉన్న కోతినారు చెరువు కళావిహీనంగా మారింది. కొందరు అక్రమార్కులు స్వచ్ఛమైన చెరువును కలుషితం చేయడం వలన చెరువు స్వచ్ఛతనే కోల్పోయింది. ధనార్జన లక్ష్యంగా ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహిస్తున్న చంద్రబాబు అనే వ్యక్తి వలన చుట్టుపక్కల ప్రజలకు నిత్యం చంద్రగ్రహణమేనని ప్రజలు పేర్కొంటున్నారు. ఇటుక బట్టీల నిర్వహణ వలన చెరువులో ఉండే చేపలు మృత్యువాత పడి నీళ్లపై తెలియాడుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహిస్తున్న ఆ ప్రాంతాన్ని ఇటీవల రెవెన్యూ, పొల్యూషన్, ఇరిగేషన్, మైనింగ్ శాఖల అధికారులు పర్యటించారు. సదరు చంద్రబాబు మాత్రం అధికారులను మేనేజ్ చేసామని ఆయన సన్నిహితుల వద్ద చెప్పుకోవడం అధికారుల పనితీరు ప్రశ్నార్థకంగా మారింది. అసలు బాధ్యత కలిగిన అధికారులుగా అక్రమ ఇటుక బట్టీల నిర్వహణను అడ్డుకోవలసి ఉండగా తూతూ మంత్రంగా పరిశీలించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**జనావాసాల మధ్య ఇటుక బట్టీలపై స్థానికుల ఆగ్రహం పెరుగుతోంది.**

దట్టమైన పొగలు వెదజల్లుతూ పరిసర ప్రాంతాలను కాలుష్యంతో ముంచెత్తుతున్న ఈ బట్టీలను వెంటనే తరలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిహెచ్ఎంసి పరిధిలో కాలుష్యాన్ని సృష్టిస్తున్న పరిశ్రమలను నగర శివారులకు తరలించాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇటుక బట్టీల నిర్వాహకులు మాత్రం వాటిని పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానికుల వివరాల ప్రకారం, ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న దట్టమైన పొగల వల్ల వాయు కాలుష్యం తీవ్రంగా పెరిగి, చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. రాత్రి వేళల్లో మరింతగా పొగలు వెదజల్లడం వల్ల ప్రజలు ఇళ్లలో ఉండటానికే ఇబ్బందులు పడుతున్నారు.

ఇటుక బట్టీలు ఇంకా ఇక్కడే కొనసాగడానికి ప్రధాన కారణాలుగా ఉచితంగా లభిస్తున్న నీరు, సులభంగా అందుబాటులో ఉన్న మట్టి, అలాగే చట్ట విరుద్ధంగా బాల కార్మికులను వినియోగించడం వంటి అంశాలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితులపై సంబంధిత శాఖలు కళ్లెదుటే జరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇటుక బట్టీలను తక్షణమే జనావాసాల నుంచి తరలించాలని, కాలుష్య నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# 'నాకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదు'- దిల్లీ హైకోర్టు న్యాయమూర్తికి కేజ్రీవాల్ లేఖ

**దిల్లీ :** దిల్లీ మద్యం కేసులో ఆమ్? ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో దిల్లీ హైకోర్టు ముందు వ్యక్తిగతంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరుకాలేనని తెలిపారు. జస్టిస్ స్వర్ణకాంత ద్వారా తనకు న్యాయం జరుగుతుందనే నమ్మకం పోయిందన్నారు. అందుకే గాంధీ చూపిన సత్యాగ్రహ మార్గాన్ని అనుసరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంతశర్మకు లేఖ రాసినట్లు చెప్పారు. అందుకు రెండు ప్రధాన కారణాలు ఉన్నాయని తెలుపుతూ ఎక్స్?లో ఓ వీడియోను విడుదల చేశారు.'ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలతో సంబంధాల'"నా మీద తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించిన ఆర్ఎస్ఎస్ సిద్ధాంతంతో ఉన్న ప్రభుత్వానికి చెందిన సంస్థలతో న్యాయమూర్తికి సంబంధాలున్నాయి. ఆమె అఖిల్ భారతీయ అధివక్త పరిషత్ వేదికలపై తరచుగా పాల్గొన్నట్లు ఆమె స్వయంగా చెప్పారు. ఆ సంస్థ ఆ సిద్ధాంతానికి అనుబంధం. నేను, నా పార్టీ ఆ సిద్ధాంతానికి వ్యతిరేకం. ఇలాంటి పరిస్థితిలో నాకు న్యాయం లభిస్తుందా? ఇక రెండో కారణం ఈ కేసులో కేంద్ర ప్రభుత్వానికి చెందిన సీబీఐ నాకు వ్యతిరకేంగా వాదిస్తోంది. న్యాయమూర్తి స్వర్ణకాంత గారి ఇద్దరు పిల్లలు కూడా కేంద్ర ప్రభు త్వానికి న్యాయవాదులుగా పని చేస్తున్నారు. కోర్టులో మనకు వ్యతిరేకంగా సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆయనే ఆ ఇద్దరికీ కేసులు ఇస్తారు. ఎంత కేసులు ఇవ్వాలి, ఏ కేసులు ఇవ్వాలి అన్నది ఆయనే నిర్ణయిస్తారు' అని కేజ్రీవాల్ తెలిపారు.న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందన్న కేజ్రీవాల్అయితే న్యాయవ్యవస్థపై తనకు పూర్తి గౌరవం, విశ్వాసం ఉందని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. 'నా మీద తప్పుడు కుట్రలు జరిగినప్పుడు న్యాయం చేసింది ఈ దేశ న్యాయవ్యవస్థే. నన్ను అరెస్ట్ చేసినప్పుడు బెయిల్ ఇచ్చింది కూడా కోర్టులే. అదే కేసులో నన్ను నిర్దోషిగా ప్రకటించింది కూడా కోర్టులే. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాపూ చూపిన సత్యాగ్రహ మార్గాన్ని అనుసరిస్తున్నాను. అన్యాయం ఎదురైతే ముందుగా సంభాషణ చేయాలని గాంధీజీ చెప్పారు. పూర్తి వినయంతో నా అభిప్రాయాన్ని న్యాయమూర్తికి వివరించాను. ఆమెను ఈ కేసు నుంచి తప్పుకోవాలని కోరాను. కానీ ఆమె తిరస్కరించారు' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు.'కోర్టులో హాజరు కాకూడదని నిర్ణయించుకున్నా'ఈ పరిణామాల తర్వాత తనకు న్యాయం దొరుకుతుందన్న నమ్మకం లేదని కేజ్రీవాల్ తెలిపారు. అందుకే తాను వ్యక్తిగతంగా, న్యాయవాదుల ద్వారా గానీ దిల్లీ హైకోర్టులో హాజరుకానని నిర్ణయించుకున్నానని చెప్పారు. జస్టిస్? స్వర్ణకాంత ఇచ్చే తీర్పును అవసరమైతే సుప్రీంకోర్టులో సవాలు చేస్తానని వెల్లడించారు. ఈ విషయాన్ని లేఖ ద్వారా న్యాయమూర్తికి తెలియజేసినట్లు చెప్పారు. తాను కోర్టులో హాజరుకాకపోవడం వల్ల చట్టపరంగా నష్టపోవచ్చని అంగీకరించారు. అయినా ఆ పరిణామాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ నిర్ణయం ఈ కేసుకే పరిమితమని, ఇతర కేసుల్లో ఇదే విధానం అనుసరించనని స్పష్టం చేశారు.జస్టిన్? శర్మను ఈ కేసు నుంచి తప్పించాలన్న కేజ్రీవాల్ పిటిషన్?ను ఇటీవల దిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఈ ఆరోపణలు సరైన ఆధారాలు లేవని, కేవలం ఊహాగానాలపై ఆధారపడ్డాయని కోర్టు స్పష్టం చేసింది. న్యాయమూర్తిపై పాక్షికత ఉందని భావించడానికి సరిపడే కారణాలు లేవని పేర్కొంది. న్యాయమూర్తి కుటుంబ సభ్యులు తమ వృత్తిని స్వేచ్ఛగా కొనసాగించవచ్చని పేర్కొంది. వారి ఉద్యోగాల వల్ల ఈ కేసుపై ప్రభావం ఉందని చెప్పడానికి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. అలాగే పబ్లిక్ లేదా ప్రొఫెషనల్ కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే పాక్షికతకు సూచిక కాదని తెలిపింది.



# ఆమ్ ఆద్మీకి భారీ జలక్.. ఏడుగురి ఎంపీల విలీనాన్ని ఆమోదించిన రాజ్యసభ చైర్మన్



**న్యూఢిల్లీ:** అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ జలక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు ఇటీవల బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే ఆ విలీన ప్రక్రియను సోమవారం రాజ్యసభ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదించారు. దీంతో రాజ్యసభ వెబ్‌సైట్ ప్రకారం.. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీల సంఖ్య 10 నుంచి మూడుకు పడిపోయింది. ఇక బీజేపీ సంఖ్య 106 నుంచి 113 కు చేరింది. ఇక రాజ్యసభలో ఎన్డీఏ బలంగా ఇప్పుడు 141 నుంచి 148కి పెరిగింది. దీంతో రాజ్యసభలో మెజారిటీ మార్క్ అయిన 123 సంఖ్యకు బీజేపీ చేరువు అవుతున్నట్లు తెలుస్తోంది.బీజేపీలో చేరినట్లు ఆమ్ ఆద్మీ పార్టీలు సమర్పించిన విలీన లేఖపై రాజ్యసభ చైర్మెన్ రాధాకృష్ణన్ న్యాయపరమైన అభిప్రాయాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏడుగురు ఆప్ ఎంపీలు ఆ లేఖపై సంతకం చేశారు. అయితే ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీల సంఖ్యలో 2/3 మెజారిటీ ఉన్నది. దీంతో ఎంపీల విలీన ప్రక్రియకు దాదాపు క్లియరెన్స్ వచ్చేసింది. రాఘవ్ చద్దా, సందీప్ పాతక్, స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, విక్రమ్‌జీత్ సాహ్నా, అశోక్ మిట్టల్, రాజేందర్ గుప్తాలు బీజేపీలో చేరారు.ఆప్ ఎంపీలు రాసిన లేఖ రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్‌కు తగినట్లు ఉందని రాజ్యసభ్య చైర్మెన్ భావిస్తున్నట్లు తెలిసింది. ఆ షెడ్యూల్ ప్రకారం 2/3 మెజారిటీ ఉంటే, విలీనాన్ని ఆమోదించవచ్చు. మరోవైపు ఆ ఏడుగురు ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ చైర్మెన్‌ను కోరిన విషయం తెలిసిందే.


# మా-మాటి-మనుష్ విజయం ఖాయం



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 'మా-మాటి-మానుష్' (తల్లి, నేల, ప్రజలు) విజయం ఖాయమని ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని రక్షించుకోవాలని, విభజన శక్తులను తిప్పికొట్టాలని ఓటర్లను కోరారు. 'మా-మాటి-మానుష్ ఇక అంచనాలకు సంబంధించిన విషయం కాదు, కాలమే సమాధానమిస్తుంది' అని అన్నారు. ఆదివారం నాడు తాను జరిపిన పాదయాత్రకు విశేషంగా స్పందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రెండో విడత ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రం 6 గంటలకు తెరపడనుండటంతో సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రజలను ఉద్దేశించి మమతాబెనర్జీ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.ఐకమత్యం, సంస్కృతి, నాగరికత బెంగాల్‌కు గర్వకారణమని, బెంగాల్ వారసత్వాన్ని దిగజార్చాలనుకునే విభజన, విధ్వంసకర శక్తులకు రాష్ట్రంలో చోటులేదని పరోక్షంగా బీజేపీని ప్రస్తావిస్తూ మమత బెనర్జీ ఘాటుగా విమర్శించారు. బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి నలుదిశలకు విస్తరిస్తున్న తరుణంలో ఏ దుష్టశక్తీ దానిని అడ్డుకోలేదని పేర్కొన్నారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు బెంగాల్ ప్రజలకు రక్షణకవచమని, వీటిని అడ్డుకోవడం భూప్రపంచంలో ఎవరికీ సాధ్యం కాదని అన్నారు.

# బీజేపీలోకి ఏడుగురు ఆప్ ఎంపీలు- రాజ్యసభ చైర్మన్ పచ్చజెండా- 113కి చేరిన కమలదళ బలం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:**బీజేపీలోకి ఏడుగురు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీల విలీనానికి రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధా కృష్ణన్ అధికారికంగా అనుమతించారు. దీంతో పెద్దల సభలో బీజేపీ సంఖ్యాబలం 106 నుంచి 113కు పెరిగింది. ఇక ఇదే సమయంలో రాజ్య సభలో ఆప్ ఎంపీల సంఖ్యాబలం 3కు తగ్గిపో యింది. రాజ్యసభ ఛైర్మన్ తాజా నిర్ణయం అనం తరం విడుదల చేసిన ఒక నోటిఫికేషన్‌లో ఈ వివరాలను ప్రస్తావించారు.రాజ్యసభ అధికారిక వెబ్‌సైట్‌లోనూ బీజేపీ ఎంపీల జాబితాలో ఈ ఏడుగురు ఆప్ ఎంపీల పేర్లను పొందుపరిచారు. బీజేపీలో విలీనమైన ఏడుగురు ఆప్ ఎంపీల్లో రాఘవ్ చడాఢ, సందీప్ పాఠక్, అశోక్ కుమార్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలీవాల్, రాజీందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ ఉన్నారు. ఇప్పుడు రాజ్యసభలో మిగిలిన ఆప్ ఎంపీల్లో సంజయ్ సింగ్ (ఢిల్లీ), ఎన్ డీ గుప్తా (ఢిల్లీ), బల్బీర్ సింగ్ సీచేవాల్ (పంజాబ్) ఉన్నారు.ఇక ఆ ఏడుగురు మావాళ్లే : కేంద్ర మంత్రి రిజిజుబీజేపీలో ఏడుగురు ఆప్ ఎంపీల



విలీనాన్ని రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదించారంటూ కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. ఇక నుంచి రాఘవ్ చడాఢ, సందీప్ పాఠక్, అశోక్ కుమార్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలీవాల్, రాజీందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ బీజేపీ పార్లమెంటరీ పార్టీ సభ్యులని ఆయన వెల్లడించారు. ఈ ఏడు గురు ఎంపీలు ఎన్నడూ రాజ్యసభలో లేదన్నారు.క్రమశిక్షణారాహిత్యం, అసమ ంజస ప్రవర్తనలకు వారు పాల్పడలేదని కిరణ్ రిజిజు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శ నిక నాయకత్వంలో దేశ నిర్మాణం చేస్తున్న ఎన్‌డీఏ కూటమిలోకి ఆ ఎంపీలకు స్వాగతం పలుకుతున్నానని ఆయన తెలిపారు. 'తుక్డే తుక్డే ఇండి అలయన్స్'కు ఇక వీడ్కోలు అని వ్యాఖ్యాని ంచారు.ఫిరాయింపు ఎంపీలు ఖా ఆప్‌రాఘవ్ చడాఢ సారథ్యంలో ఆప్ ఎంపీలు కలిసి శుక్రవారం రోజే (ఏప్రిల్ 24న) బీజేపీలో చేరారు. తామంతా ఆప్ పార్టీ నుంచి వైదొలుగుతున్నట్లు వారు వెల్లడించారు. ఏడుగురు ఆప్ ఎంపీలతో కూడిన తమ వర్గాన్ని బీజేపీలో విలీనం చేయాలని అదే రోజున రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు వినతిపత్రాన్ని అందించారు. రాజ్యసభలోని ఆప్‌నకు చెందిన మొత్తం 10 మంది ఎంపీల్లో మూడింట రెండోవంతు మంది (ఏడుగురు) కలిసికట్టుగా ఉన్నందున ఈ విలీనం రాజ్యాంగపరంగా చెల్లుబాటు అవుతు ందని వారు వాదించారు. ఫిరాయింపు నిరోధక చట్టం వర్తించదని రాజ్యసభ ఛైర్మన్‌కు తెలిపారు.ఇక తమ పార్టీ నుంచి ఫిరాయించిన ఏడుగురు ఎంపీల రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆదివారం రోజు రాజ్యసభ ఛైర్మన్‌కు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఒక పిటిషన్‌ను సమర్పించారు. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం ఆ ఏడుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయాలని ఆయన కోరారు. పార్టీ ఫిరాయించే లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల సంఖ్య మూడింట రెండో వంతు ఉన్నా, ఆ సమూహానికి చట్టపరమైన గుర్తింపు దక్కదన్నారు. అయితే ఏడుగురు ఆప్ ఎంపీల విలీన విన్నపానికే రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలపడం గమనార్హం. కీలక వ్యాఖ్యలతో రాఘవ్ చడాఢ ఎగ్జిట్

# 'బిడ్డను కని ఇప్పుడేమో అత్యాచారమంటూ పిటిషన్, ఇదంతా ఏంటి సహజీవనంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:**సహజీవనం విషయంలో సుప్రీం కోర్టు సం చలన వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేనప్పుడు సహ జీవన భాగస్వామి నుంచి విడిపోవడం నేరం కాదని స్పష్టం చేసింది. పెళ్లి పేరుతో నమ్మించి తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఓ మహి ళ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.వి నాగ రత్న నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి ంది. తనకు 18 ఏళ్ల వయసు అప్పుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించాడని, అప్పటికే అత కి నలుగురు భార్యలున్నా ఆ విషయం దాచి పెట్టాడని బాధితురాలు తెలిపారు.అయితే కోర్టు కేవలం పిటిషనర్ పెట్టిన కేసుపైనే దృష్టి పెడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. వివా హం లేకుండా కలిసి ఉండాలనుకుంటే, అలాం టి సంబంధాల్లో సహజంగానే కొన్ని ముప్పులు ఉంటాయని జస్టిస్ నాగరత్న ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ఏకాభిప్రాయంతో కలిసి ఉండి, బిడ్డను కూడా కన్న తర్వాత ఆ బంధం విచ్ఛిన్నం కాగానే అత్యాచారం వంటి క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని



వ్యాఖ్యానించారు. ఆ బంధం వల్ల పుట్టిన బిడ్డ కోసం మాత్రం మహిళ పోషణ ఖర్చులను కోరవచ్చని సూచించింది. ఒకవేళ వివాహం జరిగి ఉంటే, ఆమె హక్కులు మరింత మెరుగ్గా ఉండేవని జస్టిస్ నాగరత్న అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని ఇరుపక్షాలకు సూచించారు."ఈ కేసు సహజీవన బంధానికి సంబంధించినది. వివాహం కాకుండానే ఆ మహిళ ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఇప్పుడు ఆమె దాడి, అత్యాచారం అంటోంది. ఇదంతా ఏంటి? సమ్మతితో ఏర్పడిన బంధం చివరకు దాడిగా ఎలా మారింది కొన్నేళ్లపాటు కలిసి ఉన్న ఆ మహిళ ఇప్పుడు ఫిర్యాదు చేస్తున్నారు. పెళ్లి ప్రస్తావన లేకుండా ఏర్పడిన బంధాల్లో ఉన్న సమస్యలు ఇవి" అని న్యాయమూర్తి అభిప్రాయం వ్యక్తంచే శారు.కలిసి జీవించడానికి ఎందుకు అంగీకరిం చారుఅయితే, పిటిషనర్ తరఫున న్యాయవాది తన వాదనలు వినిపించారు. ఒచడానికి ఎందుకు అంగీకరించారంటూ ప్రశ్నించారు. అలాగే బాధిత మహిళ పరిస్థితిపై సానుభూతి వ్యక్తంచేశారు. ఆ బిడ్డ పోషణ కోసం భరణం కోరవచ్చని ఆయన సూచించారు. వివాహేతర సంబంధాలు ఉండొచ్చు, కానీ అలాంటి బంధాల వల్ల జన్మించిన పిల్లలు వివాహేతర సంతానం కాదని స్పష్టం చేశారు. పెళ్లి జరిగిఉంటే చట్టపరంగా ఆమె పరిస్థితి మెరుగ్గా ఉండేదని వ్యాఖ్యానించారు. ఇరువర్గాలు ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.పరస్పర అంగీకారంతో సహజీవనం చేయడం చట్టప్రకారం నేరం కాదు!గతంలోనూ సహజీవన సంబంధాలపై అలహాబాద్? హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. వివాహితుడైన పురుషుడు వయోజనురాలైన మహిళతో పరస్పర అంగీకారంతో సహజీవనం చేయడం చట్టప్రకారం నేరం కాదని స్పష్టం చేసింది. ఎలాంటి నేరం జరగనప్పుడు పౌరుల హక్కులను పరిరక్షించే కోర్టు చర్యలకు సామాజిక అభిప్రాయాలు, నైతికత మార్గదర్శకం కావని జస్టిస్ జె.జె. మునీర్, జస్టిస్ తరుణ్ సక్సేనాలతో కూడిన డివిజన్ బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. తాను ఇష్టపూర్వకంగా, స్వేచ్ఛతోనే ఆ వ్యక్తితో కలిసి జీవిస్తున్నానని ఆ మహిళ పోలీసు సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని సమర్పించినట్లు గుర్తు చేసింది. తన కుటుంబ సభ్యులు ఈ సంబంధాన్ని వ్యతిరేకించారని, తనను చంపేస్తామని బెదిరించారని కూడా బాధిత మహిళ ఆరోపించినట్లు తెలిపింది.

# మహిళా న్యాయవాదిపై కత్తితో దాడి చేసిన భర్త.



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** మహిళా న్యాయవాదిపై భర్త కత్తితో దాడి చేసిన ఘటనపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ ఘటనపై సంక్షిప్త విచారణ చేపట్టింది. కేసు రిజిస్టర్ చేసి సీనియర్ అధికారిణులతో దర్యాప్తు చేయించాలని ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను ధర్మాసనం ఆదేశించింది. ఎస్పీ లేదా డీఎస్పీ ర్యాంకు అధికారిణులతో మాత్రమే దర్యాప్తు చేయించాలని స్పష్టం చేసింది.బాధితురాలి తరఫున అడ్వకేట్ స్నేహ కలిత బెంచ్ ముందు మాట్లాడుతూ.. 'ఓ మహిళా న్యాయవాది అతి దారుణంగా కత్తి దాడికి గురయ్యారు. అది కూడా భర్త ఆఫీస్‌లో ఆమె కత్తి దాడికి గురయ్యారు. ఆమె చికిత్స కోసం మూడు ఆస్పత్రుల దగ్గరకు వెళితే.. చికిత్స చేయడానికి ఆస్పత్రులు ఒప్పుకోలేదు' అని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. గాయపడిన బాధితురాలిని చేర్చుకునేందుకు నిరాకరించిన మూడు ఆస్పత్రుల విషయంపై కూడా దర్యాప్తునకు ఆదేశించింది. గాయపడ్డ లాయర్‌కు ఆర్థిక సాయం అందేలా చూడాలని అధికారులకు సూచించింది.

# లేడీస్ హాస్టల్‌లోకి చొరబడిన వృద్ధుడు.. ఎంబీఏ విద్యార్థినిపై అత్యాచారం

**భువనేశ్వర్:** ఒక వృద్ధుడు లేడీస్ హాస్టల్‌లోకి చొరబడ్డాడు. ఎంబీఏ చదువుతున్న విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధిత యువతి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ వృద్ధుడ్ని అరెస్ట్ చేశారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఈ సంఘటన జరిగింది. గంగాపద ప్రాంతంలో నివసించే 67 ఏళ్ల దీపక్ ప్రధాన్, కిరాణా షాపు నిర్వహిస్తున్నాడు. ఆ షాపు పక్కనే మహిళా హాస్టల్ ఉన్నది. ఏప్రిల్ 24న వృద్ధుడైన దీపక్ ప్రధాన్ ఆ లేడీస్ హాస్టల్‌లోకి చొరబడ్డాడు. ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌కు చెందిన ఎంబీఏ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధిత యువతి దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ఆమెను వైద్యపరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు.మరోవైపు నిందితుడైన దీపక్ ప్రధాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ వృద్ధుడిపై కేసు నమోదు చేశారు. లేడీస్ హాస్టల్‌లోకి అతడు ఎలా ప్రవేశించాడన్న దానిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆ వృద్ధుడ్ని ప్రశ్నించిన తర్వాత జ్యుడీషియల్ కస్టడీకి అప్పగిస్తామని చెప్పారు.

# బీజేపీకి బీ టీమ్ బి గా ఆప్ ఎంపీల విలీనంతో నిజస్వరూపం బయటపడింది

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:**ఆప్‌నకు చెందిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనం కావటంతో ఆమెఆద్మీ కన్వీనర్ కేజ్రీవాల్ పార్టీ నిజ స్వరూపం బయటపడిందని కాంగ్రెస్ పేర్కొంది. ఆ పార్టీ బిలియనీర్ల పార్టీ అని, డబ్బు ఉన్నవారికే రాజ్యసభ సీట్లు కేటాయించిందని ఆరోపించింది. పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందు కు బీజేపీకి ఆప్ సహాయపడుతోందని ఆ పార్టీ నేత అజయ్ మాకెన్ విమర్శించారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 6శాతం ఓట్లు సాధించిన బీజేపీ, ఆప్ ఎంపీల చేరికపై ఏం సమాధానం ఇస్తుందని ప్రశ్నించారు. బీజేపీకి ఆమ్ ఆద్మీపార్టీ



బీ-టీం అని తమ పార్టీ ఎప్పుడూ చెబుతూనే ఉంటోందన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ పేరును అరబ్ ఆద్మీయోంకా పార్టీగా మార్చాలని అజయ్ మాకెన్ అన్నారు. డబ్బు కోసం ప్రశాంత్ భూషణ్, అశుతోష్, యోగేంద్రయాదవ్‌లకు రాజ్యసభ సీట్లు ఇవ్వలేదని ఆరోపించారు."రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు పార్టీని వీడి బీజేపీలో చేరారు. ఇక్కడికి రాకముందు నేను రాజ్యసభ వెబ్‌సైట్‌ను పరిశీలించాను. ఆ ఏడుగురు ఎంపీల పేర్లు ఇప్పుడు బీజేపీ పక్షం కింద నమోదై ఉన్నాయి. ఒక రకంగా చెప్పాలంటే రాజ్యసభ కూడా ఈ మార్పును ఆమోదించింది. గత రెండు మూడు రోజులుగా అనేక విషయాలు చర్చకు వచ్చాయి. వాటిలో రెండు విషయాలను నేను ప్రస్తావిస్తాను. కాంగ్రెస్ పార్టీ తరఫున నేను లేవనెత్తిన ఒక అత్యంత ముఖ్యమైన అంశం ఉంది. పంజాబ్ దేశానికి సరిహద్దు రాష్ట్రం. మన సరిహద్దులను గతంలో, వేర్పాటువాద శక్తులకు మద్దతునిస్తూ, అశాంతిని సృష్టించేందుకు బాహ్య శక్తులు చేసిన ప్రయత్నాలను ఈ రాష్ట్రం ప్రత్యక్షంగా చూసింది. ఇప్పుడు, మరోసారి, దేశాన్ని విభజించి పంజాబ్‌ను వేరు చేయాలని కోరుకునే అటువంటి వేర్పాటువాద శక్తులు మళ్లీ తలలెత్తడం ప్రారంభించాయి"

# వైశాఖంలో అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం? ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!

ఏటా వైశాఖ శుద్ధ దశమి నుంచి వైశాఖ బహుళ పాడ్యమి వరకు పంచాహ్నికంగా, స్మార్త ఆగమ రీతిలో, ఆపస్తంబ సూత్రం రీత్యా అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరుగుతుంది. అన్నవరంలో స్వామికి జరిగే ఈ కల్యాణోత్సవాలనే అన్నవరం సత్యదేవుని బ్రహ్మోత్సవాలు అంటారు. 2026 లో ఈ కల్యాణోత్సవాలు ఏప్రిల్ 26 నుంచి మే 02 వరకూ జరగనున్నాయి. 27 వ తేదీ సోమవారం స్వామి కల్యాణం జరగనుంది. ఈ సందర్భంగా అన్నవరం క్షేత్ర విశేషాలు, స్వామి కల్యాణోత్సవ వేడుకలు గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.



### సత్యప్రమాణాల సత్యదేవుడు

కాకినాడ జిల్లా అన్నవరంలో వెలసి అందరినీ సన్మార్గంలో నడిపించే దేవదేవుడు శ్రీ సత్యనారాయణ స్వామి. స్కంద పురాణంలో, అగ్ని పురాణంలో అన్నవరం క్షేత్ర మహత్యాన్ని గురించి వివరించి ఉంది. ఆంధ్రప్రదేశ్?లో తిరుమల తరువాత అంతటి ప్రసిద్ధి చెందిన క్షేత్రం అన్నవరం అని ఈ క్షేత్ర స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

### స్థల పురాణం

మేరుపర్వత పుత్రుడైన రత్నకుడు ఆ పరమాత్మను తన భుజాలపై మోసే భాగ్యాన్ని ప్రసాదించమని తపస్సు చేశాడు. అంతట శ్రీ మహావిష్ణువు తన భక్తుని అనుగ్రహించదలచి ఔషధాలకు నిలయమైన అంకుడు చెట్టు మొదట్లో విగ్రహ రూపంలో వెలసి భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు. అలా శ్రీహరి కోసం గిరిగా మారిన రత్నకుడు, రత్నగిరిగా మారగా అక్కడ వెలసిన శ్రీహరి సత్యనారాయణ స్వామిగా పూజలందు కుంటున్నాడు.

### ఆలయ చరిత్ర

1891లో కిర్లంపూడి జమీందారులు అన్నవరం ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. రెండస్థులతో నిర్మితమైన ఈ ఆలయం రథాకారంలో ఉండి, సూక్ష్మంగా పరిశీలిస్తే నాలుగు దిక్కుల్లో నాలుగు చక్రాలున్నట్లుగా కనిపిస్తుందని అగ్ని పురాణంలో పేర్కొని ఉంది.

### ఆలయ విశేషాలు

అన్నవరం సత్యదేవుని ఆలయంలో మహిమాన్వితమైన మహా యంత్రం, సమయాన్ని సూచించే సూర్య స్తంభం ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయి. స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తులు ముందుగా మొదటి అంతస్తులో ఉన్న స్వామి వారి పాదాలను, ఆలయ మూల స్తంభాన్ని దర్శించుకుని అనంతరం రెండో అంతస్తులో వెలసి ఉన్న సత్యదేవుని దర్శించుకుంటారు. గర్భాలయంలో ఒకే పీఠంపై సత్యనారాయణ స్వామి, అమ్మవారు, శివుడు వెలసి ఉండడం విశేషం.

### సత్య స్వరూపుడు

శ్రీమన్నారాయణుని మరో రూపమైన వీర వేంకట సత్యనారాయణ స్వామి సత్యానికి సాక్షీభూతుడు. ఈ క్షేత్రంలో వెలసిన అమ్మవారిని అనంతలక్ష్మి దేవి అంటారు. అయితే స్వామితో కలిసి జోడించి చెప్పేటప్పుడు రమా సత్యవతి, లక్ష్మి అనంత లక్ష్మి అనే వ్యావహారిక నామాలు జోడించడం విశేషం. అనంతమైన సంపదలు ప్రసాదించే తల్లి కాబట్టి ఈ అమ్మవారిని అనంతలక్ష్మి అంటారు.

### త్రిమూర్త్యాత్మకం

అన్నవరంలో వెలసిన స్వామి రూపంలో త్రిమూర్తులు నిక్షిప్తమైన ఉన్నందున ఈ స్వామి త్రిమూర్త్యాత్మకంగా భాసిల్లుతున్నాడు.

### మీసాల దేవుడు

సత్యం, నారాయణం కలిసిన సత్యనారాయణ స్వామి పరాక్రమానికి, వీరత్వానికి ప్రతీక. అందుకే ఎక్కడా లేని విధంగా అన్నవరం సత్యనారాయణ స్వామి విగ్రహానికి పెద్ద పెద్ద మీసాలు ఉంటాయి. అందుకే ఈ స్వామిని మీసాల దేవుడని కూడా అంటారు.

### కమనీయం స్వామి కల్యాణం

ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి రోజు అన్నవరంలో శ్రీ సత్యనారాయణ స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. సత్యనారాయణ స్వామివారు అనంత లక్ష్మీ సత్యవతీ దేవిని పరిణయం చేసుకునే ఈ మహోత్సవం పంపానదీ తీరంలో, రత్నగిరి క్షేత్రంలో కన్నుల పండుగగా జరుగుతుంది. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణం ప్రధాన ఘట్టం.

### కల్యాణ విశేషాలు

ఐదు రోజుల పాటు జరిగే స్వామివారి కల్యాణోత్సవాలలో భాగంగా మొదటి రోజు సాయంత్రం స్వామిని, అమ్మవారిని వధూవరులుగా అలంకరిస్తారు. అర్చకులు, పండితులు పెండ్లి కుమారుని తరఫు, పెళ్లి కుమార్తె తరఫు అంటూ రెండుగా విడిపోతారు. ఈ సందర్భంగా ఇరు వైపులవారు స్వామి, అమ్మవారి కీర్తిప్రతిష్ఠలను కీర్తిస్తూ, ఛలోక్తులతో సరస సంభాషణలతో తాంబూలాలు మార్చుకుంటారు. అనంతరం వివాహానికి ముందురోజు సాయంత్రం ఎదుర్కోలు ఉత్సవం నయనానందకరంగా సాగుతుంది.

### కల్యాణం కమనీయం

ఇక వైశాఖ శుద్ధ ఏకాదశి రోజు సాయంత్రం చల్లని వెన్నెలలో శ్రీ సత్యదేవుని కల్యాణం అనంతలక్ష్మితో మనోహరంగా సాగుతుంది. అనంతరం అరుంధతి నక్షత్ర దర్శనం, వనవిహారం ఆసక్తికరంగా సాగుతాయి. ఈ సందర్భంగా సత్యనారాయణుడు గరుడ వాహనంపై ఊరేగగా, అమ్మవారు గజ వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తారు. అలాగే రావణబ్రహ్మ వాహనం, రథోత్సవం వంటివి కూడా ఈ కల్యాణంలో ప్రధాన ఘట్టాలు.

### పెళ్లి పెద్దలు వీరే!

శ్రీ సత్యనారాయణ స్వామి వారి వివాహానికి సాక్షాత్తు సీతారాములు పెళ్లి పెద్దలుగా వ్యవహరించడం విశేషం. వివాహ వేడుకల్లో భాగంగా జరిగే ఊరేగింపు సమయంలో శ్రీ సీతారాముల్ని కూడా ఆంజనేయుని వాహనం పైన ఊరేగించడం కనుల పండుగగా సాగుతుంది.అన్నవరం సత్యనారాయణ స్వామి కల్యాణాన్ని వీక్షించిఎసీతారాముల్ని కూడా ఆంజనేయుని వాహనంా, స్వామి సమక్షంలో వివాహం చేసుకున్న, వివాహానంతరం అన్నవరం సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకున్నా వైవాహికబంధంలో సుఖసంతోషా లు వెల్లివిరుస్తాయని విశ్వాసం.మనం కూడా అన్నవరం వెళ్లి సత్యనారాయణ స్వామి కల్యాణమహోత్సవాన్ని కళ్లారా తిలకించే భాగ్యాన్ని సొంతం చేసుకుందాం.

### నమామి సత్య దేవాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది.




భారత్‌లో ఆఫ్-రోడ్ రేసింగ్?పై 'హోండా' ఫోకస్- కొత్త బైక్‌లు విడుదలయ్యే అవకాశం! ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ ు స్కూటర్ ఇండియా (ఎమీ×), భారతదేశం కోసం తన మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో కీలక మార్పును ప్రకటించింది. దీని ప్రకారం, కంపెనీ ఇకపై ఆఫ్-రోడ్ రేసింగ్‌పై మరింత దృష్టి పెట్టనుంది. తమ దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ర్యాలీయింగ్, మోటోక్రాస్, ఎండ్యూరెన్స్ రేసింగ్ రంగాలలో హోండాకు ఉన్న ప్రపంచవ్యాప్త ప్రావీణ్యానికి భారతదేశంలో ఆఫ్-రోడ్ రేసింగ్ ప్రజాదరణ పెరుగుతోందని ఎమీ× భావిస్తోంది, ఎందుకంటే ఇది అపారమైన వినోదాన్ని అందించడంతో పాటు విస్తృత ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉంటుంది. మోటార్‌స్పోర్ట్‌పై ప్రజల ఆసక్తి ర్యాలీలు, సూపర్‌క్రాస్, డర్ట్-బేస్డ్ ఫార్మాట్‌ల వైపు ఎక్కువగా మళ్లుతోందని కంపెనీ గమనించింది. తత్ఫలితంగా, తమ రేసింగ్ కార్యక్రమం ఈ మారుతున్న ధోరణిని ప్రతిబింబించేలా చూసుకోవాలని కంపెనీ కోరుకుంటోంది.ఈ మార్పులో భాగంగా, హోండా మోటార్‌సైకిల్ ఆఫ్-రోడ్ విభాగంలో తన ఉనికిని విస్తరిస్తూ, సర్క్యూట్ రేసింగ్ కార్యకలాపాలలో తన ప్రమేయాన్ని క్రమంగా తగ్గించుకుంటుంది. భారత్, విదేశాలలో వేగంగా ప్రజాదరణ పొందుతున్న ఫార్మాట్‌లలో పాల్గొనేందుకు రైడర్లకు మరిన్ని గొప్ప అవకాశాలను కల్పించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది.సుదీర్ఘ రేసింగ్ ప్రస్థానం: గత రెండు దశాబ్దాలుగా భారతదేశపు రేసింగ్ రంగంలో హోండా మోటార్‌సైకిల్ ఒక అంతర్భాగంగా కొనసాగుతోంది. ఈ సంస్థ 2008లో 'ఎశీఅఝ రాఅవ మీఝఎవ ఝఎవ'ను ప్రారంభించింది. అప్పటి నుంచి, 'ఇండియన్ నేషనల్ మోటార్‌సైకిల్ రేసింగ్ ఛాంపియన్‌షిప్' () వంటి పోటీలలో ఇది క్రమం తప్పకుండా పాల్గొంటోంది.అంతేకాకుండా, కంపెనీ రైడర్ శిక్షణలో కూడా ఇన్వెస్ట్ చేస్తోంది. దీనిలో భాగంగా చీూఖీ250= వీశీశీ3-ంజూపం పిస్తోంది. ఆఫ్-రోడ్ రైడింగ్‌పై తిరిగి దృష్టి సారించడంతో మోటోక్రాస్, ర్యాలీ రేసింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాట్లలో రైడర్ల కోసం మరిన్ని ప్రవేశ మార్గాలను సృష్టించాలని కంపెనీ ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకుంది.

మోటార్‌సైకిళ్లకు ప్రయోజనాలు: మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో ఈ మార్పు భవిష్యత్ ఉత్పత్తులపై కూడా ప్రభావం చూపవచ్చు. హోండా మోటార్‌సైకిల్ ఇండియా మెరుగైన అడ్వెంచర్, ఆఫ్-రోడ్ సామర్థ్యాలు కలిగిన మరిన్ని మోటార్‌సైకిళ్లను తన ఉత్పత్తి శ్రేణిలో చేర్చాలని యోచిస్తోంది. విభిన్న భూభాగాలపై రైడింగ్ పట్ల వినియోగదారుల ఆసక్తి క్రమంగా పెరుగుతోంది, ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!

'ఏకాగ్రత, జ్ఞాపకశక్తి' తగ్గిపోతోందా – ఈ పనులతో మీ బ్రెయిన్ షార్ప్‌గా పనిచేస్తుందట!



జ్ఞాపకాలు పదేపదే గుర్తుకొస్తూ మనల్ని ఉక్కిరిబిక్కిరి చేసే అరుదైన ఆస్తులు. జ్ఞాపకశక్తిని కలిగి ఉండటం ఓ అరుదైన వరం. అదే లేకుంటే మన జీవితానికి ఎలాంటి విలువ లేదు. వ్యక్తి సామాజిక, భావోద్వేగ స్పందనల్లో, అర్థవంతమై పనితీరుల్లో జ్ఞాపకశక్తి కీలక పాత్ర పోషిస్తుంది. మరి ఇంతటి శక్తి సాధనం మన బ్రెయిన్?లో ఎలా పనిచేస్తుంది? ఎప్పుడో జరిగిన సంఘటనల్ని సైతం ఇప్పటికీ ఎలా గుర్తుంచుకుంటుంది? లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!జ్ఞాపకాలు 3 రకాలు :సెన్సువల్ మెమొరీ : దీన్నే ఇంద్రియ జ్ఞానం లేదా షార్ట్ టర్మ్ మెమొరీ అని కూడా అనొచ్చు. కొన్ని మిల్లీసెకన్లు మాత్రం ఇది ఉంటుంది. వాసన, శబ్దాలు, దృశ్యాలు లాంటి వాటిని అర్థం చేసుకునేంత సేపు మాత్రమే ఈ జ్ఞాపకం పనిచేస్తుంది. కళ్లు, ముక్కు, నాలుక, చెవులు, చర్మం నుంచి వచ్చే సమాచారాన్ని మెదడులోని ఐదు ఇంద్రియా జ్ఞాన ప్రాంతాలు ప్రాసెస్ చేయడానికి ఇది ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.వర్కింగ్ మెమొరీ : మెదడులోని సమాచారాన్ని కొద్ది సేపు మాత్రమే తాత్కాలికంగా గుర్తుంచుకుని, దాన్ని ఉపయోగించడానికి సహాయపడే మానసిక వ్యవస్థ ఇది. ఎలాగంటే, ఓ వ్యక్తి చెప్పిన మొబైల్ నంబరు లేదా చిరుమానాను రాసే వరకు గుర్తుంచుకుంటంది. ఇది బలహీనంగా ఉంటే చదవడం, నేర్చుకోవడం, దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బందులు రావొచ్చని నిపుణులు చెబుతున్నారు.లాంగ్ టర్మ్ మెమొరీ : జీవితంలో చోటు చేసుకున్న సంఘటనలు, అలవాట్లు, నైపుణ్యాలు, సమాచారం, అనుభవాలు, వాస్తవాలు, భావోద్వేగ అనుబంధాలు లాంటి వాటిని బ్రెయిన్?లో సుదీర్ఘకాలం నిక్షిప్తం చేసే సామర్థ్యం దీనిది. అపరిమితమైన సమాచారాన్ని ఇది భద్రపరుస్తుందంటున్నారు నిపుణులు. జ్ఞాపకాల్ని స్టోరేజ్ చేయడం, అవసరమైనప్పుడు రీకాల్ చేసుకోవడం దీని విధులని పేర్కొంటున్నారు.మీ పిల్లల్లో ఈ లక్షణాలు ఉన్నాయా? – అయితే పోషకాహార లోపం ఉన్నట్టేనట!వర్కింగ్ మెమొరీ పరిమితం : మనం ఎంత సమర్థంగా చదవగలం, గుర్తుంచు కోగలం అన్న దానిని వర్కింగ్ మెమొరీ నిర్ధారిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మన అలవాట్లను మార్చుకోవడం, కొన్ని రకాల సులభతర పద్ధతుల్ని అలవరచుకోవడం ద్వారా వర్కింగ్, దీర్ఘకాల జ్ఞాపకాల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని అంటున్నారు.ఫోన్లకు దూరంగా జరగండి : స్మార్ట్?ఫోన్లు మీ వర్కింగ్ మెమొరీ సామర్థ్యాన్ని తగ్గిస్తాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ముఖ్యంగా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తున్నప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందట. చివరికి ఫోన్ మీకు దగ్గరలో ఉన్నా, సైలెంట్ మోడ్?లో పెట్టినా, జ్ఞాపకశక్తిని అందుకునే సామర్థ్యాన్ని హరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, మనకు తెలియకుండానే మెదడు స్మార్ట్?ఫోన్లు వైపు లాగుతుంటుంది. కనీసం నోటిఫికేషన్లు అయినా చూద్దామనే భావన మనసులో కలుగుతూ ఉంటుంది. కాబట్టి, ఒక అంశంపై దృష్టి సారించాలనుకున్నప్పుడు ఫోన్?ను దగ్గరలో లేకుండా చూసుకోవాలి.మెదడుతో పరుగులు వద్దు : చదువు, ఉద్యోగం, ఉద్వేగాల ఒత్తిడి మన బ్రెయిన్?లోని జ్ఞాపకశక్తి జాగాను చాలా వరకు కబ్జా చేస్తాయి. ఏ విషయంలోనైనా మీరు ఆందోళన చెందుతున్నా, పరుగులు తీసే ఆలోచనలతో పక్కదోవ పడుతున్నా, వర్కింగ్ మెమొరీని చాలా వరకు ఖర్చు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మెదడు ఆలోచనల్ని అదుపులో పెట్టుకోవడం, సేదతీరడం లాంటి సాధనాల ద్వారా క్రియాశీలక జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చని, ఒత్తిడిని తగ్గించుకోవచ్చంటున్నారు. యోగా, ధ్యానం, బ్రీతింగ్ టెక్నిక్?లు దీనికి సహాయపడతాయట. ముక్కు ద్వారా లోతైనా శ్వాస తీసుకొని, కొద్ది సేపు ఆపి, నోటి ద్వారా నెమ్మదిగా గాలి వదలడం లాంటి సాధనాలు చేయొచ్చు. ఇలా 5 నిమిషాల పాటు పునరావృతం చేసినట్లయితే నాడీ వ్యవస్థపై ఒత్తిడి తగ్గి, అభ్యసన అవకాశాలు మెరుగుపడతాయని పలు అధ్యయనాల్లో తేలింది.

చంకింగ్?ను (విభజన) పాటించండి : పెద్ద సమాచారం లేదా డేటాను చిన్నచిన్న అర్థవంతమైన ముక్కలుగా విభజించి సులభంగా గుర్తు పెట్టుకునే, ప్రాసెస్ చేసే ప్రక్రియను అలవాటు చేసుకోమంటున్నారు నిపుణులు. ఎలాగంటే, కొన్ని ఫోన్ నంబర్లు లేదా జాబితాలు/పదాల్ని గుర్తు పెట్టుకోవాలనుకోండి. వాటిని చిన్న చిన్న ముక్కలుగా విడగొట్టి గ్రూపులుగా మెదడులో భద్రపరచుకుంటే, వాటిని జ్ఞప్తికి తెచ్చుకోవడం ఈజీ అవుతుంది. ఈ క్రమంలో స్టేజీ ఎక్కి ఒక ప్రజంటేషన్ ఇవ్వాలన్నా ఇదే పద్ధతిని పాటిస్తే, మీరు చెప్పే ముఖ్యమైన పాయింట్లు వినే వారికి చక్కగా అర్థమవుతాయి. అర్థవంతమైన సమాచారాన్ని ఒక క్రమ పద్ధతిలో విభజించే విధానాన్ని అలవరచుకోవడం ఇక్కడ చాలా కీలకం. దీనివల్ల బ్రెయిన్?పై భారం తగ్గి సునాయసంగా జ్ఞాపకం చేసుకోగలుగుతామట.తిరిగి పొందడం అలవరుచుకోండి : ఒక విషయాన్ని నేర్చుకున్న తర్వాత దాన్ని ఎంత త్వరగా మరిచిపోతామో 19వ శతాబ్దంలో జర్మనీ మానసిక శాస్త్రవేత్త హెర్మన్ ఎబింగాస్ (ఆధారాలతో రుజువు చేశారు. మనం నేర్చుకున్న విషయాల్లో కొన్నింటిని కనీసం 30 నిముషాల్లోపే, దాదాపు సగభాగం వరకు మరిచిపోతామని ఆయన శాస్త్రీయంగా నిరూపించారు. మిగిలిన వాటిని మరుసటి రోజుకు మరిచిపోతామని పేర్కొన్నారు. స్వల్ప సమయంలో ఎక్కువ విషయాన్ని నేర్చుకోవాలనుకున్నప్పుడు ఒకసారి విన్న, చూసిన, నేర్చుకున్న దానిని తిరిగి పొందడం ద్వారా సాధన చేయాలన్నారు. నోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి బదులుగా వాటిని పక్కనబెట్టి, ముఖ్యమైన భావనల్ని మననం చేసుకోవడానికి ప్రయత్నించాలంటున్నారు నిపుణులు. నోట్స్ చూడకుండా, మీరు ఒక విషయాన్ని వేరొకరికి బోధిస్తున్నట్లుగా, చురుకుగా బిగ్గరగా అంటూ ఉండమని సూచిస్తున్నారుమధ్యలో విరామం తీసుకోండి : ఒకేసారి మొత్తం చదవకండి. విషయాన్ని దీర్ఘకాలికంగా గుర్తుంచుకోవడం కోసం, మధ్యనోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి మధ్యలో విరామం తీసుకుంటూ రివిజన్ చేయండి. దీనివల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. కొత్త విషయాన్ని నేర్చుకున్న 2 రోజులు, 7 రోజులు, చివరగా 30 రోజుల తర్వాత రివిజన్ చేయండి. ఈ రోజు, రేపు, ఎల్లుండి చదివి, 7వ రోజున ఆ విషయం గుర్తుందో లేదా తనిఖీ చేయడానికి పేపర్ లేదా కంప్యూటర్?పై రాయండి.సరిగా నిద్రపోండి : గాఢ నిద్రలో జ్ఞాపకాలు స్థిరపడతాయంటున్నారు నిపుణులు. క్రమబద్ధమైన నిద్రవేళలు జ్ఞాపక శక్తి పెరుగుదలకు దోహదపడతాయని సూచిస్తున్నారు.వ్యాయామం : ఏరోబిక్ వ్యాయామం మెదడుకు రక్త ప్రసరణను పెంచి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని పేర్కొంటున్నారు.జ్ఞాపకం అనేది కేవలం మేధస్సుకు సంబంధించిన విషయం ఒక్కటే కాదని, అది వ్యూహానికి సంబంధించిందని తెలియజేస్తున్నారు. మన జీవన విధానంలో, చదువులో, పనిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే జ్ఞాపక శక్తిని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చునని సలహా ఇస్తున్నారు.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# మొటిమలు, నల్ల మచ్చలకు "తులసి" – నిపుణులు ఏం చెప్తున్నారంటే!



:మచ్చలేని సౌందర్యాన్ని సొంతం చేసుకోవడానికి మగువలు విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు. ఇందుకు మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులే కాదు, సహజసిద్ధమైన కూడా ఉపయో గపడతా యంటున్నారు నిపుణులు. మన ఇంటి ఆవరణలో ఉండే తులసి ఆకులు కూడా ఇదే కోవకు చెందుతాయని చెబుతున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం! మొటిమలు : ఆరోగ్యానికి తులసి చేసే మేలు అంతాఇంతా కాదు. సౌందర్య పోషణలోనూ కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో యుక్తవయసులో మగువలను ఎక్కువగా వేధించే చర్మ సమస్యల్లో మొటిమలు ఒకటి. ఈ సమస్యకు పరిష్కారంగా తులసి ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు. దీని కోసం 10 నుంచి 12 తులసి ఆకులు, మూడు లేదా నాలుగు వేపాకులు, చెంచా గంధం పొడి, నాలుగైదు చెంచాల గులాబీ నీరు కలిపి మెత్తగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్?లాగా రాసుకోవాలి. 20 నుంచి 30 నిమిషాల వరకు ఆరనిచ్చి, ఆ తరవాత చల్లని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. తద్వారా, చర్మగ్రంథుల లోపలికి చొచ్చుకుని పోయి శుభ్రం చేస్తుంది. ఫలితంగా, మొటిమలూ, వాటి తాలుకూ మచ్చలు తగ్గుతాయట.

గంజి నీళ్లను పారబోస్తున్నారా? – ఇలా ఉపయోగిస్తే ఎన్నో ప్రయోజనాలట!

కాంతిమంతంగా : మెత్తగా చేసిన తులసి ఆకుల గుజ్జులో పావు చెంచా పాలపొడి, నీళ్లు కలుపుకోవాలంటున్నారు నిపుణులు. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకి పూతలా రాసుకోవాలట. 15-20 నిమిషాలయ్యాక చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తుంటే చర్మం కాంతిమంతంగా కనిపిస్తుంది. తులసి బ్లాక్?హెడ్స్, నల్ల మచ్చలు, ముడతలు, చర్మ సమస్యలను తగ్గిస్తుందనిచర్మం తేజోవంతంగా : గుప్పెడు తులసి ఆకుల్ని మెత్తగా చేసుకొని, దానికి కాస్త టొమాటో గుజ్జు, చెంచా తేనె చేర్చి ముఖానికి రాసుకోవాలి. రోజూ ఉదయాన్నే ఈ మిశ్రమం రాసుకోవడం వల్ల ముఖంపై పేరుకునే జిడ్డు నియంత్రణలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, చర్మం తేజోమంతంగా కనిపిస్తుందంటున్నారు.టోనర్‌గా : తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్?గా కూడా వాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు, ముఖం కాంతివంతంగా మారుతుందని చెబుతున్నారు.

నల్ల మచ్చలుంటే : ముఖంపై నల్లమచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుందంటున్నారు నిపుణులు. తులసి ఆకుల రసానికి కొంచెం నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలట. 30 నిమిషాల తర్వాత చల్లని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా మారుతుంది.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## జర్నలిస్టుల ఇంటి స్థలాలు కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు



**పుంగనూరు ఏప్రిల్ 27 :** జర్నలిస్టులకు ఇచ్చిన ఇంటి స్థలాలను కబ్జా చేస్తే సహించమని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. పుంగనూరు పట్టణంలో ధోబి ఘాట్ వద్ద జర్నలిస్టులకు ఇంటి స్థల ప్లాట్లు ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విలేకర్ల కోట కింద రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయంతో మేలుపట్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వేనెంబర్97/4 లో లేఅవుట్ వేసి పదిమంది విలేకర్లకు 2000 సంవత్సరంలో పట్టాలను అందజేశారు. అప్పటి నుండి ఇంటి స్థలాలు వారి స్వాధీన అనుభవం లోని ఉన్నాయన్నారు. కొంతమంది వ్యక్తులు విలేకరుల ఇచ్చిన ఇండ్ల పట్టాల స్థలాలను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని పట్టా నెంబర్ల ప్రకారం ఉన్న స్థలాలను వారికి చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరింద్ర నాథ్ శర్మ, రామాంజనేయులు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా....చింతలపూడి లో వాహన దారులకు పెట్రోల్ కొడుతున్న ఏమ్. ఎల్. ఏ.



**చింతలపూడి, ఏప్రిల్ 27.** చింతలపూడి లో పెట్రోల్ బంక్ ల్లో నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యం. ఇండియన్ ఆయిల్, భారత్, హెచ్.పి బంకుల్లో పెట్రోల్ నిల్వలు వున్నా వాహనాదరులకు పెట్రోల్ కొట్టకుండా చుక్కలు చూపిస్తున్న వైనం.జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పిర్యాదు చేసిన వాహన దారులు.రెవెన్యూ, ఏమ్. ఎల్. ఏ. రోషన్ కుమార్ రాకతో వాహనాదరులకు పెట్రోల్ కొడుతున్నవైనం

### ఏలూరు జిల్లా చాట్రాయి పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ అనారోగ్య కారణాల వలన వి మాధవ రెడ్డి 02.04.2026 వ తేదీ నాడు చనిపోయిన నేపథ్యంలో ఎస్పీ ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల జిల్లా ఎస్పీ దివంగత వి మాధవ రెడ్డి బార్య సుజాత కు ఫ్లాగ్ ఫండ్ ద్వారా 25 వేల రూపాయలు చెక్కును మరియు విడో ఫండ్ ద్వారా 50,000 రూ. ల చెక్కులను అందించారు.



**చాట్రాయి, ఏప్రిల్ 27.** ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దివంగత వి మాధవ రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్ లకు ఎనలేని సేవలను చేసినట్లు వారి సేవలు ఎప్పటికీ మర్చిపోలేనటువంటిదని వారి మరణం పోలీస్ డిపార్ట్మెంట్ నాకు తీరని లోటు అని వారికి ప్రభుత్వం వారి దగ్గర నుంచి రావలసిన రాయితీలను త్వరగా అందించుట కొరకు జిల్లా ఎస్పీ తన వంతు కృషి చేస్తానని అలాగే వారి కుటుంబ సభ్యులలో అర్హులైనటు వంటి వారికి కారుణ్య నియమకానికి సిఫా ర్సులు చేస్తానని వారి కుటుంబానికి ఏదైనా అవసరం ఏర్పడిన యెడల జిల్లా ఎస్పీ ని స్వయంగా కలవచ్చని హామీ ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటుగా పోలీస్ ప్రధాన కార్యాలయము బి సెక్షన్ సూపరింటెండెంట్ పి. నాగేశ్వర రావు మరియు పోలీస్ ప్రధాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.


## సంఘమిత్రలకు మొబైల్ ఫోన్ల పంపిణి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.





**శ్రీకాళహస్తిఏప్రిల్ 27.**పట్టణంలోని పురపాలక శాఖ కార్యాలయంలో సంఘమిత్రలకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిపాల్గొని 200 మంది సంఘమిత్రలకు మొబైల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శక్తి ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో కీలకమని, ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, టిడిపి నాయకులు నాగరాజు నాయుడు, గాదిపాకుల గోపి, ఖాదర్ భాషా, బషీర్, మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, బుజ్జి, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మరియు మాజీ నెడ్ కాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు





**ఎన్టీఆర్ డిస్ట్రిక్ ఏప్రిల్ 27** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మరియు మాజీ నెడ్ కాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్ కి జన్మదిన వేడుకలు ఘనంగా వారి స్వగృహంలో గ్రహించారు కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ వైసీపీ సీనియర్ నాయకులు ఓట్టేం మనోహర్ తన కార్యకర్తలతో నాయకులతో వేల్పుల రవికుమార్ గృహము వద్దకు వచ్చి సాలువాతో కప్పి పూలదండలతో ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా తెలియపరిచినారుఈ సందర్భంగా ఓట్టేం మనోహర్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ వేల్పుల రవికుమార్ గ్రామంలోని కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండే తన భార్య వేల్పుల పద్మ కుమారి సర్పంచిగా వేల్పుల రవికుమారాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మరియు మాజీ నెడ్ కాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్ గ్రామంలోని కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండి వెంటనే వారి సమస్యలను పరిష్కరించు గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారు ఆయన చేసిన కృషి ఫలితాలే ఈరోజు కార్యకర్తలు అభిమానులు ఆయన వెన్ను అంటూ ఉంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయటానికి శాలువాలతో పుష్పగుచ్ఛములతో స్వీట్ బాక్స్ లతో వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియపరచున్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు యూత్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బీజేపీ గుప్పిట్లోకి మల్లారెడ్డి ఫ్యామిలీ..?

### ఐదు సీట్లు కావాలంటూ మంతనాలు...

రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటీవల తన కొడుకు, కోడలితో కలిసి ప్రధాని నరేంద్రమోడీని కలవడం, ఆ తర్వాత మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి నేరుగా బీజేపీ ఆఫీసుకు వెళ్లడం రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.ఈ నేపథ్యంలో మల్లారెడ్డి కుటుంబం బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నదనే చర్చ జరుగుతున్నది. కమలం పార్టీ కీలక నేతల సహకారంతో మల్లారెడ్డి బీజేపీతో టచ్‌లో ఉన్నారని, అగ్రనాయకత్వం సైతం ఆయన చేరికపై సానుకూలంగా ఉందని ఆ పార్టీ నేతలు అంతర్గతంగా చెబుతున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఫ్యామిలీ కమలదళంలో ఒకరిగా ఉంటారని పేర్కొంటున్నారు. ఈ ప్రచారాన్ని మల్లారెడ్డి, ఆయన కుటుంబసభ్యులు ఖండిస్తున్నారు.

ఊహాగానాలకు బలం..

ఏఐకు సంబంధించి విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమానికి ఆహ్వానించేందుకు మల్లారెడ్డి.. తన కొడుకు, కోడలితో ఇటీవల ప్రధాని మోడీని కలిశారు. దీనిపై ప్రధాని సైతం సానుకూలంగా స్పందించినట్టు తెలిసింది. ఆ తర్వాత ప్రీతిరెడ్డి ఒక అడుగు ముందుకేసి నేరుగా బీజేపీ స్టేట్ ఆఫీసుకు వెళ్లారు. అక్కడ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) చంద్ర శేఖర్ తివారీని కలిసి ఆయనను సైతం కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు ప్రధాని అపాయింట్‌మెంట్ దొరకడం, ఆ తర్వాత కోడలు బీజేపీ ఆఫీసుకు వెళ్లడం వెనక చాలా మతలబు ఉందని కమలం పార్టీ నేతలే చెబుతున్నారు. ఏదైనా కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని ఆహ్వానిస్తారని, కానీ మల్లారెడ్డి కోడలు ఏకంగా ఒక పార్టీ కీలక నాయకుడిని ఆ పార్టీ ఆఫీసుకు వెళ్లి ఆహ్వానించారంటే.. ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నారని, అదే సమయంలో బీజేపీలో చేరుతారనే ఊహాగానాలకు బలం చేకూరినట్లయింది.

ఐదు టికెట్లు.. భారీ ఆఫర్!

మల్లారెడ్డి తన ఫ్యామిలీతో కలిసి బీజేపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారని కమలనాథులు చర్చించుకుంటున్నారు. కోడలు ప్రీతిరెడ్డికి మల్కాజిగిరి ఎంపీ సీట్, తనకు, అల్లుడు, కొడుకుకు అసెంబ్లీ సీట్లు.. మొత్తంగా ఐదు టికెట్లు ఇవ్వాలని మల్లారెడ్డి ప్రతిపాదన పెట్టినట్టు బీజేపీ నేతలు చెబుతున్నారు. అలా ఇస్తే మల్కాజిగిరి ఎంపీతో పాటుగా ఆ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల ఖర్చు తానే భరిస్తానని మల్లారెడ్డి కమలం నేతలకు ఆఫర్ ఇచ్చినట్లు తెలిసింది. దీంతో కమలనాథుల నుంచి ఆయనకు కొంత సానుకూల స్పందన వచ్చినట్టు చర్చ జరుగుతున్నది. దీనిలో భాగంగానే ప్రీతిరెడ్డి బీజేపీ కార్యాలయానికి ధైర్యంగా వెళ్లారని, ఆ తర్వాత సమర్థించుకున్నారని చెబుతున్నారు. విద్యాసంస్థలు, వ్యాపారాలు ఉన్న వారు, ఒక రాజకీయ పార్టీలో ప్రజాప్రతినిధులుగా ఉన్న వారు మరొక పార్టీ కార్యాలయానికి వెళ్లడం అంత ఆషామాషీ వ్యవహారం కాదనే చర్చ జరుగుతున్నది.

కాంగ్రెస్ రిజెక్ట్ చేయడంతో..

మల్లారెడ్డి కుటుంబం ప్రస్తుతం బీఆర్ఎస్‌లోనే ఉన్నా... వారి మనసంతా కాంగ్రెస్, బీజేపీలో ఉందనే ప్రచారం జరుగుతున్నది. కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సుముఖంగా లేకపోవడంతో.. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కలిసి, పార్టీలో చేరేందుకు, టికెట్లు సంపాదించేందుకు మల్లారెడ్డి ప్రయత్నించి విఫలమయ్యారని టాక్. రేవంత్ రెడ్డి ఉన్నంత వరకు కాంగ్రెస్‌లో ఎంట్రీ కష్టమని భావించి.. బీజేపీలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. అంతేకాకుండా ఐటీ, ఈడీ సంస్థల రెయిడ్స్ నుంచి తమ విద్యాసంస్థలను కాపాడుకోవడంతోపాటు దేశవ్యాప్తంగా విస్తరించేందుకు బీజేపీ మద్దతు అవసరమని ఒక అంచనాకు వచ్చిన ఆయన.. ఆ పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చర్చ జరుగుతున్నది.

ఈటలకు చెక్ పెట్టడానికేనా?

అన్ని రకాలుగా లెక్కలు వేసుకున్నాకనే బీజేపీ నేతలు మల్లారెడ్డి కుటుంబానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు చర్చ జరుగుతున్నది. పార్టీ ఖర్చులు భరించడం, గెలవగలిగే సత్తా, సామాజిక కోణాలు ఉన్న నేత కావడంతో ఆయన పట్ల సానుకూలంగా ఉన్నట్టు సమాచారం. మల్కాజిగిరి ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్‌కు చెక్ పెట్టేందుకు ఆర్థికంగా, రాజకీయంగా బలమైన మరొక నేత కోసం.. బీజేపీలోని ఈటల వ్యతిరేకవర్గం మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డిని ఎంపీ టికెట్ కోసం ప్రతిపాదిస్తున్నట్లు టాక్. దీంతో ఒకే దెబ్బకు రెండు పిట్టలు అనే రీతిలో బీజేపీలో రాజకీయాలు సాగుతున్నాయని చర్చ జరుగుతున్నది.

మెడికల్ కాలేజీల విస్తరణ కోసమేనా!

ఇప్పటికే పలు రాష్ట్రాల్లో విద్యాసంస్థలను స్థాపించిన మల్లారెడ్డి.. వచ్చే విద్యాసంవత్సరం నుంచి దేశ వ్యాప్తంగా ఒకే సారి 18 మెడికల్ కాలేజీలను ప్రారంభించాలని నిర్ణయించారు. వీటి కోసం దరఖాస్తు కూడా చేసుకున్నారని తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి, విశాఖపట్నం, నూజివిడుతోపాటు ఉత్తర భారతదేశంలోని లక్నో, మధ్యప్రదేశ్‌లోని భోపాల్, ఇండోర్, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, నోయిడా, ఢిల్లీ సహా మొత్తం 18 ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే తెలంగాణలో పెద్ద విద్యాసామ్రాజ్యాన్ని మల్లారెడ్డి ఏర్పాటు చేసుకున్నారు. మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్, డిమ్డ్ యూనివర్సిటీ, కేజీ నుంచి పీజీ వరకు అన్ని రకాల విద్యాసంస్థలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తన విద్యా సామ్రాజ్యాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. అయితే దీనికి బీజేపీ మద్దతు అవసరమని భావించి ఆ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు చర్చ జరుగుతున్నది.

# పేదల పిల్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా



**ఎన్టీఆర్ డిస్ట్రిక్ ఏప్రిల్ 27**జగ్గయ్యపేట పట్టణం,కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు, ఫించన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జగ్గయ్యపేట పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున అర్హులైన పేద ప్రజలు తరలివచ్చి సోమవారం దర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న పేదలకు 3 సెంట్లు స్థలాలు, గ్రామీణ ప్రాంత ప్రజలు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు దాటిన మౌలిక సదుపాయా లు కల్పించటంలో పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక మంది పేద ప్రజలు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేక పలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనం తరం తాసిల్దార్ కార్యాలయ సిబ్బందికి ఇళ్ల స్థలాల దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, షేక్ గౌస్ మియా, ఎస్ ప్రణయ్ తేజ, ఎస్ రామనాథం, షేక్ మీరా సాహెబ్, ఎలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము,

### రెండవ రోజు అంకురార్పణ, ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్టాపనది కార్యక్రమములు





**ఎన్టీఆర్ డిస్ట్రిక్ ఏప్రిల్ 27**జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానముకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగిన వేదాద్రి, రావిరాల, బండిపాలెం గ్రామములోని కౌలు భూములు '28' బిట్లుకు గాను మొత్తం య.160.77 సెంట్లుకు 2026-27 నుండి 2028-29 వరకు అనగా 3 సంవత్సరముల కాలపరిమితికి ది.27-04-2026 సోమవారం ఉదయం గం. 11.00 ల నుండి శ్రీ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందుకంచర్ల సురేష్ , కార్యనిర్వహ ణాధికారి, శ్రీ బ్రహ్మచారి బావాజీ మఠం, విజయవాడ వారి పర్యవేక్షణలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు సమక్షంలో సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాటలు నిర్వహించగా '19' బిట్లుకు గాను మొత్తము య. 117.64 సెంట్లుకు కౌలు రైతులు వేలము పాటలో పాల్గొని రు. 9,70,000/- (అక్షరాల తొమ్మిది లక్షల డెబ్బది వేల రూపాయిలు మాత్రమే) లకు హెచ్చుపాటలు పాడినారు. ఈ '19' బిట్లుకు గత సంవత్సరము కన్నా రు. 1,34,500/- లు పెరిగినది. మిగిలిన '9' బిట్లుకు వేలము పాటలో పాల్గొనుటకు ఎవరు ముందుకు రాని కారణంగా కౌలు వేలము పాటలు వాయిదా వేయడమైనది. అదేవిధముగా శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవములలో భాగంగా వైశాఖ శుద్ధ ఏకాదశి సోమవారం ది.27-04-2026 రెండవ రోజు రాత్రి గం.9.30 లకు అంకురార్పణ, ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్టాపనది కార్యక్రమములు నిర్వహించబడునని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు మరియు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నేనున్నాను అంటూ భరోసా ఇస్తున్న వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వి లక్ష్మీపతి రెడ్డి

### ఉచితంగా వేసవి సెలవుల హోంవర్క్ వర్క్ షీట్స్ ను పంపిణీ చేసిన సొసైటీ అధ్యక్షులు వి లక్ష్మీపతి రెడ్డి



**రేణిగుంట ఏప్రిల్ 27** రేణిగుంట మండలం విప్పమాన పట్టాడ గ్రామపంచాయతీ నందు ఉన్నటువంటి మోడ్రన్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వి లక్ష్మీపతి రెడ్డి వేసవి సెలవులలో ప్రభుత్వ బడిలో చదువుతున్నటువంటి బడి పిల్లలకు ప్రభుత్వం ఆదేశించినటువంటి వర్క్ షీట్లలో కలర్ జిరాక్స్ తో ప్రింట్ చేసి ఉచితంగా పంపిణీ చేశారు. వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేస్ సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ మా గ్రామపంచాయతీ నందు ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు సంబంధించినటువంటి ప్రతి విద్యార్థికి ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రభుత్వం ఆదేశించినటువంటి వేసవి సెలవులకు సంబంధించినటువంటి వేసవి సెలవులకు సంబంధించిన వర్క్ షీట్స్ ను మా ఆర్గనైజేషన్ ద్వారా వాటిని కలర్ జిరాక్స్ చేయించి ప్రతి విద్యార్థికి ఉచితంగా అందించడం జరిగినది. ఎందుచేత అనగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు దాదాపుగా అందరూ మధ్యతరగతి కుటుంబం మరియు వెనుకబడిన తరగతులకు సంబంధించిన విద్యార్థులు ఉంటారు కావున వారు వాటిని జిరాక్స్ చేసుకొనుటకు సుమారుగా వంద రూపాయల వరకు ధనము ఖర్చు అవుతుంది కావున వారు చేసుకుని స్తోమత వారికి ఉన్నదో లేదో తెలియదు కావున మా యొక్క వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా వారికి ఈ వేసవి సెలవులకు సంబంధించినటువంటి హోంవర్క్ వర్క్ షీట్లను ఉచితంగా పంపిణీ చేశామని తెలియజేశారు. ఈరోజు ఈ కార్యక్రమం వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ యొక్క ఆధ్వర్యంలో విప్పమాని పట్టడ గ్రామపంచాయతీ నందు గల వేమాపురం సంజీవరెడ్డి కాలనీ యందు ఉన్నటువంటి గ్రామ పంచాయతీ పరిపాలన భవనం నందు నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు పాల్గొని ఈ యొక్క వర్క్ షీట్లను తీసుకోవడం జరిగినది. అదేవిధంగా కొంతమంది వేసవి సెలవులకు ఊరికి వెళ్ళిన కారణం చేత వారి యొక్క తల్లిదండ్రులు తర్వాత వచ్చి తీసుకోవడం కూడా జరిగినదని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మరియు విప్పమని పట్టాడ గ్రామపంచాయతీకి సంబంధించినటువంటి మోడరన్ ప్రైమరీ స్కూల్ యొక్క విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

# పాస్టర్ ఆనంద్ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం రద్దు.. సుప్రీం కోర్టు తీర్పుతో, కీలక అప్డేట్

**అమరావతి :** ఇటీవల సుప్రీం కోర్టు మత మార్పిడి అంశంపై కీలక తీర్పు వెల్లడించిన సగతి తెలిసిందే. బాపట్ల జిల్లాకు సంబంధించి కేసులో.. మతం మారిన వారికి ఎస్సీ హోదా పొందలేరని కోర్టు తెలిపింది. ఈ క్రమంలో బాపట్ల పాస్టర్ ఎస్సీ హోదా, సర్టిపికెట్ రద్దు అంశం తెరపైకి వచ్చింది. తాజాగా పాస్టర్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేయాలని రామిరెడ్డి హైకోర్టును ఆశ్రయి ంచారు.. అలాగే మరికొన్ని అప్డేట్స్ కూడా ఉన్నాయి.సుప్రీం కోర్టు మతమార్పిడి తర్వాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. గత నెలలో బాపట్ల జిల్లాకు సంబంధించిన ఓ చర్చి, పాస్టర్‌కు సంబంధించిన కేసులో కీలక ఉత్తర్వులు ఇచ్చింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని తేల్చి చెప్పింది. గత నెల (మార్చి 24 2026) 24న తీర్పు ఇవ్వగా ఈ తీర్పుపై పాస్టర్ సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు తగిన విధంగా బాపట్లకు చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దుకు సంబంధించి కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం.ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థిం చడంతో.. బాపట్ల జిల్లా రెవెన్యూ విభాగం పాస్టర్ ఆనంద్ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు అంశంపై ఈ నెల 16న తొలిసారి విచారణ చేసినట్లు తెలుస్తోంది. ఈ విచారణకు పాస్టర్ ఆనంద్ హాజరుకాలేదు.. పిటిషనర్ రామిరెడ్డి మాత్రం హాజరైనట్లు సమాచారం. స్థానిక తహసీల్దార్, బాపట్ల ఆర్డీవోలు విచారణలో పాల్గొన్నారని చెబుతున్నారు. ఈ సర్టిఫికెట్‌కు సంబంధించిన అంశంప మరో రెండుసార్లు విచారణ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఎస్సీ హోదా రద్దుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అయితే పాస్టర్ చింతాడ ఆనంద్ గత నెలలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం.



అంతేకాదు ఇటీవల పాస్టర్ ఆనంద్ ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేయాలని లీగల్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ బాపట్ల జిల్లా కలెక్టర్, ఏపీ సీఎస్‌కు లేఖ రాసినట్లు తెలిపింది. పాస్టర్‌కు జారీ చేసిన ఎస్సీ ధృవీకరణ పత్రాన్ని తక్షణమే రద్దు చేయాలని.. అక్రమంగా ఎస్సీ/ఎస్టీ కేసు పెట్టి పొందిన నష్టపరిహారాన్ని తిరిగి రాబట్టాలని డిమాండ్ చేశారు. గతంలో పాస్టర్‌కు ఎస్సీ ధృవీకరణ పత్రం జారీ చేసిన తహశీల్దార్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు లీగల్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఓ ట్వీట్ చేసింది.

అంతేకాదు ఈ కేసుకు సంబంధించి పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని అక్కల రామిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అలాగే తనపై నమోదైన కేసులో నిబంధనలు ఉల్లంఘించిన అప్పటి తహసీల్దార్, ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టర్, డీఎస్పీ, ఎస్సైలపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 24న హైకోర్టు ఈ పిటిషన్‌పై విచారణ చేయగా.. పాస్టర్ ఆనంద్ ఎస్సీ హోదా రద్దుపై తీసుకున్న చర్యలేమిటో వివరించాలని హైకోర్టు బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారులను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై విచారణ జూన్ 16కు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో పాస్టర్ల ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల ఆశ్రయించారు.

# వైఎస్ జగన్ రెడ్డి రికార్డులు ఎవరూ బ్రేక్ చేయలేరు.. మంత్రి వ్యంగ్యాస్త్రాలు..



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలు చూసి మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ మండిపడ్డారు. వైసీపీ పాలనలో ఐదేళ్లపాటు డార్క్ రూమ్ పాలన చేసిన జగన్.. గొప్ప క్రెడిట్ సాధి ంచారని అన్నారు. జగన్ క్రెడిట్లను ఏపీ ప్రజలు తట్టుకోలేక అసెంబ్లీ ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పినా జగన్ మాత్రం విష ప్రచారాలు ఆపట్లేదని మంత్రి వాసంశెట్టి ఆగ్రహిం చారు. మునుపెన్నడూ చూడని వింత ప్రవర్తనతో జగన్ సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారని మంత్రి వాసంశెట్టి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు చూసి ఓర్వలేక జగన్ బాధపడుతున్నారని చెప్పారు. క్రెడిట్ చోరీలో జగన్ సిద్ధహస్తుడంటూ విమర్శలు గుప్పించారు మంత్రి. ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని నాశనం చేసిన క్రెడిట్ జగన్‌కు మాత్రమే సొంతమన్నారు. ఏపీకి రాజధాని లేకుండా చేయడంతో పాటు అన్ని రంగాలను నాశనం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. పెద్దపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలు మొదలు.. చిన్న కంపెనీల వరకూ యాజమాన్యాన్ని వేధించారని మంత్రి ఆరోపించారు.దాదాపు 40కి పైగా కంపెనీలను ఏపీ వదిలి పారిపోయేలా చేసిన క్రెడిట్ జగన్‌దే అని మంత్రి వాసంశెట్టి ఆరోపించారు.

# గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన దేశ చరిత్రలో కీలక ఘట్టం: ఎమ్మెల్సీ అనురాధ



**విశాఖ:** ఉత్తరాంధ్ర అభివృద్ధి, విశాఖ నగర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. 2014లోనే విశాఖతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్సీ గుర్తు చేశారు. విశాఖను ఐటీ, ఏఐ గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దాలని అప్పుడే సంకల్పించారని అనురాధ పేర్కొన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధిని దెబ్బతీసిందని ఎమ్మెల్సీ అనురాధ ఆరోపి ంచారు. వైసీపీ పాలనలో విశాఖను గంజాయి హబ్‌గా మార్చారని, ఉత్తరాంధ్రలో భూ కబ్జాలు, కిడ్నాప్‌లు, లిక్కర్ మాఫియాలు పెరిగాయని తీవ్ర విమర్శలు గుప్పించారు. అవినీతి వాటాల కోసం వైసీపీ ఎంపీలు తమ కుటుంబసభ్యులనే ఒకరినొకరు కిడ్నాప్‌లు చేసుకున్నారని ఎమ్మెల్సీ ఆరోపించారు. 2024లో మళ్లీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె ప్రశం సించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకు వస్తున్నారని ఎమ్మెల్సీ అనురాధ చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబుపేర్కొన్నారు.

# 'పెట్రోల్, డీజిల్ కొరత వెనుక అసలు సంగతి ఇదీ.. ఓ బంకు యజమానిగా చెబుతున్నా': మాజీ ఎంపీ కుమారుడు సుందర్

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రజలు పెట్రోల్, డీజిల్ కొరతతో ఇబ్బందిపడుతున్నారు. బంకుల దగ్గర నో స్టాక్ బోర్డులు కనిపిస్తుండటంతో ఆందోళనలో ఉన్నా రు. మరి నిజంగానే రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందా?.. పెట్రోల్ బంకులు నో స్టాక్ బోర్డులు ఎందుకు పెడుతున్నాయి?. జనాల ఆందోళన వల్లే ఇదంతా జరుగుతుందా?.. ఇలా ంటి ప్రశ్నలకు సమాధానంగా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు సుందర్ ఓ వీడియోను విడుదల చేయడంతో వైరల్ అవు తోంది.ఏపీలో ఇంధన కొరతతో జనాలు ఆందోళనలో ఉన్నారు. రెండు రోజులుగా పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు చూసి ఒక్క సారిగా వాహనదారులు బంకుల దగ్గర క్యూ కట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్



సంస్థల ప్రతినిధులతో మాట్లాడి మరింత స్టాక్ తెప్పించి సమస్యను పరిష్కరించే పనిలో ఉంది. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రజలు ఆందో ళనపడొద్దని అధికారులు సూచిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ స్టాక్ ఉన్నా పోయోకపోతే బంక్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ రిస్తున్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొ ద్దని.. అలాగే వదంతులు వ్యాప్తి చేస్తే ఊరు కు నేది లేదన్నారు. రాష్ట్రంలో ఇంధన కొరతపై మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ కుమారుడు జీవీ సుందర్ ఓ వీడియో విడుదల చేశారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదంటూ జనాల్లో ఈ ఆందోళన ఎందుకు మొదల య్యిందో కారణాలు చెప్పుకొచ్చారు.

రాజమహేంద్రవరంలో తమకు పెట్రోల్ బంక్ ఉందని.. రెండు రోజులుగా పెట్రోల్, డీజిల్ కోసం జనాల్లో ఆందోళన మొదలైందన్నారు సుందర్. వాస్తవానికి పెట్రోల్, డీజిల్ కొరత లేదని చెప్పుకొచ్చారు. తమ పెట్రోల్ బంకులో ప్రతి రోజూ 3వేల లీటర్ల పెట్రోల్, 3వేల లీటర్ల డీజిల్ అమ్మేవాళ్లమని.. అలాంటిది జనాల్లో గత వారం రోజులుగా భయం వల్ల 10వేల లీటర్ల పెట్రోల్, 10వేల లీటర్ల డీజిల్ సేల్ అవుతోందన్నారు. న్యూజా రిఫైనరీ రాజమహేంద్రవరానికి దగ్గరలోనే ఉందని.. తాము గతంలో లోడ్ బుక్ చేస్తే 2,3 గంటల్లో ట్యాంకర్ వచ్చేదన్నారు. ఇప్పుడు రిఫైనరీ దగ్గర పరిస్థితి మారిపోయిందని.. అక్కడి నుంచి రోజుకు 30 ట్యాంకర్లు సరఫరా చేస్తే.. ఇప్పుడు జనాల్లో ఆందోళన కారణంగా డిమాండ్ పెరగడంతో రోజుకు 60, నుంచి 80 ట్యాంకర్లు పంపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.'పెట్రోల్, డీజిల్ లేదని.. ఏదో జరుగుతోందనే ఆందోళన వద్దు. కొన్ని ప్రైవేట్ పెట్రోలియం సంస్థల దగ్గర సరైన స్టాక్ లేకపోవడంతో సమస్యలు వస్తున్నాయి.. అందుకే కాస్త డిమాండ్ పెరిగింది.

# తిరుపతి వెళ్లేవారికి ముఖ్య గమనిక.. పలు రైళ్లు పాక్షికంగా రద్దు, మరికొన్నిటికి టైమింగ్స్ మారాయి

**తిరుపతి:** తిరుపతికి వెళ్లే ప్రయాణికుల్ని రైల్వేశాఖ అధికారులు అలర్ట్ చేశారు. తిరుపతి మీదుగా నడిచే పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు.. మరికొన్నిటిని దారిమళ్లించారు. తిరుపతి సమీపంలో డ్రైనేజీ ఆధునీకకరణ పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 27 నుంచి మే 2 వరకు ఈ పనులు చేపట్టనున్నారు. అందుకే ఈ 6 రోజుల పాటూ రైళ్లకు సంబంధించి మార్పులు కొనసాగుతాయి.తిరుమల శ్రీవారి దర్శనానికి, తిరుపతికి వెళ్లే భక్తులకు ముఖ్యమైన గమనిక. తిరుపతికి వెళ్లే పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేయగా, మరికొన్ని రైళ్లను దారి మళ్లించారు. ఈ నెల 27 నుంచి మే 2 వరకు తిరుపతి




యార్డ్ పరిధిలో డ్రైనేజీ ఆధునికీకరణ పనులు చేపట్టారు. ఈ ఆరు రోజుల పాటూ 6 గంటల పాటూ రైళ్ల రాకపోకలకు సంబంధించి బ్లాక్ అమలు చేయనున్నారు. ఈ కారణంగానే పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు.. మరికొన్ని మార్పులు చేశారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని రైల్వే అధికారులు సూచించారు.తిరుపతి-భువనేశ్వర్, తిరుపతి-చెన్నై, తిరుపతి-విల్లుపురం, తిరుపతి-కాట్పాడి, తిరుపతి-కోయంబత్తూరు, తిరుపతి-రామేశ్వరం మార్గాల్లో రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. తిరుపతి-కొల్లాం, కొల్లాం-తిరుపతి, మన్నార్‌గుడి-తిరుపతి, తిరుపతి-మన్నార్‌గుడి రైళ్లకు సంబంధించి తాత్కాలికంగా మార్పులు చేశారు. తిరుపతి టు కాచిగూడ, తిరుపతి టు మైసూరు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యంగా నడుస్తాయి.తిరుపతి మీదుగా నడిచే మరికొన్ని రైళ్లను దారి మళ్లించారు. హజ్రత్ నిజాముద్దీన్- తిరువనంతపురం రాజధాని ఎక్స్‌ప్రెస్, బెంగళూరు- హతియా ఎక్స్‌ప్రెస్, హజ్రత్ నిజాముద్దీన్- ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్, తిరునెల్వేలి- కత్రా హిమగిరి ఎక్స్‌ప్రెస్, నాగర్ కోయిల్- షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. అలాగే కొన్ని రైళ్లకు సంబంధించి హాల్ట్‌లో కూడా మార్పులు చేశారు. తిరుపతి, చంద్రగిరి, తిరుచానూరు, చిత్తూరు రైల్వే స్టేషన్లలో కొన్ని రైళ్ల ఆగవు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని రైల్వే అధికారులు సూచించారు. ఆయా రైళ్లు వెళ్లే మార్గాలు, రద్దు వంటి అంశాలను గమనించి ప్రయాణాలు ప్లాన్ చేసుకోవాలంటున్నారు.

# ప్రయాణికుల సేవల్లో ఎలాంటి అంతరాయం ఉండొద్దు: మంత్రి మండిపల్లి



**అమరావతి, ఏప్రిల్ 27 :** పెట్రోల్, డీజిల్ సరఫరాలో తాత్కాలిక అంతరాయాలు ఉన్నప్పటికీ రవాణా సేవలు ఆగకూడదని అధికారులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. రవాణా సంస్థలు అప్రమత్తంగా ఉం డాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో తాత్కాలిక అంతరాయాలు ఉన్నప్పటికీ, ప్రయాణికుల సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్సులు, ఇతర రవాణా సేవలు నిరంతరంగా కొనసాగించాలని వ్యాఖ్యాని ంచారు. రవాణా సంస్థలు, ప్రైవేట్ ఆపరేటర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వల్ల ప్రయాణికులకు అసౌ కర్యం కలిగితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరి ంచారు. ప్రజలు కూడా ఆందోళన చెందకుండా తమకు సహకరించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

# రఘురామ మరో సంచలనం.! క్రైస్తవులకు ఆహ్వానం..



**పశ్చిమ గోదావరి:** పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ పునర్ నిర్మాణం విషయంలో నెలకున్న వివా దాల నేపథ్యంలో డిప్యూటీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే కూడా అయిన రఘురామకృష్ణంరాజు కీలక నిర్ణయం తీసుకున్నారు. నిన్న హఠాత్తుగా రామాలయ నిర్మాణానికి తొలి అడుగు వేశారు. అయితే ఎవరికీ చెప్పకుండా రహస్యంగా రామా లయ నిర్మాణ కార్యక్రమాలు ప్రారం భించడం పట్ల అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అధికారికంగా శంఖుస్థాపన కార్యక్రమం నిర్వాహించాలని రఘురామ నిర్ణయించారు. ఈ మేరకు ఎక్స్ లో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న క్రైస్తవులకు ఆహ్వానం కూడా పంపారు.

ప్రియమైన క్రిస్టియన్ సోదర సోదరీమణులకు, సాటి హిందూ మతస్థునిగా నా వివరణ అంటూ ఎక్స్ లో రఘురామ ట్వీట్ చేశ్శరు. ఆకివీడు రామాలయ ప్రాంగణంలో ఈ రోజు ఉదయం దశమి ఘడియల్లో పనులు ప్రారంభించి, ఏకాదశి ఘడియల్లో పూర్తయ్యే విధంగా మా పండితులు సూచించిన ముహూర్తానికి అనుగుణంగా తెల్లవారు ఝామున 2 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించాము. ఉదయం 11:25 నిమిషాలకు కార్యక్రమం విజయ వంతంగా పూర్తయ్యిందని ఆయన ట్వీట్ చేశారు. సోషల్ మీడియాలో కొందరు "అర్ధరాత్రి రహస్యంగా నిర్వహించారు" అనే అపోహలు

# 'మా రాష్ట్రంలో మీ పెత్తనం ఏంటి'.. ఒడిశా అధికారులపై ఏపీ మంత్రి ఆగ్రహం




**అమరావతి,ఒడిశా :** సరిహద్దులోని కొఠియా ప్రాంతంలో జనగణనకు సంబంధించి వివాదం రేగింది. అయితే జనగణనకు సహకరించలేదని ఇద్దరు గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒడిశా పోలీసులు కొఠియా గిరిజనులను అరెస్టు చేస్తే సహించేది లేదన్నారు. రాష్టంలో ఒడిశా దౌర్జన్యం ఏంటని మంత్రి సంధ్యారాణి ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య మరోసారి వివాదం రాజుకుంది. తాజాగా పార్వ తీపురం మన్యం జిల్లా కొఠియా (ఏపీ, ఒడిశా సరిహద్దు) జనగణన విషయంలో ఒడిశా అధికారుల తీరు వివాదాస్పదమైంది. ఒడిశా అధికారుల తీరుపై ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాలూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ ఒడిశా సరిహద్దులోని గ్రామమైన గంజాయిభద్ర పంచాయతీ ఎగువశెంబిలో ఒడిశా అధికారులు శని వారం రోజు జనగణన చేపట్టారు. కొంతమంది స్థానిక గిరిజనులు తాము ఆంధ్రలోనే ఉంటామని చెబుతూ ఒడిశా అధికా రులకు జనగణన విషయంలో సహకరి ంచలేదు.తాము వివరాలు ఇవ్వబోమని.. ఆంధ్రలోనే జనగణన వివరాలు నమోదు చేసుకుంటామని ఒడిశా అధికారులకు గిరిజనులు తేల్చి చెప్పారు. ఎగుశెంబికి చెందిన తాడంగి చిరంజీవి, తాడంగి పిలుకులు అనే ఇద్దరు స్థానికులు ఒడిశా అధికారుల రావడాన్ని వ్యతిరేకించారు. వెంటనే ఒడిశా అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారిద్దర్ని అదుపులోకి తీసుకుని ఒడిశాకు తరలించారు. ఈ విషయం తెలియడంతో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒడిశా పోలీసులు తరచూ ఏపి ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని మొత్తం 21 గ్రామాల ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని మంత్రి సంధ్యారాణి మండిపడ్డారు. దేశంలో ప్రతి పౌరుడికి తాము ఎక్కడ జీవించాలో నిర్ణయి ంచుకునే హక్కు ఉంటుందన్ని గమనించాలి అన్నారు. ఒడిశా అధికారులు అమాయకులైన గిరిజనులను బెదిరించి, అరెస్టు చేయడం సరికాదన్నారు. అక్కడి అధికారులు కోర్టు ఆదేశాలను పాటించడం లేదని.. ఇష్టానుసారంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఏపీకి వచ్చి ఒడిశా అధికారుల పెత్తనం, దౌర్జన్యం ఏంటని ప్రశ్నించారు.. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఒడిశా సరిహద్దు గ్రామాల ప్రజలు ఆందోళన పడొద్దని.. ప్రభుత్వం చర్యలు తీసుకుంటు ందన్నారు మంత్రి సంధ్యారాణి. తాను ఒడిశా అధికారుల తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి. గతంలో కూడా ఆంధ్రప్రదేశ్ - ఒడిశాల మధ్య కొఠియా గ్రామాల అంశంలో వివాదాలు జరిగాయి.

తాజాగా జనగణన విషయంలో వివాదం మొదలైంది..

మరి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు

ఈ సమస్యకు

# సింహాచలం అప్పన్న భక్తులకు అలర్ట్.. స్వామివారికి పూసిన చందనం విక్రయాలు, ప్యాకెట్ రూ.10 మాత్రమే

**సింహాచలం:** సింహాచలం అప్పన్న ఆలయంలో భక్తులకు చందన ప్రసాదం పంపిణీ చేయనున్నారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటూ విక్రయాలు కొనసాగుతాయి. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి ప్రసాద కౌంటర్ల దగ్గర చందనం విక్రయిస్తారు. ఈ చందనం ఒక్కో ప్యాకెట్ ధర రూ. 10గా నిర్ణయించారు. అంతేకాదు ప్రతి భక్తుడికి ఒక్క ప్యాకెట్ మాత్రమే ఇస్తామని ఆలయ ఈవో తెలిపారు. అంతేకాదు భక్తులు చందన ప్రసాదం పొం దేందుకు ఆధార్ కార్డు తీసుకురావాలని సూచి ంచారు.సింహాచలం అప్పన్న భక్తులకు శుభవార్త.. ఈ నెల 20 నిర్వహించిన చంద నోత్సవంలో భాగంగా అప్పన్న స్వామి దేహం నుంచి తొలగించిన నిర్మాల్య చందనాన్ని భక ్తులకు అందించేందుకు సిద్ధమయ్యారు. సిం హగిరిపై మంగళవారం (ఏప్రిల్ 28) నుంచి భక్తులకు విక్రయించనున్నట్లు అధికారులు తెలి పారు. ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పా టూ చందనం విక్రయిస్తామని.. భక్తులు కొనుగోలు చేయొచ్చని సింహాచలం ఆలయ ఈవో వెంకటరావు ప్రకటనలో తెలియ జేశారు.సింహాచలంలో ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి ప్రసాదాల కౌంటర్ దగ్గర చందనం భక్తులకు లభిస్తుందని ఈవో తెలిపారు. భక్తులకు అందించే చందనాన్ని ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా విక్రయించనున్నారు. చందనం తీసుకోవాలనుకుంటున్న భక్తులు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని సూచి ంచారు. ఒక భక్తుడికి ఒక చందనం ప్యాకెట్ మాత్రమే అందిస్తామని ఈవో తెలిపారు. సింహాచలం అప్పన్న భక్తులందరికీ ధర అందుబాటులో ఉండేలా.. ఒక్కో పొట్లం ఖరీదు రూ. 10గా నిర్ణయించారు. భక్తులు మం గళవారం నుంచి ఈ ప్యాకెట్లు తీసుకోవచ్చన్నారు.



మరోవైపు సింహాచలం అప్పన్న ఆలయంలో రెండో విడత చందనం అరగదీత ఆదివారం రోజు ప్రారంభమైంది. వచ్చే నెల 1న సమర్పించే మూడు మణుగుల చందనాన్ని సిద్ధం చేస్తున్నారు. ఆలయంలో అర్చకులు చందనం చెక్కలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అరగ దీత ప్రారంభించారు.. తొలిరోజు 48 కిలోల చందనాన్ని అరగదీశారు. సోమవారం కూడా చందనం అరగదీత కొనసాగుతోంది. స్వామివారికి దాదాపు సుమారు 125 కిలోల చందనం సమర్పించనున్నారు.పురాణాల ప్రకారం.. నరసింహ హతమా రుస్తారు..

# బ్రిటిష్ కాలంలోనే మేధో గర్జన.. ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక

**అమరావతి :** అది కేవలం ఒక విద్యాసంస్థ కాదు.. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక. అది కేవలం డిగ్రీలు ఇచ్చే ప్రాంగణం కాదు.. దేశ భవిష్యత్తును నిర్దేశించే మేధావులను తీర్చిదిద్దిన కర్మాగారం. విశాఖ నీలి సముద్రపు అలల సాక్షిగా, సింహాచల అప్పన్న పాద చెంత వెలసిన 'ఆంధ్ర విశ్వవిద్యాలయం' నేడు వందేళ్ల మైలురాయిని చేరింది. రాష్ట్రపతులు, ప్రధానులు, సుప్రసిద్ధ శాస్త్రవేత్తలను దేశానికి కానుకగా ఇచ్చిన ఈ 'విద్యాలయాల తల్లి' చరిత్ర అద్భుతం.. అజరా మరం.ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రులకు ఉన్నత చదువులు అందని ద్రాక్షగా ఉన్న రోజుల్లో, మనకంటూ ఒక విశ్వవిద్యాలయం ఉండాలన్న ఆకాంక్ష బలంగా పుట్టుకొచ్చింది. 1914లో బాపట్లలో




జరిగిన ఆంధ్ర మహాసభలో బీఎస్ శర్మ ఈ డిమాండ్‌ను తొలి సారి వినిపించారు. పన్నెండేళ్ల సుదీర్ఘ పోరా టం, ఎందరో మహానుభావుల కృషితో 1926 ఏప్రిల్ 26న ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆవిర్భ వించింది. తొలుత విజయవాడలో ప్రారం భమైనా, ఉత్తరాంధ్ర వాసుల పట్టుదలతో నిలయమైంది.

# దోస్త్ పోస్టర్ విడుదల చేసిన ప్రిన్సిపల్ విజయలక్ష్మి..




**గంభీరావుపేట :** ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో 2026-27 అడ్మిషన్ల గురించి పోస్టర్ ను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యాపకులు విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. అంతేకాకుండా కళాశాలలో చదివి వివిధ రంగాల్లో స్థిరపడి మరియు ఉన్నత విద్య అవకాశాలు పొందిన వారివి కూడా పోస్టర్ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2026-27 దోస్త్ ప్రక్రియ ప్రారంభమైందని అన్ని వసతులున్న తమ కళాశాలకు మొదటి ప్రయారిటీని ఇచ్చి కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని కోరారు.తమ కళాశాలలో ఎన్ఎస్ఎస్,ప్రోగ్రామ్స్ , టీఎస్ కే,ద్వారా జాబ్ మేళాలు, కార్యక్రమాలు,అన్నీ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి కోచింగ్, అన్ని డిపార్ట్మెంట్ల అందించే సర్టిఫికెట్ కోర్సెస్,అదునాథమైన ల్యాబ్స్, లైబ్రరీ, అజిమ్ ప్రేమ్జీ వంటి సంస్థల ద్వారా విద్యార్థులకు స్కాలర్షిప్, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా పలు కోర్సులు అంతేకాకుండా అత్యున్నత అర్హతలు ఉన్న అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జాబ్ మేళాలు నిర్వహించి కనీసం 30 నుండి 50 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవుతున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రతి గ్రూప్ నుండి మొదటి మరియు రెండో ర్యాంకు సాధించిన విద్యార్థులకు క్యాష్ ప్రైస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, డాక్టర్ జె శ్రవణ్ కుమార్, పాక ధర్మపురి, డాక్టర్ అడివిష్ణు, వి. వాణి, డాక్టర్ కె వి బిక్షమయ్య ,శ్రీనివాస్,సుచరణ్, మహేష్ భార్గవి దీపిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గుండెపోటుతో మరణించిన ఏఆర్ఎస్సై

**– కుటుంబానికి చెక్కును అందజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**కొత్తగూడెం, ఏప్రిల్ 27 :** జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వరస్తూ గుండెపోటుతో ఇటీవల మరణించిన ఏఆర్ఎస్సై ప్రకాశరావు కుటుంబానికి సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో చెక్కు రూపంలో 1,00,000/-(లక్ష రూపాయల) నగదును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మరణించిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.ప్రభుత్వం తరపున మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,జిల్లా కార్యాలయ ఏవో మంజ్యానాయక్,సూపరింటెండెంట్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందిస్తాం

**– ఐటీడీఏ సహాయం ప్రాజెక్టు అధికారి జనరల్ డివిడి రాజ్,**





**భద్రాచలం, ఏప్రియల్ 27 :** ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్లో తమ సమస్యల గురించి విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అధికారిక పాములపై వెళ్లి అందుబాటులో లేనందున యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని యూనిట్ అధికారులకు ఆదేశించారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించు కోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు, ట్రైకార్ రుణాలు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, పోడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, నూతనంగా మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, తమ పొలాలలో బోరు బావులు తవ్వించుటకు అనుమతి కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నార.అశ్వరావుపేట మండలం కన్నాయిగూడెంకు చెందిన వెంకటేశ్వర పంట భూమి సమస్య పరిష్కరించుట కొరకు, టేకులపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన పూజిత పై చదువులకు ఆర్థిక సహాయం అందించుట కొరకు, లక్ష్మీదేవి పల్లి మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన మత్తయ్య సోలార్ మోటార్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన సుజాత నూతనంగా ఇసుక సొసైటీ ఏర్పాటు కొరకు, గుండాల మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన నారాయణ ట్రాక్టర్ కొనుగోలుకు రుణము ఇప్పించుటకు, జూలూరుపాడు మండలం చిట్యాల తండా గ్రామానికి చెందిన పద్మ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలో పేరు మార్పు కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఉద్యాన వనాధికారి ఉదయ్ కుమార్,డి టి ఎల్ టి ఆర్ నాగేశ్వరరావు, పి వి టి జి అధికారి గన్యా నాయక్, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హౌసింగ్ ఏఈ హేమంత్, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు మరియు ఇతర విభాగాల సిబ్బంది నరేందర్, హరిత, సౌజన్య, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ వేడుకలు



**గంభీరావుపేట గంభీరావుపేట మండలంలో :**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వేడుకలు మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు జెండా ఎగురవేసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంభీరావుపేటమండలం లింగన్నపేట గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా దుబాసి రాజు మాజీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పార్టీగా స్థాపించి సబ్బండ వర్గాల ప్రజలకు ఏకం చేసి తెలంగాణ రాష్ట్రానికి సాధించి పెట్టిన మాజీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్. తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్ల పాలనలో సంక్షేమం అభివృద్ధి రైతాంగం విద్య వైద్య అన్ని రంగాలలో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన గొప్ప నేత కెసిఆర్. అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ప్రజలంతా మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం రావాలని చూస్తున్నారని మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దయాకర్ రావు మాజీ ఉపసర్పంచ్ దుబాసి రాజు. గ్రామ శాఖ అధ్యక్షులు వేణుగోపాల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు. చారి సుమన్. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# థైరాయిడ్ ఉన్నవారు బరువు తగ్గాలనుకుంటే ఈ సూచనలు పాటించడం తప్పనిసరి




థైరాయిడ్ తో బాధపడే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని చెప్పవచ్చు. ఒక్కసారి ఈ సమస్య బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిన పరిస్థితి నెలకొంది. మందులు వాడుతున్నప్పటికీ థైరాయిడ్ తో బాధపడే వారు కొన్ని సమస్యలను ఎదుర్కోవాల్సిందే. వాటిల్లో అధిక బరువును తగ్గించుకోవడం కూడా ఒక్కటి. థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వారికి బరువు తగ్గడం అంత సులభమైన విషయం కాదని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా తక్కువ తినండి, ఎక్కువ కదలండి అనే ఫార్ములా అందరికీ పనిచేస్తుందని భావిస్తారు. కానీ హైపోథైరాయిడిజం ఉన్నవారిలో ఈ విధానం కొన్నిసార్లు ప్రతికూల ఫలితాలు ఇస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. థైరాయిడ్ సమస్య ఉన్నవారు ఆహారం తీవ్రంగా తగ్గిస్తే, శరీరం దానిని ఒత్తిడిగా భావిస్తుంది. అప్పుడు శరీరం ఫ్యాట్ను కరిగించడం తగ్గించి సర్వైవల్ మోడ్ లోకి వెళు తుంది.హార్మోన్ల పనితీరుపై ప్రభావం..ఈ పరిస్థితిలో శరీరంలో కొన్ని ముఖ్యమైన మార్పులు జరుగుతాయి. ముఖ్యంగా థైరాయిడ్ హార్మోన్ల పనితీరు మందగిస్తుంది. టి4 హార్మోన్ నుంచి టి3 హార్మోన్ గా మారే ప్రక్రియ తగ్గిపోతుంది. అదే సమయంలో రివర్స్ టి3 అనే రూపం పెరిగి, ఫ్యాట్ బర్నింగ్ ప్రక్రియను అడ్డుకుంటుంది. ఫలితంగా మెటబాలిజం తగ్గిపోవడం, అలసట పెరగడం వంటి సమస్యలు కనిపిస్తాయి. దీంతో, తక్కువ తిన్నప్పటికీ బరువు తగ్గకపోవడం, మరింత నిరుత్సాహం కలగడం జరుగుతుంది. ఇది క్రమశిక్షణ లోపం కాదు, శరీర సంకేతాల సమస్య అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అంటే, శరీరం బరువు తగ్గడాన్ని అడ్డుకోవడం కాదు, అది తనను తాను రక్షించుకోవడానికి ప్రయత్నిస్తుందని నిపుణులు చెబుతు న్నారు.సరైన పోషకాహారం తీసుకోవాలి..ఈ సమస్యకు పరిష్కారం ఆహారం తగ్గించడం కాదు, సరైన పోషకాహారం తీసుకోవడమని కూడా వారు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ప్రోటీన్ సరిపడా తీసుకోవడం ద్వారా మెటబాలిజం మెరుగుప దుతుంది. అలాగే మైక్రోన్యూట్రియెంట్స్ (విటమిన్లు, ఖనిజాలు) హార్మోన్ల పనితీరుకు సహాయపడతాయి. ఇక ఒత్తిడిని నియంత్రించడం కూడా చాలా కీలకం. నిరంతరం ఒత్తిడిలో ఉంటే శరీరం సర్వైవల్ మోడ్ లోనే కొనసాగుతుంది. అందుకే సరైన ఆహారం, విశ్రాంతి, మానసిక సమతుల్యత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాకుండా థైరాయిడ్ సమస్య ఉన్నవారు త్వరగా ఫలితాలు ఇవ్వగల క్రాష్ డైట్స్కి దూరంగా ఉండాలి. శరీరాన్ని పోషించడం ద్వారా మాత్రమే దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు సాధ్యమవుతాయి. థైరాయిడ్కు ఆకలి కాదు, పోషణ అవసరమని నిపుణులు చెబుతున్నారు.

# రామక్కపేటలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**దుబ్బాక, ఏప్రిల్ 27:**సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేటలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వడ్ల యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో గులాబీ జెండా ఏగూరడం ఖాయమని దిమా వ్యక్తం చేస్తున్నామని అన్నారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం.ఈ కారక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ మాక్బుల్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ వార్డు మెంబర్లు సిద్దుల కుమార్,పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోజువారీ దినచర్యలో ఈ మూడు చిన్న మార్పులు చేస్తే గుండె వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు



ప్రస్తుత కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలా మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారు. తీసుకునే ఆహారంలో, జీవన శైలిలో వచ్చిన మార్పులే గుండె జబ్బులకు ప్రధాన కారణాలు అని చెప్పవచ్చు. అయితే చిన్న చిన్న జీవనశైలి మార్పులు కూడా గుండె ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపగలవని తాజా పరిశోధన వెల్లడించింది. రోజుకు కేవలం 11 నిమిషాలు ఎక్కువగా నిద్రపోవడం, కొన్ని నిమిషాలు అదనంగా నడవడం, కొద్దిగా ఎక్కువ కూరగాయలు తినడం ద్వారా గుండెపోటు, స్ట్రోక్ ప్రమా దాన్ని సుమారు 10 శాతం వరకు తగ్గించవచ్చని అధ్యయనం సూచిస్తోంది. ఈ పరిశోధనలో 53వేల మందికి పైగా వ్యక్తులను ఎనిమిదేళ్ల పాటు పరిశీలించారు. వారి నిద్ర అలవాట్లు, వ్యాయామం, ఆహారపు అలవాట్లను విశ్లేషించి, చిన్న మార్పులు కూడా ఆరోగ్యానికి ఉపయోగకరమని తేల్చారు. నిద్ర, వ్యాయామం, కూరగాయలు..ముఖ్యంగా రోజుకు 11 నిమిషాలు అదనంగా నిద్రపోవడం, సుమారు 4.5 నిమిషాలు మోస్తరు నుంచి తీవ్ర స్థాయి శారీరక వ్యాయామం చేయడం, రోజువారీ ఆహారంలో ఒక కప్పు నాలుగో వంతు అదనంగా కూరగాయలు చేర్చడం ద్వారా గుండె సంబంధిత సమస్యల ప్రమాదం గణనీయంగా తగ్గిందని గుర్తించారు. ఈ మూడు మార్పులను కలిపి పాటించినప్పుడు గుండెపోటు, స్ట్రోక్, హార్ట్ ఫెయిల్యూర్ వంటి ప్రధాన గుండె వ్యాధుల ప్రమాదం 10 శాతం వరకు తగ్గింది. అయితే మరింత పెద్ద స్థాయిలో జీవనశైలి మార్పులు చేసిన వారిలో ప్రయోజనం ఇంకా ఎక్కువగా కనిపించింది. రోజుకు 8 నుంచి 9 గంటల నిద్ర, కనీసం 42 నిమిషాల శారీరక వ్యాయామం, సమతుల్య ఆహారం తీసుకున్నవారిలో గుండె వ్యాధుల ప్రమాదం 57 శాతం వరకు తగ్గినట్లు వెల్లడైంది. ఈ పరిశోధనలో స్మార్ట్వాచ్ల వంటి వేరబుల్ పరికరాల ద్వారా నిద్ర, వ్యాయామ డేటాను సేకరించారు. ఆహారపు అలవాట్లను పాల్గొన్నవారు స్వయంగా వివరించారు. మొత్తం పరిశీలన కాలంలో 2,034 గుండె సంబంధిత ప్రధాన సంఘటనలు నమోదయ్యాయి.భారీ మార్పులు అవసరం లేదు.. పరిశోధకులు చెబుతున్నదేమిటంటే, ఒక్కసారిగా పెద్ద మార్పులు చేయడం కంటే, రోజువారీ జీవితంలో చిన్న చిన్న మార్పులు చేర్పులు చేయడం చాలా సులభం, అలాగే దీర్ఘకాలం కొనసా గించ గలిగినవి. ఈ చిన్న అలవాట్లు కలిసొచ్చినప్పుడు గుండె ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగు పరుస్తాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, జీవనశైలిని ఒక్కసారిగా పూర్తిగా మార్చాల్సిన అవసరం లేదు. నిద్ర, వ్యాయామం, ఆహారం వంటి అంశాల్లో చిన్న మార్పులు చేయడం ద్వారా కూడా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవితం కోసం పెద్ద ప్రయత్నాలు అవసరం ఉండవు. రోజువారీ అలవాట్లలో చిన్న మెరుగుదలలు కూడా దీర్ఘకాలంలో గుండెను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఈ అధ్యయనం స్పష్టం చేస్తోంది.

# మహనీయుల ఉత్సవ సభ కరపత్రం విడుదల చేసిన చీకోడ్ మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్



**దుబ్బాక: ఏప్రిల్ 27:**ఈ నెల 30న దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలో నిర్వహించనున్న మహనీయుల ఉత్సవ సభకు సంబంధించిన కరపత్రాన్ని దుబ్బాక మండల కేంద్రంలోనీ చీకోడ్ గ్రామంలో తౌడ శ్రీనివాస్ 'మాజీ సర్పంచ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన మహనీయులను స్మరించుకోవడం సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే సామా జిక విప్లవానికి నాంది పలికారని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా పేదలు, బలహీన వర్గాలకు హక్కులు కల్పించి సమానత్వానికి పునాది వేశారని పేర్కొన్నారు. అలాగే బాబు జగ్జీవన్ రామ్ దేశంలో తొలి దళిత ఉప ప్రధానిగా ప్రజాసేవలో నిలిచారని గుర్తు చేశారు.సమాజంలో అసమానతలు లేకుండా ఉండాలన్న మహనీయుల ఆశయాలను నిజం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

చీకోడ్ గ్రామంలో నిర్వహించే ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ప్రజలు మరియు దీ=హా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెమెరా సాక్షిగా చేతులు జోడించి సారీ చెప్పిన వైభవ్.. కారణం తెలిస్తే ఫిదా అవ్వాల్సిందే

ఐపీఎల్ 2026లో మరోసారి సంచలనం నమోదైంది. చిన్న వయసులోనే భారీ సిక్సర్లతో విరుచుకుపడుతున్న రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన బ్యాట్‌తో స్టేడియాన్ని షేక్ చేసేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ బాది ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన రెండో సెంచరీని నమోదు చేశాడు. అయితే ఇంతటి భారీ ఇన్నింగ్స్ ఆడిన తర్వాత వైభవ్ కెమెరా సాక్షిగా తన తండ్రికి చేతులు జోడించి సారీ చెప్పడం ఇప్పుడు అందరి మనసు గెలుచుకుంటోంది. ఈ ఆసక్తికరమైన ఘటన వెనుక ఉన్న అసలు కారణం ఏంటో తెలుసుకుందాం.రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం ఐపీఎల్‌లో మోస్ట్ డేంజరస్ బ్యాటర్‌గా మారిపోయాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన వైభవ్, అదే ఊపుతో 36 బంతుల్లో సెంచరీ మార్కును అందుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఒక భారతీయుడు సాధించిన అత్యంత వేగవంతమైన సెంచరీగా ఇది నిలిచింది. గత సీజన్‌లో 35 బంతుల్లోనే సెంచరీ కొట్టి రికార్డు సృష్టించిన వైభవ్, ఇప్పుడు మరోసారి అలాంటి మెరుపు ఇన్నింగ్స్ ఆడి అందరినీ ఆశ్చర్యపరిచాడు.మ్యాచ్ ముగిసిన తర్వాత రాజస్థాన్ రాయల్స్ ఒక వీడియోను షేర్ చేసింది. అందులో టీమ్ మేనేజర్ రోమీ భిందర్ వైభవ్‌తో సరదాగా ముచ్చటించారు. "నీ బ్యాటింగ్ చూసి మీ నాన్న చాలా గర్వంగా ఉన్నారు కానీ.. అవుట్ అయిన తర్వాత నువ్వు గ్రౌండ్ లో ఉన్న కోచ్‌ల కాళ్లు ఎందుకు మొక్కలేదు అని అడుగుతున్నారు" అని భిందర్ చెప్పారు. దీనికి వైభవ్ స్పందిస్తూ.. "అవుట్ అయిన తర్వాత చాలా మంది సీనియర్లు అక్కడ ఉన్నారు.. ఆ సమయంలో ఆలోచనల్లో ఉండి కోచ్‌లకు నమస్కరించడం మర్చిపోయాను. నాన్న ఫోన్ చేస్తే దీని గురించి కచ్చితంగా 10 నిమిషాలు క్లాస్ పీకుతారు. అందుకే ముందే సారీ చెబుతున్నాను" అంటూ కెమెరా ముందు చేతులు జోడించి క్షమాపణ కోరాడు.ఈ అద్భుత ఇన్నింగ్స్ ఆడిన తర్వాత ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో వైభవ్ కండరాల నొప్పితో బాధపడ్డాడు. బంతిని ఆపే క్రమంలో ఒక్కసారిగా కాలి కండరం పట్టేయడంతో అతను మైదానాన్ని వీడాల్సి వచ్చింది. దీనిపై వైభవ్ స్పందిస్తూ.. "గత మ్యాచ్‌లో చీలమండకు దెబ్బ తగిలింది. దాని వల్ల కాలిపై ఒత్తిడి పడి హ్యామ్‌స్ట్రింగ్ గాయమైంది. ప్రస్తుతం ఫిజియోల పర్యవేక్షణలో ఉన్నాను. కోలుకుంటున్నాను.. వచ్చే మ్యాచ్ నాటికి కచ్చితంగా ఫిట్ అవుతాను" అని అభిమానులకు భరోసా




ఇచ్చాడు.చాలా చిన్న వయస్సులోనే ఐపీఎల్ వంటి పెద్ద వేదికపై తన ముద్ర వేస్తున్న వైభవ్ సూర్యవంశీ మీద ప్రశంసల జల్లు కురుస్తోంది. బ్యాటింగ్‌లో దూకుడు, బయట వినయం కలగలిసిన ఈ కుర్రాడు భారత క్రికెట్ భవిష్యత్తు స్టార్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రహానే కూడా వైభవ్ ఆడిన ఇన్నింగ్స్‌ను కొనియాడారు. కేవలం బ్యాటింగ్ మాత్రమే కాకుండా మైదానంలో అతను చూపిస్తున్న క్రమశిక్షణ అందరికీ ఆదర్శమని పలువురు నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

# లీటరుకు 35 కిలోమీటర్ల మైలేజ్ మారుతీ నుంచి అత్యంత చౌకైన 'హైబ్రిడ్' కారు.. ఇక పెట్రోల్ టెన్షన్ ఉండదు!


భారతీయ కార్ల మార్కెట్‌లో 'మైలేజ్' అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు మారుతీ సుజుకి. ఇప్పుడు తన రికార్డును తనే తిరగరాసేందుకు మారుతీ సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు మనం చూసిన దానికంటే అత్యంత ఎక్కువ ఇంధన సామర్థ్యం కలిగిన కార్లను కంపెనీ తయారు చేస్తోంది. ముఖ్యంగా తన పాపులర్ మోడల్ 'బాలెనో' లో సరికొత్త హైబ్రిడ్ టెక్నాలజీని ప్రవేశపెట్టబోతోంది.ఏమిటీ 'సిరీస్ హైబ్రిడ్' టెక్నాలజీ?ప్రస్తుతం గ్రాండ్ విటారా వంటి కార్లలో మారుతీ టొయోటా కంపెనీకి చెందిన హైబ్రిడ్ టెక్నాలజీని వాడుతోంది. కానీ ఇప్పుడు మారుతీ స్వయంగా తన సొంత 'సిరీస్ హైబ్రిడ్' టెక్నాలజీని అభివృద్ధి చేస్తోంది. సాధారణ భాషలో చెప్పాలంటే.. ఇందులో ఇంజిన్ కేవలం ఒక 'జనరేటర్' లాగా పనిచేసి బ్యాటరీని ఛార్జ్ చేస్తుంది. ఆ బ్యాటరీ ద్వారా ఎలక్ట్రిక్ మోటార్ రన్ అయ్యి కారు చక్రాలు తిరుగుతాయి. దీనివల్ల మెకానికల్ లింకేజీ తక్కువగా ఉండి, మైలేజ్ అద్భుతంగా పెరుగుతుంది.ఇది కూడా చదవండి హైదరాబాద్‌లో బంగారం కొనాలా? తక్కువ ధరకే లభించే టాప్-3 ఏరియాలు ఇవే.. ఇక్కడ కొంటే భారీగా ఆదా!కేవలం వడ్డీతోనే రూ.18 లక్షల ఆదాయం.. కోటీశ్వరులను చేసే పథకం ఇది!బాలెనో హైబ్రిడ్: ఫీచర్లు, ప్రత్యేకతలుమైలేజ్: ప్రస్తుతం బాలెనో లీటరుకు 22-23 కి.మీ మైలేజీ




ఇస్తుండగా, కొత్త హైబ్రిడ్ వెర్షన్ 30 నుండి 35 కి.మీ పైగా మైలేజీ ఇచ్చే అవకాశం ఉంది.ఫీచర్లు: ఇందులో వైర్‌లెస్ ఛార్జింగ్, ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, 360-డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్‌ప్లే వంటి ఆధునిక ఫీచర్లు ఉంటాయి. అదనంగా ఫ్రంట్ సీట్ వెంటిలేషన్ కూడా వచ్చే అవకాశం ఉంది.ధర సామాన్యులకు అందుబాటులో ఉంటుందా?ప్రస్తుతం మార్కెట్లో ఉన్న స్ట్రాంగ్ హైబ్రిడ్ కార్ల ధరలు రూ.20 లక్షల నుండి మొదలవుతున్నాయి. కానీ మారుతీ తన సొంత టెక్నాలజీతో వీటిని సామాన్యులకు చేరువ చేయాలని చూస్తోంది. సాధారణ పెట్రోల్ కారు కంటే హైబ్రిడ్ వెర్షన్ ధర రూ.1 లక్ష వరకు ఎక్కువగా ఉండవచ్చని తెలుస్తోంది. అంచనా ప్రకారం బాలెనో హైబ్రిడ్ ధర రూ.8 లక్షల నుండి రూ.13 లక్షల (ఆన్-రోడ్) మధ్య ఉండే అవకాశం ఉంది.పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, మారుతీ మొదట 'ఫ్రాంక్స్' లో ఈ టెక్నాలజీని పరిచయం చేసి, ఆ తర్వాత 2027 మధ్యలో బాలెనో హైబ్రిడ్‌ను లాంచ్ చేసే ప్లాన్‌లో ఉంది. ప్రభుత్వ పన్ను నిబంధనలు కూడా అనుకూలిస్తే, భారత రోడ్లపై మారుతీ హైబ్రిడ్ కార్ల హవా మొదలవ్వడం ఖాయం.

# ఒక్కరు కాదు బాబోయ్.. ఏకంగా నలుగురు


లక్నో సూపర్ జెయింట్స్ వర్సెస్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన 38వ మ్యాచ్‌లో ఈ వివాదం చోటుచేసుకుంది. ఇన్నింగ్స్ 5వ ఓవర్‌లో రఘువంశీ పరుగు కోసం ప్రయత్నించి, సగం దూరం వెళ్ళాక తన భాగస్వామి నిరాకరించడంతో వెనక్కి తిరిగాడు. అయితే, తిరిగి క్రీజులోకి వచ్చే క్రమంలో అతను తన పరుగు దిశను మార్చుకున్నాడని, కావాలనే ఫీల్డర్ విసిరిన బంతికి అడ్డుగా వెళ్ళాడని మూడో అంపైర్ భావించారు. రఘువంశీ 9 పరుగుల వద్ద ఉండగా అంపైర్ అతన్ని అవుట్‌గా ప్రకటించారు. ఈ నిర్ణయంపై కోల్‌కతా శిబిరం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.ఐపీఎల్ చరిత్రలో గతంలో ఇలాగే అవుటైన ప్లేయర్లు వీళ్లే..1. యూసుఫ్ పఠాన్ (కోల్‌కతా నైట్ రైడర్స్ -- 2013): ఐపీఎల్ చరిత్రలో ఈ పద్ధతిలో అవుటైన మొదటి ఆటగాడు యూసుఫ్ పఠాన్. 2013లో పుణే వారియర్స్ ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో పఠాన్ అద్భుతంగా ఆడుతున్నాడు. అయితే, పరుగు తీసే క్రమంలో బౌలర్ బంతిని అందుకునే ప్రయత్నం చేయగా, పఠాన్ తన కాలితో బంతిని పక్కకు నెట్టాడు. ఇది క్షేత్రరక్షణను అడ్డుకోవడమేనని భావించిన అంపైర్లు అతన్ని అవుట్‌గా ప్రకటించారు. ఆ మ్యాచ్‌లో కోల్‌కతా 7 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. 2. అమిత్ మిశ్రా (ఢిల్లీ క్యాపిటల్స్ -- 2019): 2019 ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగుతున్న ఈ




మ్యాచ్ చివరి ఓవర్‌లో అమిత్ మిశ్రా పరుగు కోసం ప్రయత్నిస్తూ పిచ్ మధ్యలో దిశ మార్చాడు. బౌలర్ ఖలీల్ అహ్మద్ విసిరిన బంతి వికెట్లకు తగలకుండా మిశ్రా అడ్డుగా వెళ్లడంతో అంపైర్లు అతనికి అవుట్ ఇచ్చారు. అయితే ఆ తర్వాత కీమో పాల్ ఫోర్ కొట్టి ఢిల్లీని గెలిపించాడు. 3. రవీంద్ర జడేజా (చెన్నై సూపర్ కింగ్స్ -- 2024): గత ఏడాది రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా కూడా ఇదే రీతిలో అవుటయ్యాడు. రెండో పరుగు కోసం ప్రయత్నించి వెనక్కి తగ్గిన జడేజా, సంజూ శాంసన్ విసిరిన బంతికి అడ్డుగా పరుగెత్తాడు. జడేజా బంతిని చూస్తూనే తన దిశను మార్చుకున్నాడని థర్డ్ అంపైర్ నిర్ధారించి అవుట్ ఇచ్చారు. ఈ నిర్ణయం అప్పట్లో పెద్ద దుమారమే రేపింది. 4. అంగ్‌క్రిష్ రఘువంశీ (కోల్‌కతా నైట్ రైడర్స్ -- 2026): తాజా వివాదంలో రఘువంశీ పేరు చేరింది. అయితే ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవ తున్నాయి. రఘువంశీ కేవలం క్రీజులోకి చేరడానికి మాత్రమే ప్రయత్నించాడని, పిచ్ దెబ్బతినకుండా ఉండేందుకే పక్కకు జరిగాడని అభిమానులు వాదిస్తున్నారు. కానీ అంపైర్లు మాత్రం నిబంధనలకే మొగ్గు చూపారు. క్రికెట్‌లో బ్యాటర్లు అవుట్ కావడానికి అనేక మార్గాలు ఉన్నప్పటికీ, 'అబ్స్ట్రక్టింగ్ ద ఫీల్డ్' అనేది చాలా అరుదుగా కనిపిస్తుంది. ఆటగాళ్ల ఉద్దేశపూర్వక చర్యల వల్ల ఇలా జరుగుతుందని అంపైర్లు భావిస్తారు. ఐపీఎల్ వంటి భారీ వేదికపై ఇలాంటి నిర్ణయాలు మ్యాచ్ ఫలితాలను శాసించే అవకాశం ఉండటంతో, ఆటగాళ్లు పరుగు తీసే సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

# బ్యాంక్ లోన్ కట్టలేకపోతున్నారా?

సొంత ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల. ఈ కల సాకారం కోసం చాలామంది హోమ్ లోన్ (గృహ రుణం) తీసుకుంటారు. అయితే ఉద్యోగం పోవడం, అనారోగ్యం లేదా ఇతర ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్నిసార్లు ఈఎంఐలు చెల్లించడం కష్టమవుతుంది. అటువంటి పరిస్థితిలో బ్యాంకులు ఎలా స్పందిస్తాయి? మనకున్న మార్గాలేంటి? పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి. 1. ఈఎంఐలు ఆగిపోతే ఏం జరుగుతుంది?ఒకటి లేదా రెండు ఈఎంఐలు: ఒకటి రెండు నెలలు చెల్లించకపోతే బ్యాంకులు ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌ల ద్వారా రిమైండర్లు పంపిస్తాయి. కొంత జరిమానా (ప్రవఖశ్రీఎ) విధిస్తాయి.వరుసగా మూడు ఈఎంఐలు: మీరు వరుసగా మూడు నెలలు లోన్ కట్టకపోతే, బ్యాంకులు ఆ రుణాన్ని ఎన్‌పీఏ (చీశఅ-ూవతీటశీతీఎఱఅస్త్ర ూంంవ్ -- నిరర్థక ఆస్తి) గా గుర్తిస్తాయి. ఇది ప్రమాదకర సంకేతం.
సిబిల్ స్కోర్: లోన్ కట్టకపోతే మీ సిబిల్ స్కోర్ దారుణంగా పడిపోతుంది. భవిష్యత్తులో మీకు మరెక్కడా అప్పు పుట్టదు.2. బ్యాంకు తీసుకునే చట్టపరమైన చర్యలు రుణం చెల్లించలేరని బ్యాంకు నిర్ధారణకు వస్తే సర్ఫేసీ చట్టం ప్రకారం చర్యలు చేపడుతుంది. బ్యాంకు మీకు 60 రోజుల గడువుతో చివరి నోటీసు పంపుతుంది. ఆ గడువులోగా బకాయిలు చెల్లించాలి.
ఆస్తి స్వాధీనం: నోటీసు కాల పరిమితి ముగిసిన తర్వాత కూడా స్పందించకపోతే, కోర్టుతో సంబంధం లేకుండానే బ్యాంకు మీ ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు కలిగి ఉంటుంది.
3. మీ ముందున్న మార్గాలు ఏమిటి?:
పరిస్థితి చేయి దాటకముందే మీరు ఈ క్రింది




పద్ధతులను అనుసరించవచ్చు. 60 రోజుల గడువు ఉన్నప్పుడే బ్యాంకు అధికారులను కలిసి మీ ఆర్థిక పరిస్థితిని వివరించండి. జరిమానాతో కొంత సమయం అడగవచ్చు లేదా లోన్ రీస్ట్రక్చరింగ్ (వాయిదాల పెంపు) గురించి మాట్లాడవచ్చు.స్వయంగా విక్రయించడం: బ్యాంకు వేలం వేసే వరకు వేచి చూడకండి. బ్యాంకు వేలంలో తక్కువ ధర వచ్చే అవకాశం ఉంటుంది. మీరే స్వయంగా ఇంటిని అమ్మి, బ్యాంకు అప్పు తీర్చి, మిగిలిన సొమ్మును మీరు ఉంచుకోవడం ఉత్తమం.ఏజెంట్ల తనిఖీ: రికవరీ ఏజెంట్లు మీ ఇంటికి వస్తే భయపడకండి. వారి ఐడి కార్డు మరియు బ్యాంకు అథరైజేషన్ లెటర్ చూపమని అడిగే హక్కు మీకు ఉంది. 4. ఇల్లు వేలం వేస్తే పరిస్థితి ఏంటి?బ్యాంకు మీ ఇంటిని వేలం వేసినప్పుడు, వచ్చిన సొమ్ములో నుంచి మొదట వారి అప్పును (వడ్డీతో సహా) మినహాయించుకుంటుంది. ఒకవేళ అప్పు కంటే ఎక్కువ సొమ్ము మిగిలితే, ఆ మిగిలిన మొత్తాన్ని చట్టప్రకారం కే తిరిగి ఇచ్చేయాలి. ఈఎంఐలు: భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే.. మీ నెలవారీ ఆదాయంలో చూసుకోండి.డౌన్ పేమెంట్: ఇల్లు కొనేటప్పుడే కనీసం 30% నుండి 40% వరకు మీ సొంత డబ్బు (కట్టేలా ప్లాన్ చేయండి. దీనివల్ల లోన్ భారం తగ్గుతుంది.ఎమర్జెన్సీ ఫండ్: కనీసం 6 నెలల ఈఎంఐలకు సరిపడా డబ్బును ఎమర్జెన్సీ ఫండ్‌గా పక్కన పెట్టడం ఉత్తమం.ఇన్సూరెన్స్: హోమ్ లోన్‌తో పాటు తప్పనిసరిగా లోన్ ఇన్సూరెన్స్ లేదా టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోండి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కుటుంబం వీధిన పడకుండా ఉంటుంది.అప్పు తీర్చలేకపోవడం నేరం కాదు, అది ఒక ఆర్థిక ఇబ్బంది మాత్రమే. బ్యాంకుల నోటీసులకు భయపడి పారిపోకుండా, వారితో సంప్రదింపులు జరపడమే సరైన పరిష్కారం.

# మారనున్న ముంబై ఇండియన్స్ కెప్టెన్

భారతీయ లీగ్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా పేరుగాంచిన ముంబై ఇండియన్స్ ప్రస్తుత సీజన్‌లో లయను వెతుక్కునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇప్పటివరకు ఆడిన 7 మ్యాచ్‌లలో కేవలం రెండు విజయాలు మాత్రమే నమోదు చేసి, ఐదు మ్యాచ్‌లలో ఓటమిని చవిచూసింది. ఈ పేలవ ప్రదర్శన జట్టు అభిమానులను, క్రికెట్ విశ్లేషకులను ఆందోళన కు గురిచేస్తోంది. పాయింట్ల పట్టికలో ఈ జట్టు ఎనిమిదో స్థానానికి పడిపోవడంతో, తదుపరి దశకు చేరుకోవడం ఇప్పుడు ఆ జట్టుకు పెను సవాలుగా మారింది.వాంఖడే ఓటమిపై కెప్టెన్సీ వివాదం.ముఖ్యంగా సొంత మైదానమైన వాంఖడే స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి పాలవ్వడం జట్టుపై ఒత్తిడిని మరింత పెంచింది. ఈ ఓటమి తర్వాత సామాజిక మాధ్యమాల్లో హార్దిక్ పాండ్యా నాయకత్వంపై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. గతంలో గుజరాత్ జట్టును విజేతగా నిలిపిన హార్దిక్, ముంబై జట్టును నడిపించడంలో విఫలమవుతున్నారని విమర్శకులు భావిస్తున్నారు. ఆశిష్ నెహ్రా వంటి దిగ్గజాల మార్గదర్శకత్వం లేకపోవడమే హార్దిక్ వైఫల్యానికి కారణమని కొందరు విశ్లేషిస్తున్నారు.జాంనగర్ పర్యటన వెనుక అసలు రహస్యం.చెన్నైతో మ్యాచ్ ముగిసిన వెంటనే ముంబై జట్టు సభ్యులందరూ అకస్మాత్తుగా గుజరాత్‌లోని



జాంనగర్‌కు వెళ్లారు. ఈ పర్యటనతో యాజమాన్యం ఏదైనా కఠిన నిర్ణయం తీసుకోబోతోందని, కెప్టెన్‌ను మార్చే అవకాశం ఉందనే ఊహాగానాలు షికారు చేశాయి. అయితే, తాజా సమాచారం ప్రకారం ఈ పర్యటన కేవలం విశ్రాంతి కోసం మాత్రమేనని తెలుస్తోంది. తదుపరి మ్యాచ్‌కు ఐదు రోజుల సమయం ఉండటంతో, ఆటగాళ్ల మానసిక స్థితిని మెరుగుపరిచేందుకు, వారిని ఉత్తేజపరిచేందుకు ఈ విహారయాత్రను ఏర్పాటు చేసినట్లు స్పష్టమవుతోంది.స్పష్టతనిచ్చిన క్రీడా నిపుణులు..జట్టులో విభేదా లు ఉన్నాయని వస్తున్న వార్తలను ప్రముఖ క్రీడా జర్నలిస్టులు కొట్టిపారేశారు. జట్టులో వాతావరణం ప్రశాంతంగా ఉందని, నాయకత్వ మార్పు గురించి యాజమాన్యం ఎలాంటి ఆలోచన చేయడం లేదని వారు ధృవీకరిం చారు. హార్దిక్ పాండ్యా సారథ్యంపై నమ్మకం ఉందని, కేవలం ఆటగాళ్ల మధ్య సమన్వయాన్ని పెంచడంపైనే దృష్టి సారించినట్లు సమాచారం. రోహిత్ శర్మ కూడా పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని, తదుపరి మ్యాచ్ లో కీలక పాత్ర పోషిస్తారని వెల్లడించారు.

# పెట్రోల్ కష్టాలు.. మూతపడుతున్న బంకులు.





అంతర్జాతీయంగా ఇరాన్-అమెరికా మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో దాని ప్రభావం ఏపీలోని పెట్రోల్ బంకులపై స్పష్టంగా కనిపిస్తోంది. యుద్ధం వస్తే చమురు ధరలు పెరగడమే కాకుండా, సరఫరా నిలిచిపోతుందనే భయంతో ప్రజలు ఒక్కసారిగా బంకుల వద్ద బారులు తీరారు. భయంతో ముందస్తుగా కొనడం కారణంగా రాష్ట్రంలో ఇంధన కొరత ఏర్పడింది.
ఏపీలో ప్రస్తుత పరిస్థితి: గణాంకాలతో సహా..
ఏపీ రాష్ట్రంలో మొత్తం 4,510 పెట్రోల్ బంకులు ఉండగా, వాటిలో దాదాపు 421 బంకులు (సుమారు 10 శాతం) స్టాక్ లేక బోర్డులు తిప్పేయడం ఆందోళన కలిగిస్తోంది.
పెరిగిన డిమాండ్: సాధారణ రోజులతో పోలిస్తే పెట్రోల్, డీజిల్ వినియోగం ఒక్కసారిగా 50 శాతం పైగా పెరిగింది.అమ్మకాల వివరాలు: సాధారణంగా రోజుకు 6,330 కిలో లీటర్ల పెట్రోల్ అమ్ముడవుతుండగా, శనివారం అది 10,345 కిలో లీటర్లకు చేరింది.
డీజిల్ విక్రయాలు కూడా 9,048 కిలో లీటర్ల నుండి ఏకంగా 14,156 కిలో లీటర్లకు పెరిగాయి.సరఫరా గతంలో కంటే 10 శాతం పెంచినప్పటికీ, వినియోగదారులు ట్యాంక్ ఫుల్ చేయించుకోవడమే కాకుండా అదనపు నిల్వలకు ప్రయత్నిస్తుండటంతో బంకుల్లో నిల్వలు త్వరగా నిండుకుంటున్నాయి.
సీఎం చంద్రబాబు సమీక్ష -- కీలక ఆదేశాలు
రాష్ట్రంలో నెలకొన్న ఈ అసాధారణ పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అధికారుల నుంచి క్షేత్రస్థాయి నివేదికలను కోరారుఆక్వా రంగానికి ఇబ్బందులు: ఆక్వా రైతులు డ్రమ్‌లలో డీజిల్ కొనుగోలు చేస్తారని, ప్రస్తుతం వారికి సరఫరా చేయడంలో సమస్యలు వస్తున్నాయని సీఎం దృష్టికి వచ్చింది. దీనిపై కలెక్టర్లు, ఫిషరీష్ శాఖ అధికారులు వెంటనే చర్చించి పరిష్కారం చూపాలని ఆదేశించారు.భయాలను తగ్గించే చర్యలు: ఇంధన సరఫరాపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, రద్దీని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే తీసుకున్న చర్యలు, ప్రస్తుత పురోగతిపై సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.
ఆందోళన అవసరమా?యుద్ధ భయాలు అంతర్జాతీయ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం, చమురు కంపెనీలు సరఫరాను క్రమబద్ధీకరించే ప్రయత్నంలో ఉన్నాయి. ప్రజలు అనవసరంగా భయపడి నిల్వలు పెంచుకోవడం వల్ల నిజమైన అవసరం ఉన్నవారికి ఇంధనం దొరకని పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి, సంయమనం పాటించడం ఉత్తమం.



కియారా ధరించిన ఒక లెదర్ కోర్సెట్ డ్రెస్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. వేసవిలో లెదర్ దుస్తులు ధరించడం అంటే సాహసమనే చెప్పాలి, కానీ కియారా దానిని ఎంతో సులువుగా, స్టైలిష్‌గా ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ డ్రెస్ లో ఆమె ఎంతో గంభీరంగా కనిపిస్తూనే, తన అందంతో కట్టిపడేస్తోంది. ఎక్కడా అతిగా అనిపించకుండా, కేవలం ఆకృతితోనే మాట్లాడేలా ఈ దుస్తులను రూపొందించారు.వేసవిలో లెదర్..మనం లెదర్ దుస్తులను చూడగానే అవి ఎంతో వేడిగా ఉంటాయని భావిస్తాం. కానీ కియారా ఎంచుకున్న యాంటీడోట్ స్పేస్ లెదర్ కోర్సెట్ వేసవికి తగ్గట్టుగా రూపొందించబడింది. ఇది శరీరాన్ని చక్కగా హత్తుకుంటూనే, ఎక్కడా బరువుగా అనిపించదు. దీనికి ఉన్న హార్ట్ ఆకృతిలోని మెడ భాగం ఆ లెదర్ ఇచ్చే కఠినమైన రూపాన్ని కొంత మెత్తబరిచి, అందంగా చూపిస్తోంది. ఈ కోర్సెట్ కింద ఆమె ధరించిన పల్చని లేస్ స్కర్ట్ ఈ లుక్ కి అసలైన ఆకర్షణ. ఆ స్కర్ట్ లో ఉన్న పూల డిజైన్ మరియు పల్చటి స్వభావం వల్ల గాలి ఆడేందుకు వీలుంటుంది, తద్వారా వేడి తగలకుండా ఉంటుంది. ఇది ఒక తెలివైన ఫ్యాషన్ నిర్ణయం అని చెప్పవచ్చు.సాధారణంగా ఇలాంటి దుస్తులకు ఎక్కువ అలంకరణ అవసరం లేదు. కియారా కూడా అదే సూత్రాన్ని పాటించింది. మెడలో కొన్ని బంగారు గొలుసులను పొరలు పొరలుగా ధరించి, తన అందాన్ని మరింత పెంచుకుంది. జుట్టును వదులుగా వదిలేసి, సహజమైన మేకప్ తో ఎంతో తాజాగా కనిపిస్తోంది. లెదర్, లేస్ వంటి భిన్నమైన పదార్థాలను కలపడం వల్ల ఈ అవుట్‌ఫిట్ ఎంతో కొత్తగా అనిపిస్తోంది.ఫ్యాషన్ చిట్కాలుకియారా అద్వానీ కేవలం ఆధునిక దుస్తులకే పరిమితం కాకుండా, భారతీయ సాంప్రదాయ దుస్తులను కూడా అంతే అద్భుతంగా ధరిస్తుంది. చీరలకు ఆధునిక బ్లౌజులు లేదా కోర్సెట్ టాప్స్ జత చేయడం ఆమె ప్రత్యేకత. ఇది పెళ్లిళ్లు లేదా ఇతర వేడుకలకు ఎంతో అనువైన లుక్ ఇస్తుంది. ఇక వేసవిలో లెదర్ వాడాలనుకునే వారికి ఆమె కొన్ని చిట్కాలను అందిస్తోంది. పల్చని, మెత్తని లెదర్ ను ఎంచుకోవడం, దానిని కాటన్ లేదా షిఫాన్ వంటి గాలి ఆడే బట్టలతో కలిపి ధరించడం వల్ల వేసవిలోనూ లెదర్ ఫ్యాషన్ ను ఆస్వాదించవచ్చు.అలాగే లెదర్ దుస్తులు ధరించినప్పుడు అలంకరణ తక్కువగా ఉంటేనే ఆ దుస్తులకు సరైన గుర్తింపు లభిస్తుంది. నలుపు రంగు మాత్రమే కాకుండా బ్రౌన్ లేదా ఇతర రంగులను కూడా ప్రయత్నించవచ్చు. కియారా తన ప్రతి అడుగులోనూ ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శిస్తూ, వయసుతో లేదా కాలంతో సంబంధం లేకుండా తనదైన ముద్ర వేస్తోంది. ఆమె ఫ్యాషన్ సెన్స్ నేటి తరం యువతులకు ఎంతో స్ఫూర్తినిస్తుంది. వేసవిలో కూడా లెదర్ ధరించి మెరిసిపోవచ్చని ఆమె నిరూపించింది. సరైన అవగాహన, స్టైలింగ్ ఉంటే ఏ రకమైన దుస్తులనైనా మనం ఎంతో హుందాగా ధరించవచ్చని కియారా అద్వానీ మరోసారి చాటి చెప్పింది.

## ఫ్యాషన్ ప్రపంచంలో కియారా ప్రయోగం.

## ఆ స్పోర్ట్స్‌లో తోపు.. నేషనల్ లెవల్‌లో ఆడింది



సినిమా ఇండస్ట్రీలోకి రాక ముందు చాలా మంది రకరకాల పనులు చేశారు. కొంతమంది ఉద్యోగం చేశారు. మరికొంతమంది బిజినెస్ లు చేశారు. అలాగే మరికొంతమంది మంది స్పోర్ట్స్ నుంచి కూడా సినిమాల్లోకి వచ్చారు. సుదీర్ బాబు బ్యాట్మెంట్ లో తోపు, అలాగే శ్రీవిష్ణు క్రికెట్ లో మంచి ప్లేయర్.. ఇప్పుడు సినిమాల్లో చేస్తున్నారు. అలాగే ఈ హీరోయిన్ కూడా స్పోర్ట్స్ లో తోపు.. కానీ ఇప్పుడు హీరోయిన్ గా ఇండస్ట్రీని దున్నేస్తుంది. చిన్న తనం నుంచి గోల్ఫ్ లో ఆమె మంచి క్రీడాకారిణి జూనియర్ నేషనల్ లెవల్ పోటీల్లో కూడా పాల్గొందట ఈ అందాల భామ. అయితే గోల్ఫ్ లో మంచి ఫ్యూచర్ ఉన్నప్పటికీ సినిమాల్లోకి రావాలని దాన్ని పక్కన పెట్టేశా అని తెలిపింది. ఇంతకూ ఆమె ఎవరు అని అనుకుంటున్నారు. ఆమె మరెవరో కాదు స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో రకుల్ ప్రీత్ తక్కువ సమయంలోనే స్టార్ గా మారింది.


చిన్న తనం నుంచి గోల్ఫ్ లో ఆమె మంచి క్రీడాకారిణి జూనియర్ నేషనల్ లెవల్ పోటీల్లో కూడా పాల్గొందట ఈ అందాల భామ. అయితే గోల్ఫ్ లో మంచి ఫ్యూచర్ ఉన్నప్పటికీ సినిమాల్లోకి రావాలని దాన్ని పక్కన పెట్టేశా అని తెలిపింది. ఇంతకూ ఆమె ఎవరు అని అనుకుంటున్నారు. ఆమె మరెవరో కాదు స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో రకుల్ ప్రీత్ తక్కువ సమయంలోనే స్టార్ గా మారింది. వరుస సినిమాలతో స్టార్ డమ్ తెచ్చుకుంది. ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి హిట్స్ అందుకుంది. కెరీర్ పీక్ లో ఉండగానే బాలీవుడ్ వైపు అడుగులేసింది. అక్కడ పలు సినిమాల్లో మెరిసింది. ఆతర్వాత పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. కాగా పెళ్లి తర్వాత సినిమాల స్పీడ్ తగ్గించింది. తెలుగులో రకుల్ ప్రీత్ సింగ్ కనిపించి చాలా కాలం అయ్యింది. అంతే కాదు వరుసగా ఈ అమ్మడు నటించిన సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో ఆఫర్స్ కూడా తగ్గుతూ వచ్చాయి.వరుస సినిమాలతో స్టార్ డమ్ తెచ్చుకుంది. ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి హిట్స్ అందుకుంది. కెరీర్ పీక్ లో ఉండగానే బాలీవుడ్ వైపు అడుగులేసింది. అక్కడ పలు సినిమాల్లో మెరిసింది. ఆతర్వాత పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. కాగా పెళ్లి తర్వాత సినిమాల స్పీడ్ తగ్గించింది. తెలుగులో రకుల్ ప్రీత్ సింగ్ కనిపించి చాలా కాలం అయ్యింది. అంతే కాదు వరుసగా ఈ అమ్మడు నటించిన సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో ఆఫర్స్ కూడా తగ్గుతూ వచ్చాయి.ఇదిలా ఉంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ.. మాది ఆర్మీ బ్యాగౌండ్ ఫ్యామిలీ.. చిన్నప్పుడు పెద్దగా సినిమాలు చూసేదాన్ని కాదు. ఎక్కువగా హిందీలోనే సినిమాలు చూసేదాన్ని.. కెరీర్ బిగినింగ్ లో కూడా హిందీ సినిమాలే చేస్తాను అని చెప్పేదాన్ని.. ఆతర్వాత నిర్మాతలు మా నాన్నతో మాట్లాడి మంచి హీరోయిన్ అవుతుంది. లక్షల్లో రెమ్యునరేషన్ తీసుకోవచ్చు అని చెప్పారు.ఆ డబ్బుతో కారు కొనాలి అనిపించింది అని సరదాగా చెప్పుకొచ్చింది రకుల్. ఇదిలా ఉంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ.. మాది ఆర్మీ బ్యాగౌండ్ ఫ్యామిలీ..





## పెద్ది స్పెషల్ సాంగ్ పై క్లారిటీ ఇచ్చిన డైరెక్టర్ బుచ్చిబాబు

టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ మూవీ అంటే ఠక్కున గుర్తొచ్చే సినిమా పెద్ది. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే చాలా కాలంగా వాయిదా పడుతూ వస్తున్న 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలవుతుందని గతంలోనే ప్రకటించినప్పటికీ, కచ్చితమైన తేదీపై సందిగ్ధత నెలకొంది. తాజాగా ధనుష్ నటించిన 'కర' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న దర్శకుడు బుచ్చిబాబు, 'పెద్ది' సినిమాను జూన్ 25, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. దీంతో మెగా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ మూవీలో స్పెషల్ సాంగ్ షూటింగ్ జరుగుతుందని చెప్పాడు. ఈ ప్రకటనలతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.ఒక పల్లెటూరి క్రీడల నేపథ్యంలో (ఎఅశ్రీశ్రీఖస్త్రవ రాజూశీతీం ధీుఎఎతీశీజూ) ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ ఈ సినిమాలో ఒక కీలక పాత్రలో కనిపించబోతుండగా, జగపతిబాబు వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ భారీ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుని చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ఒక క్రేజీ స్పెషల్ సాంగ్ చిత్రీకరణ జరుగుతుందని, దానిపై కూడా త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని బుచ్చిబాబు తెలిపారు.'ఉప్పెన' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న సినిమా కావడం, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరో కావడంతో 'పెద్ది'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల తేదీ ఖరారు కావడంతో ఇక సినిమా ప్రమోషన్ల జోరు పెరగనుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ధనుష్ నటిస్తున్న కర చిత్రాన్ని తెలుగు, తమిళంలో ఏకకాలంలో రిలీజ్ చేయనున్నారు. ఈనెల 30న ఈ చిత్రం ఆడియన్స్ ముందుకు రానుంది.



మారుతి యానిమేషన్ నుంచి సినీ పరిశ్రమలోకి వచ్చిన తీరు, ఆయన జీవిత ప్రయాణం పలు ఆసక్తికర మలుపులతో నిండి ఉంది. 2ణ యానిమేషన్ చేస్తుండగా ఆయనకు అల్లు అరవింద్ కుటుంబంతో పరిచయం ఏర్పడింది. అల్లు అరవింద్ ఆహ్వానం మేరకు అల్లు అర్జున్, బన్నీకి డ్రాయింగ్ నేర్పడానికి వెళ్లారు. అల్లు అర్జున్ డ్రాయింగ్‌ను చాలా బాగా వేస్తాడని, యానిమేషన్‌పై కూడా అతనికి ఆసక్తి ఉందని మారుతి వెల్లడించారు. ఒక సంవత్సరం పాటు ఎంతో నిబద్ధతతో డ్రాయింగ్ నేర్చుకున్న అల్లు అర్జున్, వ్యాన్‌కోర్ యూనివర్శిటీలో యానిమేషన్ కోర్సులో చేరాలని కూడా భావించాడని మారుతి తెలిపారు.అల్లు అరవింద్ స్వయంగా మారుతిని కూడా స్పాన్సర్ చేయడానికి ముందుకొచ్చారని పేర్కొన్నారు. అయితే, అల్లు అర్జున్ తరువాత సినిమా రంగం వైపు మళ్లారు. ఈ క్రమంలో మారుతికి దర్శకత్వం పట్ల ఆసక్తి కలిగింది. తాను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాలనుకుంటున్నట్లు అల్లు అరవింద్‌ను సంప్రదించారు. అల్లు అరవింద్ పవన్ కళ్యాణ్ వద్దకు కూడా పంపించారని, కానీ అంతకుముందు ఒక ముఖ్యమైన సలహా ఇచ్చారని మారుతి గుర్తు చేసుకున్నారు. ఇండస్ట్రీలో వందల మంది కో-డైరెక్టర్లు, అసోసియేట్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఉంటారని అన్నారు.అల్లు అరవింద్ స్వయంగా మారుతిని కూడా స్పాన్సర్ చేయడానికి ముందుకొచ్చారని పేర్కొన్నారు. అయితే, అల్లు అర్జున్ తరువాత సినిమా రంగం వైపు మళ్లారు. ఈ క్రమంలో మారుతికి దర్శకత్వం పట్ల ఆసక్తి కలిగింది. తాను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాలనుకుంటున్నట్లు అల్లు అరవింద్‌ను సంప్రదించారు. అల్లు అరవింద్ పవన్ కళ్యాణ్ వద్దకు కూడా పంపించారని, కానీ అంతకుముందు ఒక ముఖ్యమైన సలహా ఇచ్చారని మారుతి గుర్తు చేసుకున్నారు. ఇండస్ట్రీలో వందల మంది కో-డైరెక్టర్లు, అసోసియేట్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఉంటారని అన్నారు.ప్రతి సంవత్సరం వందలాది సినిమాలు వస్తుంటే అందులో విజయవంతమయ్యే దర్శకులు ఒకరో, ఇద్దరో ఉంటారని అల్లు అరవింద్ వివరించారు. ఆ ఒకరిద్దరిలో నువ్వు ఉంటావన్న నమ్మకం ఉంటేనే దర్శకత్వంలోకి వెళ్ళు అని చెప్పిన మాట తన జీవితాన్ని ప్రభావితం చేసిందని మారుతి అన్నారు. తన జీవితంలో అదృష్టం కన్నా కష్టమే ఎప్పుడూ తోడుగా ఉందని, కష్టపడినప్పుడే విజయం, గుర్తింపు లభిస్తాయని మారుతి తన దృక్పథాన్ని పంచుకున్నారు. రాజమౌళి, చిరంజీవి వంటి కష్టపడి పైకి వచ్చిన లెజెండరీ వ్యక్తులను ఉదాహరణగా పేర్కొన్నారు. కలలు కనడం సులభమే కానీ, వాటిని నిజం చేసుకోవడానికి 18 గంటలు కష్టపడటం ముఖ్యమని చెప్పారు.

## అల్లు అర్జున్ డ్రాయింగ్ సూపర్ వేస్తాడు.



## వేదం, మిరపకాయ్ సినిమాల్లో నటించిన దీక్షా సేత్ గుర్తుందా

పుట్టింది ఢిల్లీలో అయినా, పెరిగింది మాత్రం భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో. ఒకప్పుడు 'వేదం' వంటి సినిమాలతో యూత్ కలల రాజకుమారిగా వెలిగిన ఆ సుందరి ప్రయాణం ఇప్పుడు ఒక కొత్త మలుపు తీసుకుంది. ఆమె ఒకప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ ప్రామిసింగ్ హీరోయిన్. 'స్టైలిష్ స్టార్' సరసన ఒక వినూత్నమైన పాత్రలో కనిపించి మెప్పించింది. సముద్ర గర్భంలో దాగి ఉన్న ప్రాచీన ఓడల శకలాలను, చరిత్రను వెలికితీసే 'మెరైన్ ఆర్కియాలజిస్ట్' అవ్వాలని కలలు కనింది. కానీ విధి మరోలా తలచింది. ఒక కాలేజ్ ఈవెంట్ లో ఆమెను చూసిన ఒక స్కౌట్, ఆమె జీవిత గమనాన్నే మార్చేశారు. అలా వెండితెరపై 'పూజ'గా మన ముందుకు వచ్చిన ఆ అందాల నటి మరెవరో కాదు.. దీక్షా సేత్.1990 ఫిబ్రవరి 14న ఢిల్లీలో జన్మించిన దీక్షా సేత్ బాల్యం అంతా ప్రయాణాలతోనే గడిచింది. ఆమె తండ్రి ఐటీసీ లిమిటెడ్ లో పనిచేయడం వల్ల ఆయనకు తరచుగా బదిలీలు అయ్యేవి. ఫలితంగా ముంబై, చెన్నై, కోల్‌కతా, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ ఇలా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఆమె నివసించింది. కేవలం ఇండియాలోనే కాదు, కొన్నాళ్లు నేపాల్‌లోని ఖాట్మండులో కూడా ఉంది. ఈ భిన్నమైన వాతావరణాల్లో పెరగడం వల్ల ఆమెకు విభిన్న సంస్కృతులపై అవగాహన పెరిగింది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com